AOUA103B140
A

# వేదములు - వేదవిహిత కర్మలు

DR. B.R AMBEDKAR OPEN UNIVERSITY
UNIVERSITY - LIBRARY
N11773

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No.
11773

సంకలనము,

శివకోటి సత్యనారాయణమూర్తి,

మారుటేరు, ప॥ గో॥ జిల్లా.

సర్వస్వామ్య
సంకలితము.

వెల: రు- 5-00

సర్వస్వామ్య సంకలితము

హూణశకం 1974
శాలివాహనశకం ౧౮౯౬

ప్రథమ ముద్రణ,
ఆనంద కార్తీక పూర్ణిమ.

T
B
294.5921
SAT

500 ప్రతులు

మూల్యము: రు. 5-00

ముద్రణ:
యు. యస్. ముద్రణాలయము – మార్టేరు.

---


## స్వీయవంశగురు పరంపరాస్తుతి

శ్లో॥ శివకోట్యన్వయవార్ధి శీతకిరణం శ్రీవేంకటేశాభిదం
విదితాత్రేయస గోత్రసంభవ బుధం శైవాగమజ్ఞం గురుం
సుగుణోదంచితమత్పితామహమహం విద్యావినోదప్రియం
వందే శంకరభక్తరత్నమనఘం సాధుం కృపాసాగరం॥

శ్లో॥ జ్యోతిశ్శాస్త్ర విశారదం బుధనుతం సుశ్రీయుతం ధీయుతం
విద్వాంసం జనకాగ్రజం సుగుణినం శ్రీ సత్యనారాయణం
వందే మామక పూజ్యపాదపితరం శ్రీ శేషగిర్యాభిధం
తస్య జ్యేష్ఠసుతోహమంచితమతిం దైవజ్ఞ చూడామణిం॥

శ్లో॥ చేబ్రోలన్వయ భూషణం మమగురుం మాతామహం ప్రత్యహం
జ్యోతిశ్శాస్త్ర కళాకలాప నిపుణం మత్పాలకం భావుకం
అబ్బన్నాఖ్య బుధోత్తమం సుచరితం వాత్సల్యసంపన్మతిం
వందేఽహం గురుభక్తి పూర్ణమనసా శ్రీసత్యనారాయణః॥

MEMORIAL



మా మాతామహులు,

కీ॥ శే॥ చేబ్రోలు అబ్బన్నశాస్త్రిగారు

జననం:- శ్రీ ధాతనామ సం॥ర చైత్ర శుద్ధ పాడ్యమి 12-4-1876

మరణం:- శ్రీ దుర్ముఖినామ సం॥ర భాద్రపద బ॥ షష్ఠి 16-9-1956

# ప్రస్థావన

వేద, శాస్త్రములు వెలసి, విలసిల్లిన భారతదేశమునందు నేడు, వేద, శాస్త్రప్రయోజనము గురించి యొకింతయైనా గుర్తించినవారరుదుగా యుంటున్నారు. వేద, శాస్త్రములందలి మహత్తరవిషయములు. వేదపండితులగు ఏకొద్దిమందికోతప్ప జనబాహుళ్యమున కందుబాటుగానుండుట లేదు. తగు పోషణ, రక్షణ, కొరవడుటవలన వేదశాస్త్రాదులు, నేర్చువారుకూడ అరుదుగానున్నారు. క్రమముగా వేదశాస్త్రములు మరుగుపడుచున్నవి. ఈ సమయములో పండితులగువారు తమకు తెలిసినవిషయములను, పలువురకు విపులీకరించవలసిన అవశ్యకత యేర్పడినది. అందులకు ప్రముఖులగు పెద్దలు బహుముఖకృషి చేయుచున్నారు.

ఆమహత్తర పురుషులకృషికి యథోచితముగా చేయూతనిచ్చి సహకరించాలనే సంకల్పమే ఈ గ్రంథ సంకలనము.

వేదమతమునందు ముఖ్యముగా ప్రతీమానవుడు విధిగా పంచవిధసంస్కారములు, మంత్రపూర్వకముగా ఆచరించవలసియున్నది. ప్రస్తుతము, ఆ సంస్కారములందుకూడా ఆసక్తి తగ్గిపోవుచున్నది. వేధవిహితధర్మ కర్మాచరణము కొరవడుట వలన మానవసమాజ ఔన్నత్యము, ముఖ్యముగా హిందూమత ప్రాశస్త్యము, ప్రతిపత్తి సన్నగిల్లుచున్నది.

విద్య, భాష, విషయ విజ్ఞానములోపముగుటవలన, తగుకృషి చేయలేకపోయితినని మథనపడుతున్నాను. లభించి

నంతవరకు పూర్వసాంప్రదాయము అవగతము చేసుకొని, ఆపస్తంబగృహ్య సూత్రములు, నృసింహ కారికావృత్తి మున్నగు గ్రంథస్థవిషయములను సంకలనముచేసి నా స్వల్ప అనుభవముతో విషయ సమీకరణచేసినాను. ఇది ఏయొకింతయైన వేదధర్మకర్మాచరణ కుపయుక్తముగాగలదని ఆశించుచున్నాను.

నాకీపాటి విజ్ఞానమును ప్రసాదించిన పూజ్యగురుపాదులు మా తండ్రిగారు కీ॥ శే॥ శివకోటి శేషగిరిరావు గారికి, మాతామహులు కీ॥ శే॥ చేబ్రోలు అబ్బన్న శాస్త్రి గారికి, జ్యోతిషాచార్య బిరుదాంకితులు, కీ॥ శే॥ శ్రీ శ్రీపాద వెంకటరమణ దైవజ్ఞశర్మగారికి నాహృదయపూర్వక సమస్కృతులు.

ఈ గ్రంథ ముద్రణకొరకు ఆర్థికసహకారము చేసిన ఆత్మీయులగు మిత్రులకు, దాతలకు కృతజ్ఞతాభివందనములు నేడు ప్రచురణ బహువ్యయ భారముతో కూడినదగుటవలన గ్రంథముకొంత సంక్షిప్తము చేయవలసి వచ్చినందుకు చింతించుచున్నాను.

ముద్రణలోపములు లేకుండుటకెంత యత్నించినను ప్రమాద వశమున సంభవించిన లోపములకు విజ్ఞులు మన్నింతురుగాక. అందరికీ వందనాలు.

బుధజన విధేయుడు,

శివకోటి సత్యనారాయణమూర్తి.

శ్రీరస్తు

# వేదములు - వేదవిహిత కర్మలు

శ్లో॥ యజ్ఞానాం తపసాంచై వశుభానాం చైవకర్మణాం
వేదఏవ ద్విజాతీనాం నిశ్రేయసః కరఃపరః
యోనధీత్య ద్విజోవేదాన్ అన్యత్రకురుతేశ్రమం
సజీవన్నేవ శూద్రత్వమాశుగచ్ఛతి సాన్వయః ॥

యాజ్ఞవల్క్యులు వేదప్రాశస్త్యము గూర్చి అన్న మాటలివి. వేదములు నాలుగుగా చెప్పబడినవి. 1 ఋగ్వేదము 2 యజుర్వేదము 3 సామవేదము 4 అధర్వణవేదము నాలుగు ఉపవేదములుకూడా యుండినవి. ఋగ్వేదమునకు ఆయుర్వేదము, యజుర్వేదమునకు అర్థవేదము, సామవేదమునకు గాంధర్వవేదము, అధర్వణవేదమునకు ధనుర్వేదము ఉపవేదములుగా చెప్పబడివి.

ఋగ్వేదమునకు 21 శాఖలు యున్నవి. యజుర్వేదమునకు 101 శాఖయు, సామవేదమునకు 1000 శాఖలు, యున్నవి. అథర్వణవేదమునకు 9 శాఖలు యున్నవి. ప్రతీ వేదశాఖకు 1 మంత్రము 2 బ్రాహ్మణము 3 ఉపనిషత్తులను మూడు భాగములుగా విభజింపబడినవి.

## 1. ఋగ్వేదము

ఋగ్వేదమునకు బ్రాహ్మణములు 3 అని చెప్పబడినవి 1. ఐతరేయ బ్రాహ్మణము లేక మంత్రి బ్రాహ్మణము అని యందురు. 2. శాంఖ్యాయన బ్రాహ్మణము 3. కౌషీతకీ బ్రాహ్మణము అనియు అందురు. ఋగ్వేద మంత్రములచేత దేవతలు స్తుతి చేయబడుదురు. దేవతలకీయబడు హవిర్భాగములు మొదలగు శ్రౌతవిషయములు ఋగ్వేదమందు అధికముగా చెప్పబడుచున్నవి. దీనికి ఉపవేదము, ఆయుర్వేదము ఈ ఆయుర్వేదము ధన్వంతరియును దేవ వైద్యునిచేత చెప్పబడినది. ఇది వైద్యశాస్త్రముగా వ్యవహరింపబడుచున్నది. ఓషధులు వా నిరసగుణ విశేషములు మొదలయిన హంశము లన్నియు ఋగ్వేదోప వేదమయిన ఆయుర్వేదమునందు చెప్పబడినవి.

## 2. యజుర్వేదము.

యజుర్వేదము రెండుగా చెప్పబడుచున్నది. 1. కృష్ణ యజుర్వేదము 2. శుక్లయజుర్వేదముయని రెండుగా విభజింపబడినది. శుక్లయజుర్వేద బ్రాహ్మణమునకు శతపథమని పేరు

దీనికి మాధ్యందినము, కాణ్వము యను రెండు పాఠములు కలవు. మాధ్యందినమునకు 14 కాండములు 6000 కండికలు యున్నవి.

కృష్ణయజుర్వేదమునకు బ్రాహ్మణ శాఖలు మూడు యున్నవి. 1. కఠశాఖ 2. మైత్రాయణీయశాఖ 3. తైత్తిరీయము అనునవి. తైత్తిరీయమునందు 7 కాండములు 44 ప్రశ్నములు 651 అనువాకములు 2198 పనసలు 192090 పదాలు 253868 అక్షరములు యున్నవి. ఇందుకు—

శ్లో॥ కాండాస్తు సప్తవిజ్ఞేయాః ప్రశ్నాశ్చాధి కృతాశ్చతుః
చత్వారింశత్తు విజ్ఞేయాః అనువాకాశ్శతా నినట్ ॥
ఏకపంచాశదధికాః సంఖ్యాః పంచాశదుచ్యతే
ద్విసహస్రేశ్చైక శతమష్టా నవతిచాధికా
లక్షైకంతుద్వినతి సహస్రాణి ప్రకీర్తితమ్
పదాని నవతి శ్చైచవ తిర్థైవాక్షరముచ్యతే
లక్షద్వయం త్రిపంచా శత్సహస్రాణి శతాష్టకమ్
అష్టషష్టాధి కంచైవ యజుర్వేద పరిమాణకమ్॥

కఠశాఖకు 44 ఉపగ్రంథములున్నవి. యజుర్వేదము చేత దేవతలుపూజింపబడుదురు.యజుర్వేదోప వేదమర్థవేదము ఈఅర్థవేదమందు 1. స్వర్ణరత్నాది పరీక్షఅనగా బంగారము, వజ్రము, పద్మరాగము,మరకతము, గోమేధికము, వైడూర్యము, పుష్యరాగము,మౌక్తికము,ప్రవాళము,నీలముయను

నవరత్నములు జన్మస్థానములు వీనిజాతులు గ్రహములు వాని సంచార విశేషములు వానిదోషములు ఆయారత్నములు ధరించుట వలనకలుగు శుభాశుభములు తెలుపునది 2. ద్యూతము 3. కృషి 4. వాణిజ్యము 5. గోశాస్త్రము 6. భూపరీక్ష 7. సూచీవాన కర్మఅనునవి అర్థవేదమునందలి విషయములుగా చెప్పబడినవి. ఇచట సూచీవానకర్మ యనగా సూదులచే కుట్టబడు పనులని తాత్పర్యము.

గోదావరీ ప్రాంతమునందు అనగా ఆంధ్రప్రదేశ్ నందు దక్షిణాగ్నేయ భాగములందు యజుర్వేదము తైత్తిరీయశాఖ ఆపస్తంబాచార్య గృహ్యసూత్రము విశేషముగా ఆచరింపబడుచున్నది. ఈ విషయమై.

శ్లో॥ ఆన్ధ్రాది దక్షిణాగ్నేయీ గోదాసాగర అవధి
యజుర్వేదస్తు తైత్తిరీయన్ ఆపస్తంబీ ప్రతిష్ఠితా॥

## 3. సామవేదము

సామవేదము రాణాయనీయములను సామములు 9 భేదములు 1. రాణాయనీయము 2. శాట్యాయనీయము 3. సాత్యముద్గలము 4. ఖల్వలము 5. మహాఖల్వలము 6. లాంగలము 7. కౌదుమశాఖ 8. గౌతమము 9 జైమినీయము అనునవి. ఇందు రాణాయనీయము మహారాష్ట్ర దేశమునందు కౌదుమ శాఖ ఘూర్జర దేశమునందు, జైమినీయము కర్ణాటక దేశము నందు ప్రసిద్ధిగా వాడుకలోయున్నట్లు చెప్పబడుచున్నది.

సామవేదమునకు బ్రాహ్మణములు 8 గా చెప్పబడు చున్నది. 1. ప్రౌఢబ్రాహ్మణము దీనినే మహాబ్రాహ్మణము తాండ్యబ్రాహ్మణము, పంచవింశతి బ్రాహ్మణమనియు కూడా వ్యవహరించుచుందురు. 2. షడ్వింశబ్రాహ్మణము 3. సామ విధిబ్రాహ్మణము 4.ఆర్షేయబ్రాహ్మణము 5. దేవతాధ్యాయ బ్రాహ్మణము 6. ఉపనిషద్బ్రాహ్మణము 8. వంశబ్రాహ్మణ మనియు చెప్పబడినవి.

పంచవింశతి బ్రాహ్మణమునకు 25 అధ్యాయములు 350 ఖండములు యున్నవి. షడ్వింశ బ్రాహ్మణమునకు 6 ప్రపాఠకములు 68 ఖండములు 520 గ్రంధములు గలవు. సామవిధి బ్రాహ్మణమునకు 3 ప్రపాఠకములు యున్నవి. 1. ఆర్షేయము 2. కౌథుమము 3. జైమినీయము లేక తలవ కారమనియు అందురు. ఉపనిషద్బ్రాహ్మణము ఇదియే బ్రహ్మవిద్యకు ముఖ్యమయిన చాంధోగ్యోపనిషత్తు,సంహితో పనిషద్బ్రాహ్మణమునకు 5 అనువాకములు, వంశబ్రాహ్మణ మందు సామవేద ప్రవర్తకుల వంశపరంపరలు వర్ణింపబడినవి. సామవేదమందు మంత్రములను సప్తస్వరములతో కలపి గానము చేయబడుచుండును. దీనిని ఉద్గానమందురు. దీనికి ఉపవేదము ‘‘గాంధర్వవేదము ‘గం’ గానమును” ‘ధర్వ’ ధరించినవారు గంధర్వులు సామవేదమును నృత్య,గీత వాద్య ములద్వారాగానముచేయుచుందురు.గాంధర్వవేదముపవేదము.

# 4. అధర్వణ వేదము

అధర్వణ వేదము 9 శాఖలతో యున్నది. 1 పైప్పల 2. శౌనక 3. దాంత 4. ప్రదాంత 5. జౌత 6. జాబాల 7. బ్రిహ్మపలాశ 8. కునఖి వేదదర్శి 9.చారణవిద్య(ఈచారణ విద్యశౌనక కృతమని వాడుకలోయున్నది. అధర్వణ వేదమందు శత్రు సంహారము నిమిత్తముజరుపు జపహోమాదులనుగూర్చి విశేషముగా చెప్పబడును. ఇందు అధర్వణ భద్రకాళి మొ॥ ఉగ్రహ దేవతలను పూజించు మంత్రములున్నవి. ఈమంత్రము లందు ఆకర్షణ, స్తంభనము, మారణము, మోహనము, వశీ కరణము, ఉచ్చాటనము అను ఆరు విధములైన ప్రయోగ క్రియలుకూడా చెప్పబడినవి.

ధనుర్వేదము అధర్వ వేదోప వేదము అంబులపొది,విల్లు, బాణము నెక్కుబెట్టుట, వదలుట మొదలగు యుద్ధతంత్రములు వివరముగా ఇందు చెప్పబడినవి.

ఈ విధముగా నాలుగు వేదములు, నాలుగుపవేదములు వానియందుండు విషయములు సంక్షిప్తముగా చెప్పబడినవి. ఆపిదప షట్శాస్త్రములు చెప్పబడినవి. వీనిని ఉపవిద్యలనియు వ్యవహరింతురు. అనగా వేదములు విద్యలనియు, శాస్త్రములు ఉపవిద్యలనియు చెప్పబడుచున్నవి. 1. శిక్ష 2. వ్యాకరణము. 3. నిరుక్తము. 4. జ్యోతిష్యము. 5. కల్పము. 6. ఛందస్సు అనునవి.

(1) శిక్ష :- పక్షిభాష మొదలగునవి యుండును.

(2) వ్యాకరణము :- దేశభాషావిజ్ఞానము, అక్షరముల, యొక్క లక్షణములు మొదలగు విషయములుండును.

(3) నిరుక్తము :- నిఘంటువిజ్ఞానము, శబ్దోత్పత్తి, శబ్దార్థము మొదలగు విషయములుండును.

(4) జ్యోతిష్యము :- గణితము, గ్రహఖగోళ విషయములు, శుభాశుభకాలనిర్ణయము, వాస్తుశాస్త్రము శకునశాస్త్రము, స్వరశాస్త్రము, ప్రశ్నశాస్త్రము, మొదలగు హంశములుండును

(5) కల్పశాస్త్రము :- వేదములందు విధింపబడిన యజ్ఞయాగాదిక్రతువులందు చేయవలసిన క్రియలు వాని వరుసక్రమమును బోధించునది.

(6) ఛందస్సు :- గ్రంథరచనయందు విధినిషేధములు మొదలగునవి తెలుపును. మరియు మీమాంసశాస్త్రము అనగా సకల వేదములయొక్క భావార్థములను వ్యాఖ్యానపూర్వకముగా చెప్పునది.

ధర్మశాస్త్రము:- శృతి, స్మృత్యాదులందు నిర్దేశింపబడిన నియమ నిబంధనలను తెలుపునది ధర్మశాస్త్రమనబడును. సంధ్యావందనము మొదలు అశ్వమేధపర్యంతము నిత్య; నైమిత్తిక; కామ్యముల నెడు కర్మత్రియమునకు వేదములందు చెప్పబడిన విధినిషేధములను వివరించునది. ఇది మూడు భాగములుగాయున్నది. 1. ఆచారము. 2. వ్యవహారము. 3. ప్రాయశ్చిత్తము అనునవి.

**న్యాయశాస్త్రము:-** ఇందు న్యాయాన్యాయ విచారణ యున్నది. అనగా వేదములందు చెప్పబడినది న్యాయము. వేదములకు విరోధమయినది అన్యాయము. అధర్మము యగును. ఈ విషయములను వివరించునది న్యాయశాస్త్రమనబడును. ఈవిధముగా వేదశాస్త్రములు, బహుముఖములుగా మహోన్నత విషయములను తెలుపుచున్నవి.

వేదములందు చెప్పబడిన ధర్మకర్మలనాచరించు మానవుడు తనకుతాను శక్తిమంతుడగుటయేగాక పునీతుడయి సర్వమానవ కళ్యాణముతో పాటు విశ్వశాంతిని సాధించగలుగుచున్నాడు. అందు నిమిత్తము వేదములందు అనేకములగు క్రతువులు చెప్పబడినవి.

ఇందు 1. శ్రౌతకర్మలనియు 2. స్మార్తకర్మలనియువ్యవహరింపబడుచున్నవి. "ఆదౌ శ్రౌతాని కర్మాణి సర్వాణ్యుక్త్వా తతఃపరం స్మార్తకర్మాణి." అనియున్నది. ఈవిధంగా శ్రౌత, స్మార్తములందు చెప్పబడిన వేదకర్మలను యజ్ఞములని, క్రతువులని యందురు. వీనిలో హవిర్యజ్ఞములు, సోమయజ్ఞములు, పాకయజ్ఞములు, పంచదశకర్మలు అని నాలుగు ముఖ్యభాగములుగా చెప్పబడుచున్నవి. ఇందు హవిర్యజ్ఞములు 7 చెప్పబడినవి. 1. అగ్నిహోత్రము 2. దర్శపూర్ణమాసములు 3. అగ్రయణము 4. చాతుర్మాస్యలు 5. నిరూఢపశుబంధము 6. సౌత్రామణి 7. పిండ పితృయజ్ఞము. ఈహవిర్యజ్ఞములు ఆధానానంతరము చేయవలసినవిగా చెప్పబడినవి. ఇందుకు-

శ్లో॥ అగ్నిహోత్రం దర్శపూర్ణ మాసావాగ్రియణం తథా
చాతుర్మాస్యాచ తతో నిరూఢ పశుబంధకః
సౌత్రామణిః పిండపితృ యజ్ఞ సంస్థాభి ధానకాః
ఏతేసప్త హావిర్యజ్ఞ ఆధానానంతరే రితాః ॥

ఆపిదప సోమయజ్ఞములు7. ఇందు 1. అగ్నిష్టోమము. 2. అత్యగ్నిష్టోమము. 3. ఉక్థ్యము. 4. షోడశి 5. వాజపేయము 6. అతిరాత్రము. 7. అప్తోర్యామము. అనునవి. ఇందుకు—

శ్లో॥ అగ్నిష్టోమస్తతోత్యగ్నిష్టోమ ఉక్థ్యశ్చ షోడశీ
వాజపేయాతిరాత్రో ప్తోర్యామోయజ్ఞశ్చ సౌమికాః॥

ఈ 14 న్నూ అనగా హావిర్యజ్ఞములు 7 సోమయజ్ఞములు 7 శ్రౌతకర్మలని చెప్పబడినవి. ఇక స్మార్తకర్మలను గూర్చి ఈ విధముగా చెప్పబడినది-

శ్లో॥ ఔపాసనం వైశ్వదేవం సాయంప్రాతశ్చ సంతతం
స్థాలీపాకోహ్య దక్షిణ్యాః కార్యాః పర్వణి పర్వణి ॥
మాసిశ్రార్ధం మాసి మాసి కృష్ణ పక్షేపరాహ్ణకే
మాఘే కృష్ణేష్టకా శ్రార్ధ మష్టమ్యాం నవమేహ్నిచ
మాసిశ్రార్ధాష్టకా శాఖే కార్యేపితరిచేన్మృతే
వర్షే వర్షే సర్పబలి శ్రావణ్యాం కార్యఏవహి ॥
సకృత్పర్వణ్యుదయ గయనేత్వీ శాన బలిరిష్యతే
సప్తైతే పాకయజ్ఞాస్తు స్మార్త సంస్థా ఇతిస్మృతాః।

ఔపాసనము, వైశ్వదేవము అనునవి ప్రాతస్సాయం కాలములందు చేయవలసినవిగా చెప్పబడినవి. ప్రతీ పర్వము నందు దక్షిణాభావమగు స్థాలీపాకము చేయవలెను. ప్రతీ మాసమునందు కృష్ణపక్షాపరాహ్ణ కాలమందు మాసిశ్రాద్ధము చేయవలెను. మాఘ బహుళ అష్టమీ లేదా నవమి రోజున గాని చేయవలెను. అష్టకాశ్రాద్ధము జీవత్పితరులు చేయకూడదు ప్రతీ సంవత్సరమునందు శ్రావణ మాసమందు సర్పబలి ఉత్తరాయణ కాలమందేదైనా నొకపర్వమందు ఈశాన బలియు చేయవలెను. ఈశానబలి నొకమారు మాత్రమే చేయవలెను ఇవి 7న్నూ పాకయజ్ఞములని స్మార్తసంస్థలనివ్యవహరింపబడు చున్నవి.

ఆ తరువాత పంచదశకర్మలు చెప్పబడినవి. గర్భాదానము, పుంసువనము, సీమంతము, జాతకర్మ నామకరణములు, అన్నప్రాశనము, చౌలము, ఉపనయనము, వేదవ్రతచతుష్టయము, గోదానము, స్నాతకము, వివాహము మొదలగునవి పంచదశ కర్మలు స్మార్తకర్మలుగ చెప్పబడినవి. ఇందుకు—

శ్లో॥ గర్భాధానం పుంసువ నంసీమంతో న్నయనంతతః
జాతనామాన్న-చౌలాని హ్యాంజీవ్రతచతుష్టయా
గోదాన స్నాతముద్వాహ ఇతిపంచ దశస్మృతాః

సకల జంతు జాతియందు మానవజాతి మహోన్నత మయునది. బహుపుణ్య విశేషములచేత పొందవగినదై ఉన్నది అట్టి మహోత్కృష్టమయిన జన్మనుపొందిన మానవుడు తనను

తాను సంరక్షణ చేసుకొనుచూ సకల జంతుజాతిని సముద్ధరణ చేయ తగినవాడై యుండెరు. అందుకు వేదవిహితములయిన ధర్మకర్మల నాచరించి సర్వమానవ సౌభ్రాతృత్వమును విశ్వ కళ్యాణమును సాధించవలసి యున్నది. ఇది మానవునకు ముఖ్యకర్తవ్యము పరమేశ్వరునాదేశముకూడా అయియున్నది.

కాల ప్రభావమువలన వేదశాస్త్రములు ధర్మాచరణము మానవ సమాజమునందంతగా ప్రభావితము కావడం లేదు. అందుచేత క్రమేణ వేదశాస్త్రములు జాతికి దూరస్థములగుచున్నవి. కాలవాహినిలో వేదశాస్త్రములు ధర్మకర్మలు పూర్తిగా మృగ్యమగు పరిస్థితి సంభవమనిపించుచున్నది. అవిచ్ఛిన్నము, అప్రతిహతమునయిన వేదసంస్కృతి యీ విధముగా అనాదరమైపోవుట మానవజాతికి ముఖ్యముగా హైందవజాతికి బహుక్లేశపూరితమయిన విషయము. ఈసంక్లిష్ట దశలో వేదశాస్త్ర సంస్కృతి సంరక్షణ ప్రతి వ్యక్తియొక్క ముఖ్యభాధ్యతైయున్నది.

అందుకు మనపూర్వులెందరో బహుముఖములైన ప్రయత్నములు చేసి అనేకములయిన గ్రంథములను వెలువరించినారు. ఋష్యాదులును, గృహ్యసూత్రములు, సంహితలు మొదలుగాగల గ్రంథములెన్నియో మనకనుగ్రహించినారు. అట్టి మహోత్కృష్టమయిన వేదసంస్కృతి తాళపత్రములందు అవశేషమాత్రముగా యుండినది. అయితే వేదవిరోధము

లయిన అనేక విషయములు వేదశాస్త్ర ప్రయోజనములను కించపరచు గ్రంథములు శాఖామృగఫలక సదృశములై సమాజమందు వేళ్లూను కొనుచున్నవి.

ఇట్టి దశలో వేదశాస్త్రముల నెరిగినవారు వానియందు భక్తి శ్రద్ధలు గలవారు వాటిని సంరక్షణ చేయుటకు సమాజమంతు వాటి ప్రయోజనముగూర్చి ఎల్లరకు విదితముచేయుటకు యత్నముచేయుట ముఖ్యకర్తవ్యమై యున్నది.

ఈ సందర్భమునందు ముందుగా వేదవిహితములయిన కర్మలు, వాని నాచరించు విధులు వాని ప్రయోజనములు, వేదములందు నిర్దేశింపబడిన విధానమునుగూర్చి తెలిసికొనవలసియున్నది. అయితే వేదమునకు జ్యోతిష్యము, చాలా సన్నిహితమయినది. అందుచేతనే వేదాంగ జ్యోతిష్యమనుట గలదు. వేదపురుషునకు నేత్రము జ్యోతిష్యమని చెప్పబడినది. వేదవిహిత కర్మలకు యుక్తాయుక్త కాలనియమములు శుభాశుభసమయ నిర్ణయము. జ్యోతి శాస్త్రమునందు చెప్పబడినది. కనుకనే వేదవిహితమయిన కర్మల నాచరించుటకు జ్యోతిశాస్త్ర నిర్ణయము శిరోధార్యమై యున్నది.

మనకు శాస్త్రి బాహుళ్యమున్నది, మహాఋషుల అభిమతములు,వచనములు యున్నవి. అయితే యివిభిన్నభిన్న మార్గములను, అభిప్రాయములను వ్యక్తీకరించినవి. భిన్నభిన్నములుగా ఋషులచేత చెప్పబడిన విషయములు వేదములందే విధముగా చెప్పబడినవో తెలిసికొనవలసి యున్నది. ఇచట

యొక ముఖ్యవిషయమున్నది. ఋషులచేత చెప్పబడి నప్పటికి వేదవిరోధమయిన కర్మ ఆచరణ యోగ్యముకాదు. అనగా వేదసమ్మతమయిన ఋషి వాక్యముమాత్రమే ప్రమాణముగా గ్రహించతగినదై యున్నది.

అయితే యీ సందర్భములో కొందరు ఋషులు గృహ్య సూత్రములు చెప్పియున్నారు. ఈ గృహ్యసూత్రములను చెప్పునపుడు దేశ, కాల, ప్రాంతీయములైన అవసరములను, అవకాశములను, పద్ధతులను, పరిగణలోనికి తీసుకొని వారి గృహ్యసూత్రములు చెప్పుట జరిగినది. ఆశ్వలాయన, ఆపస్తంభ బోధాయనాది ఋషి ముఖ్యులచేత చెప్పబడిన గృహ్యసూత్రములు ఆయా వేదశాఖలువారు ప్రమాణముగా గ్రహించుటయు జరుగుచున్నది. కనుక వేదములు, గృహ్య సూత్రముల నాధారముగా వేదవిహితమయిన కర్మలనాచరించవలసియున్నది.

ఈ సందర్భములో వైదిక కర్మనాచరించుటకు యుక్త కాలమును జ్యోతిశ్శాస్త్రముద్వారా నిర్ణయించుకొనవలసియున్నది. అనగా యొకవైదిక కర్మనాచరించుటకు వేదములు, గృహ్యసూత్రములు, జ్యోతిశ్శాస్త్రము యీమూడు ముఖ్యావశ్యకములైయున్నవి. వీనిపరస్పర సమ్మేళనము పరిశీలించిన పిదపగాని యొకవైదిక కర్మచేయుటకుయోగ్యతకలుగుటలేదు.

అందువలన వేదవిహితము లనవిగా చెప్పబడిన పంచదశకర్మలు నాచరించునపుడు వేదము, గృహ్యసూత్రములు, జ్యోతిశ్శాస్త్రము వీనియందేవిధముగా నిర్ణయింపబడినదో పరి

శీలనచేసి తదుక్తముగా కర్మనాచరించి తద్వారా ధర్మార్థ కామమోక్షాది పురుషార్థములను సాధించుకొనవలసియున్నది.

శ్లో॥ నిషేకాది స్మశానాన్తో మంత్రైర్యస్యోదితో విధిః
తస్యశాస్త్రాధికారాన్ ఒస్మజ్ఞేయో నాన్యస్యకస్యచిత్॥

హిందూ సమాజమందు గర్భాదానము మొదలు మరణాంతమువరకూ అనగా జననము లగాయితు మరణాంతము వరకూ ప్రతీదశలోనూ మంత్రయుక్తమయిన వేదకర్మ విధింపబడి యున్నది. కావుననే సర్వమతములలోనూ హిందూ మతమునకు అత్యధిక ప్రాధాన్యత కలుగుటకు హేతువయియున్నది. కనుక మన మాచరించుకర్మ వేద విహిత మగునా? కాదా? మనము వేదశాస్త్రములందు నిర్దేశింపబడిన విధముగా కర్మ నాచరించుచున్నామా? లేదా? యను విషయమును పరిశీలనచేసుకొని వేదశాస్త్రానుగుణ్యముగా కర్మల నాచరించవలసి యున్నది.

అయితే యిచట యొక ప్రశ్నముత్పన్న మయినది. వేద మంత్రపూరితమయిన కర్మనాచరించుట వలన కలిగిన ప్రయోజనమేమి? ఆచరింపకున్న కలిగెడి క్లేశములేమి? యనునది.

వేదమంత్ర పూరితములయిన కర్మలను, సంస్కారము లని వ్యవహరింతురు. ఈ విధమగు సంస్కారము హిందూ మతమునందు మాత్రమే పటిష్ఠముగా చెప్పబడుచున్నది. అనగా వేదములందు మాత్రమే పంచ దశ సంస్కారములు, యుక్తకాలములు, శుభాశుభ ముహూర్త పద్ధతి ఇత్యాది

నియమబద్ధ పద్ధతులు చెప్పబడియున్నవి. మరియు ఆయా కర్మలనాచరించుటకు వేద మంత్ర వినియోగముతో చేయ వలసియున్నది. కనుక వేదమే ప్రమాణముగా కలిగిన హిందూమతమునందు ఈ సంస్కారములు విధింపబడి ఆచ రింపబడుచున్నవి. అనగా వేదప్రమాణమును గ్రహించని మతములందు ఈ సంస్కారములకు ప్రాధాన్యత కలుగుటలేదు. అనగా ఏ మతస్థులు ఈవిహితకర్మల నాచరింపరో వారు వేద మతమునకు చెందినవారు కారని చెప్పబడుచున్నది.

అయితే వేదసమ్మతమయిన హిందూ సమాజము నందు జాతులు, ధర్మములు, అనేకములుగా యున్నవిగదా! వీరందరూ వేదయుక్తమయిన ఈకర్మల నాచరించుచున్నారా? అనునది ప్రస్తుతకాల పరిస్థితుల ననుసరించి యుత్పన్నమగు చున్నది. ఈ సందర్భమునందు ముఖ్యముగా హిందూ సమా జమునందు ఎన్ని జాతులు, వర్ణములు వున్ననూ, వారందరూ వేదవిహితమయిన సంస్కారములను పొందవలసినవారై యున్నారు. అయితే ఆయా జాతుల, వర్ణములయొక్క ఆహార విహారాది నియమములు, వృత్తి, కృషి మొదలగు జీవనవ్యాపా రముల ననుసరించి సౌలభ్యము కొరకు ఈ సంస్కారముల నాచరించు విధులు, సంస్కారమునందు వినియోగింపబడు వేద మంత్రములు, స్వల్ప భేధములతో చెప్పబడినవి. 1. వేదో క్తము 2. పురాణోక్తము అనునవి. 1. వేదోక్తమనగా కేవ లము వేదమంత్రములతో కూడిన సంస్కారమని భావము.

2. పురాణోక్తమనగా ఉదాత్త; అనుదాత్త;స్వరితయుక్తము గాని మంత్రములచేత చేయబడు సంస్కారమని తాత్పర్యము- పురాణోక్తమునందు విధి నిషేధములు కొంత వరకు సడలింప బడియుండును. అందుచేత ప్రతీవారును ఆచరించుటకు సులభ ముగాను శుభప్రదముగాను యుండును. ఇందు విధినిషేధములు పరిమితమై యున్నందున వీని నాచరించువారి ఎట్టి ఆహారా దినియమము, వృత్తి,ధర్మముగల వారైననూ వానికిభంగము కలుగజాలదని చెప్పబడినది.

వేదోక్తముగా నాచరింపబడు కర్మలకు విధినిషేధ ములు, ఆహారనియమములు, వృత్తుద్యోగాదులు, మొదలగు వాని విషయములో స్వేచ్ఛకలుగదు. అనగా నియమబద్ధ ముగా ఆచార సాంప్రదాయములు విధిగా పాటించవలసి యుండును. కనుక లోకవ్యవహారాదులు జరుగుటకు అధిక నియమముల వలన సమాజమునకు ఇబ్బంది కలుగుననేసంకల్పముతో ఈ విషయములను బహుశ్రద్ధా శక్తులతో విమర్శనచేసి మన వేదమనీషులు నిర్ణయించియున్నారు.

ఇచట ఆచరింపబడు కర్మలందు వినియోగింపబడు వేద మంత్రములు చాలా శక్తివంతములయినవి. బహు పవిత్రములయినవి యగుటవలన వానిని వినియోగించునపుడు తగు శక్తి పవిత్రత కలిగియుండవలెను. అప్పుడే సత్ఫలితము లొనగూరును. అవి లోపించినపుడు వేదమంత్రవినియోగము శుభప్రదముగాదని మన వేదమనీషుల తాత్పర్యమై యున్నది.

గాని అగ్రజాతులని, హీనజాతులని, అగ్రజాతులర్హులని, హీనజాతులనర్హులని వారి తాత్పర్యమెంత మాత్రము కాదని చెప్పబడుచున్నది.

కనుకనే వేద సమ్మతమయిన హిందూ సమాజమందు అన్ని జాతులవారికి వేద ప్రతిపాదితమయిన సంస్కారము విధింపబడి యున్నది.

అయితే వేద ప్రతిపాదితమయిన సంస్కారము నాచరించుట వలన కలిగిన ఘనతయేమి? ఈ సంస్కారము లాచరింపనివారు మాత్రము సుఖ భోగము లనుభవించుటలేదా? విద్యా విజ్ఞాన సంపన్నులగుటలేదా? దారాపుత్రాదిఐహిక సంపదలు వారికి మాత్రము లేవా? వీని నాచరించుట వలన గలగెడి బహుళ ప్రయోజనమేమి? ఆచరింపకున్న కలుగబోవు ఖేదమేమి? ఇదియొక మూఢవిశ్వాసము. అనాదిగా వచ్చుచున్న దురాచారము అని నేడు సిద్ధాంతీకరించుట బహుజనాభిప్రాయముగా వినిపించుచున్నది.

ఇచట సంస్కారమనగా శుద్ధిచేయబడుట అని అర్థము. బంగారము అగ్నిచే సంస్కారము చేయబడుచున్నది. అనగా బంగారము సహజముగా తేజస్సుకలిగి యున్నది. అయితే దానిని అగ్నిలోకాల్చి సానబట్టుటచేత ఆ తేజస్సు ఇంకనూ వృద్ధి యగుచున్నది. అందున్న కల్మషము నశించుచున్నది. అందువలన బంగారమను అగ్ని సంస్కారముద్వారా శుద్ధి చేయుచుందురు.

అటులనే జీవుడు ఇంద్రియాద్యవయవసముదాయము లతో కూడిన దేహమునందు ప్రవేశించి ప్రకాశనంతుడగు చున్నాడు. దేహధారియగు జీవుడు అజ్ఞానాదికములయిన కల్మ షములనుండి శుద్ధికాబడి పరిశుద్ధమయిన జ్ఞానముతో విక సించుటకు వేదమనే అగ్నిచే సంస్కరింపబడవలయునని తద్వారా జీవుడు ధర్మార్థ కామమోక్షాది చతుర్విధ పురు షార్థసిద్ధి నొందగలడనియు వేదమతము విశ్వసించుచున్నవి.

కనుకనే జీవుడు మాతృగర్భమునందుత్పన్నమయి నది లగాయతు అనగా గర్భధారణ లగాయతు వివిధ దశ లలో వివిధసంస్కారములను వేదము నిర్దేశించినది. వీనినే పంచ దశకర్మలుగా వివరింపబడుచున్నవి.

ఈ పంచదశకర్మలు దేహసంస్కారములని ధర్మార్థ కామమోక్షాది చతుర్విధ పురుషార్థ సాధకములనియు చెప్ప బడుచున్నవి. అయితే యీ సంస్కారములు చేయకున్న ఏమి దోషములు కలుగును? అను ప్రశ్నయున్నది. ఇచట బంగార మును అగ్నిలో సంస్కరింపకున్న ఏమగును? సహజకాంతి ఉండునుగాని పంచభూత జనితమయిన కల్మషముచేత యది దోషభూయిష్ఠమై కాంతి హీనమగును. అటులనే వేదవిహిత సంస్కారము లోపించిన మానవుడు ఇంద్రియ వ్యాపార నిమ గ్నుడై తత్సంబంధ జనితములగు సుఖదుఃఖములచేతపీడింపబడు చుండును. క్రమేణాజ్ఞాన తేజస్సునశించి అజ్ఞాన తిమిరావళి యావహించి తత్సంబంధములయిన పశుపక్ష్యాది జంతు

జన్మల నొందుచుండునని బహుక్లేశ పూరితములగు యట్టి జంతు జన్మలు కలుగకుండుటకు జ్ఞానపథములో పరమాత్మ స్వరూపము నందంతర్లీనమగుటకు వేదవిహిత కర్మాచరణము ప్రధాన సాధనమని చెప్పబడుచున్నది.

కనుక నేమానవజాతికంతకూ వేదకర్మలు శిరోధార్యము లైనవి. ఇవి ఏఒక్కజాతికో మతమునకో యుద్దేశించినవి కావు కనుక నే మన హిందూ మతాచార్యులు వేదవిహిత కర్మలను వర్ణ, విభేదము లేకుండా హిందూ సమాజమునకు విహితకర్మలుగా నిర్దేశించిరి.

ప్రతీ వైదిక కర్మకు వేదమంత్రము, సంస్కారము; గృహ్యసూత్రములందు చెప్పబడిన విధినిషేధములు, జ్యోతిశ్శాస్త్రము నిర్దేశించు యుక్తా యుక్త శుభా శుభకాల నియమములు గ్రహించవలసియున్నది. ఈ పరిధిలో వేదవిహితములయిన పంచదశ కర్మలను గూర్చి తెలుసుకొనుటకు ముందుగా ఒకటి, రెండు సాధారణ విషయములను సంక్షిప్తముగా తెలిసికొనవలసి యున్నది.

ప్రతీ వైదిక కర్మకు శుభా శుభకాల నిర్ణయములో ముందుగా అయిన నిర్ణయమొకటి అయనములు రెండు 1. ఉత్తరాయణము 2. దక్షిణాయనము యనునవి. మకర సంక్రమణము లగాయతు ఆరు మాసములు అనగా కర్కాటక సంక్రమణము వరకు మధ్యకాలము ఉత్తరాయణమనియు,

కర్కాటక సంక్రమణము లగాయతు తిరిగి మకర సంక్రమణము వరకు ఆరు మాసములు మధ్యకాలము దక్షిణాయనమనియు చెప్పబడును ఇందుకు-

శ్లో॥ అథోథగయన నామషణ్మాసామకరా దయః
దక్షిణాయన మిత్యాహుః షణ్మాసాఃకర్కటా దయః॥

పగటి కాలమును అనగా దిన ప్రమాణమును 5 భాగములుగా విభజించి అందు వరుసగా 1. ప్రాతఃకాలము 2. సంగవకాలము 3. మధ్యాహ్నకాలము 4. అపరాహ్ణకాలము 5. సాయంకాలము యని పగటి కాలము 5 భాగములుగా చెప్పబడినది. అయితే సాధారణముగా సర్వశుభకర్మలకు ప్రాతస్సంగవ మధ్యాహ్న కాలములు చాలా ఉత్తమమైనవని చెప్పబడినది. ఇందుకు-

శ్లో॥ ప్రాతస్సంగవ మధ్యాహ్నో పరాహ్ణోస్సాయ మిత్యమీ
పంచకాలా భవంత్యహ్ని తేష్వాద్యాస్త్రయఉత్తమాః

పుష్య శుద్ధపాడ్యమీ దినమున మకర సంక్రమణ మయిననూ ఆషాఢ బహుళ అమావాస్య రోజున కర్కటక సంక్రమణ మయిననూ పౌషాషాఢ మాసములు వివాహాది శుభకార్యములకు దోషములని చెప్పబడినది. ఇందుకు-

శ్లో॥ పౌషాది మేర్కే మకరంగతే
తథాషాడాంతి మేర్కేసతి కర్కటంగతే
మాసౌచతౌ సత్య పిచోత్తరాయణే
నింద్యౌ వివాహోపనయనాది కర్మసు ॥

ఈవిధముగా రవిసంచారము వలనకలుగు శుభాశుభ కాలాది వివరము చెప్పినపిదప చంద్రిచారము వలనకలుగు శుభాశుభకాలవివరము చెప్పబడినది.

శ్లో॥ శుక్లాంత్య కృష్ణాదిమ పంచవాసరా
(శ్శేష్ఠాద్వయోర్మధ్యమ పంచమధ్యమా
శుక్లాది కృష్ణాంతిమ పంచవాసరా
శ్శుభేషు సర్వేషు భవంతి నిందితాః

శుద్ధ ఏకాదశి లగాయితు బహుళ పంచమీ వరకు సర్వశుభ కర్మలకు మంచిది. బహుళ షష్టి లగాయితు బహుళ దశమి వరకున్నూ, శుద్ధ షష్టి లగాయితు శుద్ధ దశమి వర కున్నూ మధ్యమము. బహుళ ఏకాదశి లగాయితు శుక్ల పంచమి వరకూ పూర్తిగా దోషము అనగా అధమమని తాత్పర్యము-

ఇక ఔపాసనకు యుక్తకాలమును గూర్చి చెప్ప బడినది. ఔపాసనము ఉదయ సాయం సంధ్యలయందు చేయ వలసియున్నది. ఉదయము చేయబడు ఔపాసనము ప్రాత రౌపాసనమనియు, సాయంకాలము చేయబడు ఔపాసనకు సాయమౌపాసనమనియు వ్యవహరింపబడును. ప్రాతరౌపాస నకు ముఖ్యకాలము ప్రాతఃకాలమనియు చెప్పబడినది. సంగవ కాలము గౌణపక్షమని చెప్పుదురు. సాయమౌపాసనకు సూర్యాస్తమయానంతరము రెండు ముహూర్తములు యుక్త కాలమని ఆపిదప గౌణకాలమని అందురు. అయితే యీ విష

యములో ప్రాతరౌపాసనము సంగవకాలాంతము వరకు యుక్తకాలమేయనియు సాయమౌపాసనమునకు ప్రదోషాంతము వరకు యుక్తకాలమనియు అశ్వలాయనులు చెప్పియున్నారు. ఇందుకు—

శ్లో॥ ప్రాతః ప్రాతర్హోమ కాలస్తు ముఖ్యకాలో గౌణ
స్సంగవాంతో ధసాయం
ముఖ్యకాలోద్వా ముహూర్తాత దూర్ధ్వం గౌణకా
ల ప్రాహు రేవం మునీంద్రాః ॥
ప్రదోషాంతో హోమ కాలస్సంగవాంతః ప్రాతిరితి
అశ్వలాయన ఆచార్యో భగవానుక్తవాన్కిల ॥

## బ్రహ్మయజ్ఞము

శ్లో॥ ప్రాతస్నాత్వా కర్మ సంధ్యాదికృత్వా
శ్రౌతస్మార్తంచాగ్ని కృత్యం సమాప్య
స్వాధ్యాయ స్స్వాధ్యాప నాద్యత్రగేహే
యోగక్షేమం వీక్ష్య సర్వం తదూర్ధ్వం ॥

ప్రాతఃకాలమునందు స్నానము, సంధ్యావందనము, నిత్యౌపాసనము, చేసిన పిదప వేదాధ్యయనము చేసి లేదా శిష్యులకు వేదముపదేశించి, గృహమునందవసరమగు వస్తు, పదార్థములను సమకూర్చిన పిదప బ్రహ్మయజ్ఞము చేయ నుపక్రమించవలెను.

శ్లో॥ యో బ్రహ్మ యజ్ఞేన చయక్ష్యమాణః
ప్రాచ్యాముదీచ్యా మపరాజితాయాం
గ్రామాద్దిశిస్థ ప్రదరూప వాపీనదీ
తటాకాదయ ఏవయత్ర
సంత్యత్రగత్వా విధినాద్వితీయ స్నానంచ
మధ్యాహ్నిక మత్రకృత్వా
గృహ్యోంత రోక్త స్మృతిషూది తత్వా
త్స్నానాత్పరం బ్రహ్మ మఖంచ కుర్యాత్ ॥

తన నివాస గ్రామమునకు తూర్పు దిక్కుగాని, ఉత్తరముగా గానియుండు నదీతీరమునకు లేదా చెరువు, నుయ్యి మొదలగు జలప్రదేశమునకు వెడలి మరల స్నానముచేసి మాధ్యాహ్నిక సంధ్యావందనాదికములను పూర్తిచేసి ఆ పిమ్మట బ్రహ్మయజ్ఞము చేయవలయునని ధర్మశాస్త్రములందు గృహ్యసూత్రములందు చెప్పబడినది.-

శ్లో॥ అప్సుస్నాత్వాగమ్య యజ్ఞోపవీత
భూత్వావిప్రోధౌత శుష్కాంబరస్సన్
ప్రాజ్ఞాసీనో బ్రహ్మ యజ్ఞేనయక్ష్య
ఇత్యాగూర్యాత్రోదకం స్పృశ్యదోర్భ్యాం ॥

మాధ్యాహ్నిక కాలమందు స్నానముచేసి, పట్టుబట్ట లేదా ఆరవేసినబట్ట కట్టుకొని తూర్పుముఖముగా కూర్చొని, సంకల్పముచేసి "బ్రహ్మయజ్ఞేనయక్ష్యే" యని సంకల్పము చెప్పవలెను.-

శ్లో॥ విద్యున్మంత్రేణాథ శుద్ధోదకైః స్త్రీ
రాచామేదిత్యాది హృత్స్పర్శనాంతం
కృత్వాకృత్యుక్తా చమనంచసవ్యే
పాదేపాదం దక్షిణంస్థాప్యతస్మిన్ ॥
జానున్యుత్తానంకరం స్థాప్యతస్మి
న్ప్రాగగ్రేద్వేతే పవిత్రేనిధాయ
ప్రాంచంన్యంచ దక్షిణం స్థాప్యహస్త,
మోమిత్యుక్త్వా వ్యాహృతీస్త్రిసఉక్త్వా।

"విద్యుదసి విద్యమేపాప్మాన మృతాత్సత్యముపైమి, అను మంత్రము చెప్పుచు జలముముట్టుకొనవలెను. ఆపిదప కృత్వాచ మనముచేసి ఎడమపాదమందు కుడిపాదమునిల్పి కుడి మోకాలిమీద నిలబడి ఎడమచేతియందు రెండు పవిత్రములనుంచుకొని దానిమీద కుడిచేతిని ప్రాఙ్ముఖముగా బోర్లించి "ఓంభూర్భువస్సువః" అను వ్యాహృతి చెప్పవలెను:-

శ్లో॥ దేవ్యాఃపాదం పాదముక్త్వార్థమర్థం
తూక్త్వాసర్వాంచా విరామంజపిత్వా
ప్రాగగ్రానాస్తీర్య ధర్భాన్ బహూంశ్చ
తేషూపవస్థాఖ్యాసనంతద్విశేషం ॥
సవ్యేపాదే దక్షిణం స్థాప్యచోరుం
సవ్యేహ్యూరౌ దక్షిణస్థాప్యపాదం
ఏవంరూపోపస్థనం జ్ఞానసేస్మి
న్ప్రాగాస్య స్స్వాధ్యాయముత్తారభేత ॥

గాయత్రిని ప్రతిపాదమునందును ఆపిచెప్పి రెండవమారు అర్థర్చగా చెప్పి మూడవమారు గాయత్రీ మంత్రమంతయూ చెప్పి ప్రాగగ్రములుగా వేయబడిన దర్భల యందు ఉపస్థానము వేసికూర్చుని స్వాధ్యాయము నారంభించవలెను.

"పచ్చో ఒ ర్ధర్చశోనవానం"- అని స్వాధ్యాయ బ్రాహ్మణమందు చెప్పబడినది.

ఉపస్థానమనగా కుడిపాదముపై ఎడమతొడను, ఎడమ పాదముపై కుడితొడను ఉంచి కూర్చుండవలెను.

ప్రతి దినమునందు స్వాద్యాయము యథాశక్తిగా అధ్యయనము చేయవలయునని చెప్పబడినది. ముందుగా "ఇషే త్వోర్జేత్వా" మొదలు ప్రతి దినము నొకకాండము లేదా యొకపన్నము లేదా యొకసూక్తము లేదా ఒక అనువాకము గాని ఒక యజస్సుగాని యజురర్థమైనా చెప్పవలెను. ముందు "ఓంన్నమో బ్రహ్మణేనమో అస్త్వగ్నయే" మంత్రము మూడుమార్లు పఠించి ".వృష్టిరసివృశ్చమే పాప్మానమృతా ధ్సత్యముపాగాం" అను మంత్రము చెప్పిజలము స్పృశించి శుచిత్వాచమనముచేసి ప్రాణాయామముచేసి తర్పణములు చేయవలెను. దేశక్షోభమమేర్పడినప్పుడు తనకు అశౌచము వచ్చినప్పుడు తప్ప మిగిలిన కాలమందు బ్రహ్మయజ్ఞము విధిగా చేయవలెను. బ్రహ్మయజ్ఞమునకు అశౌచకాలముతప్ప అనాధ్యాయము చెప్పబడలేదు. నిత్యము బ్రహ్మయజ్ఞము చేయుటవలన తేజోవంతుడును, యశస్వియు, పుణ్యాత్ముడును అగునని చెప్పబడినది.

# దేవర్షి పితృ తర్పణములు

ప్రతి నిత్యము బ్రహ్మయజ్ఞము చేసిన పిదప ఆచనము చేసి "బ్రహ్మయజ్ఞాంగ దేవర్షి పితృ తర్పణం కరిష్యే" అని సంకల్పము చేసి దేవతీర్థముతో దేవతర్పణము చేయవలెను. పిదప ఋషి తీర్థముతో రెండేసిమార్లు ఋషి తర్పణము చేయవలెను. పిదప పితృతీర్థముతో పితృతర్పణము చేయువలయును. ఇది మూడు అంజలులు చేయవలెను. అనగా పితౄగ్గ్ స్స్వధాన మస్తర్పయామి" అనునది. బ్రహ్మయజ్ఞాంగ దేవర్షి పితృతర్పణములు జీవపితరులుకూడా చేయవచ్చునని చెప్పబడినది.

అ తరువాత నిత్య పితృతర్పణము చేయవలయును. నిత్య పితృతర్పణములు•జీవపితరుడు చేయకూడదు. మృతపితరుడు మాత్రమే చేయవలయును. పితృతర్పణములు ఈ విధమగు క్రమములో చేయవలయునని చెప్పబడినది,

ముందుగా తండ్రి, పితామహుడు, ప్రపితామహుడు, తల్లి పితామహి ప్రపితామహి సాపత్నీమాత, మాతామహుడు, మాతృపితామహుడు, మాతుః ప్ర పితామహుడు మాతామహి మాతుఃపితామహిమాతుః ప్రపితామహి ఆత్మ పత్ని, సపత్నీకులగు కుమారులు, సోదరులు, పినతండ్రి, పెదతండ్రులు, మేనమామలు, కుమార్తె, తోబుట్టువులు, దౌహితుడు, మేనల్లుడు, సభర్తృకలుయగు మేనత్తలు, తల్లితోబు

ట్టువులు; అల్లుడు, బావ, సపత్నీకుడగు మామకును, కోడలు, గురువునకును యథావిధిగా తర్పణములు చేసి వస్త్రమును పిడిచి మృత్తికను విభూతిని ధరించి గృహమునకు వెళ్ళవలెను. తర్పణానంతరము మధ్యాహ్నిక సంధ్యావందనము చేయవచ్చునని కొందరి యభిప్రాయము చెప్పబడుచున్నది.

ఆపిదప యింటికివచ్చి వైశ్వదేవముచేసిన తర్వాత దేవతార్చనను చేసి అతిథులను, అభ్యాగతులను పూజించవలెను. తానభ్యర్థించగా వచ్చినవాడు అభ్యాగతియనబడును, భోజన సమయమునకుతనకుతానై వచ్చినవాడు అతిథియనబడును ఈ విధముగా బ్రాహ్మణుడు ఉదయాది మధ్యాహ్న కాలము వరకూ వేదవిహితములయిన నిత్య కర్మలను ఆచరింపవలయునని చెప్పబడినది. ఇక పంచదశ కర్మలను గూర్చి తెలిసికొనవలసియున్నది.

ఈ సందర్భములో జననమునకు హేతువగుటచేతగర్భాదానముగూర్చి ముందుగా చెప్పబడును. ఆ సందర్భమునందు గర్భదాగణ నిమిత్తమేర్పడు ఋతు విషయము, ప్రథమ రజస్వలా విషయము ముందుగా తెలిసికోవలసియున్నది.

మంచి నక్షత్రములందు రజస్వలయిన స్నానాంతరమునందు, దుష్ట నక్షత్రములయందు ప్రథమ రజస్వలయిన దుష్ట నక్షత్ర శాంతి జరిపిన తెరువాతను గర్భాదానము చేయవలెను దుష్టతిథి వారనక్షత్రాదులయందు ప్రథమ రజస్వలాయనేని తిరిగి మంచి నక్షత్రమునందు రజస్వలయిన పిదప గర్భాదా

నము చేయవచ్చును. దుష్టతిథివార, నక్షత్రాదులయందు ప్రథమ రజస్వలాయెనేని తద్దోష పరిహారము కొరకు నెయ్యి, దూర్వాలు, నువ్వులు, అక్షతలు మొదలగు వానిచే గాయత్రి మంత్రముతో నూటఎనిమిది (108) ఆహుతులు హోమము చేసి బంగారము దానమీయవలెను. భూమి, గోవు, నువ్వులు కూడా దానమీయవచ్చునని చెప్పబడినది. ఇందుకు-

శ్లో॥ దోషాపనుత్తయే హోమం ఘృత దూర్వాతిలాక్షతైః
కుర్యా దష్టోత్తర శతంగాయత్ర్యా చపృథక్ పృథక్ ॥

ఇచ్చట "పృథక్ పృథక్" అని చెప్పబడుట చేత ఒక్కొక్క ద్రవ్యముచేత 108 సార్లు చొప్పున వేరువేరుగా హోమము చేయవలయునని అభిప్రాయము.-

శ్లో॥ ఛండాలీపతితా సమాధ రజకీ శూద్రాది నాదిక్రమా
చ్ఛుద్ధా పుష్పవతీచ పంచమదినే హవ్యేషు కవ్యేషుచ ॥

రజస్వలయిన స్త్రీ ప్రథమ దినసమున ఛండాల స్త్రీతో సమానమనియు రెండవ దినమున పతిత స్త్రీ సమానురాలనియు, మూడవ దినమున చాకలి స్త్రీతో సమానమనియు, నాల్గవ దినమున శూద్రస్త్రీ సమానురాలనియు చెప్పబడినది. హవ్య కవ్యాది సర్వవిషయములకు ఐదవ దినమున శుద్ధురాలనియు చెప్పబడినది.-

శ్లో॥ తృతీయభాగాది పరేహ్నిరాత్రౌ
ద్విభాగపర్యంతం మహః పరేద్యుః
రజస్వలాయా మృతుసంగమేపి
మృతౌప్రసూతా వేపి చాహురార్యాః ॥

రాత్రి పరిమాణమును మూడు భాగములు చేయగా మూడవ భాగము లగాయితు మరునాటి రాత్రి రెండు భాగములు పూర్తియగు వరకూ పరదినమేయగును. రజస్వలకు, ఋతుసంగమమునకు మరణ విషయమందు జననవిషయము నందు యీ విధానము చెప్పబడినది.-

## 1. గర్భాదానము

యౌవనవంతులగు దంపతులు సంతానేచ్ఛ గలిగిన వారలై సత్సంతాన ప్రాప్తికొరకు చేయబడు సంస్కారము గర్భాదానము. జన్మకారంభమగు సంస్కారమగుటవలన పంచదశకర్మలయందు ఈ సంస్కారము ముందుగా చెప్పబడినది.-

శ్లో॥ తతోర్ద్వ్యాహోక్త త్రిరాత్రాంతదీక్షా
సంపూర్ణా వాంఛావతోర్ధారపత్యోః
ప్రాదుర్భావే యౌవ్వనే సత్యయం స్యా
త్కాల శ్శ్రియానైమ్రధున స్యోక్త ఏవ ॥

వివాహము మూడు రాత్రుల దీక్షగలది. కనుక వివాహమయినపిదప మూడు రాత్రులుగడిచిన తరువాత యౌవ్వనవంతులగు విధూవరులకు పునస్సంధానము జరుపవలెను. అనగా యిది రజస్వలానంతర వివాహములనుగూర్చి చెప్పబడిన విషయముగా తోచుచున్నది. ఏమనగా రజస్వలాత్పూర్వం వివాహమయినచో మూడు రాత్రులు తరువాత పునస్సంధానము చేయుటకు వీలుకలుగదు. కనుక రజస్వలానంతరము వివాహము చేయబడు సందర్భములందు మూడు రాత్రులు

గడచిన పిదప పునస్సంథానము చేయవలయునని చెప్పబడు చున్నది.

శ్లో॥ తత్పుత్రావాప్త్యర్థ ప్రయుక్తం హేతుస్మృతుక్తాహ్ని
జ్యోతిషోక్తే తు కాలేగర్భదానం కార్యమాద్యర్తవాంతే
సత్యాం స్నాతాయాంస్త్రియాం ధర్మపత్న్యాం ॥

సత్పుత్రులు కలుగుటకొరకు యీ వధూవరుల దాంపత్య జీవనము సుఖసౌభాగ్య సమృద్ధి నొందుటకొరకు జ్యోతిశాస్త్ర విధులననుసరించి శుభముహూర్తము నిశ్చయించి పుత్రప్రాప్తికి హేతువగు గర్భాదానము చేయవలయును.

శ్లో॥ పుత్రేచ్ఛుశ్చేత్సప్తమాధ్యహ్ని రాత్రౌ
విప్రానాహూయాత్రి పుణ్యాహ కృత్వాస్యాత్
స్వస్మాత్పత్నీం దక్షిణేతూపవేశ్య
విష్ణుర్యోనిం కల్పయతుస్త్వితి రాభిః ।

సంతానము కోరునాతడు భార్యఋతుస్నానాది ఎడవ రోజు మొదలు బేసి దినములయందు రాత్రి బ్రాహ్మణులను పిలచి కార్యసిద్ధి కొరకు ముందుగా విఘ్నేశ్వర పూజచేసి స్వస్తి పుణ్యాహవాచనముచేసి భార్యను తనకు దక్షిణ భాగమున (కుడి) కూర్చుండబెట్టుకొని 'విష్ణుంర్యోనిం కల్పయతు' అను మంత్రములచే ఆమెను అభిమంత్రించవలెను. తరువాత నిర్మలమయిన మనస్సుగలవాడై ఆ రాత్రి తృతీయ భాగమందు 'అరోహోరుం' అను మంత్రానువాకము జపించుచూ సంగమము చేయవలయునని చెప్పబడినది.

శ్లో॥ ఆరోహేరుంచాను వాకంజపిత్వా
ఉర్వ్యాత్పత్నీ సంగమం శుద్ధరాత్రౌ॥

గుణవంతులు, యశోవంతులునగు పుత్రులను గోరు మానవుడు సంతానోత్పత్తికి హేతువగు గర్భాదాన మీ విధముగా చేయవలెను. ఇది వేదవిహితమయిన కర్మ అని చెప్ప బడిది.

## 2. పుంసువనము

తొలుత గర్భము ధరించిన స్త్రీకి మూడవ మాసము నందు చేయదగిన సంస్కారము గర్భస్థమయిన పిండమునకు మూడవ మాసమునందు అన్నమయ, ప్రాణమయకోశము లుత్పత్తియగుచుండును. గాన గర్భస్థపిండమును పరిశుద్ధము గాను, దీర్ఘాయుష్యము కలుగుటకుగాను పుంస్త్వము కలుగు టకు (పురుషుడు) పుంసవనమను సంస్కారము వేదమంత్రము లతో జరిగించవలయును.-

శ్లో॥ ద్వితీయేవా తృతీయేవా మాసిపుంసు వనంభవేత్
వ్యక్తేగర్భే భవేత్కార్యం సీమంతేన సహాథవా॥

గర్భముత్పన్నమయినట్లు స్పష్టపడినపిదప రెండవమాస నందుగాని లేక మూడవ మాసమునందుగాని పుంసువనము చేయవలయును. లేదా సీమంతము చేయువప్పుడైననూ చేయ నచ్చును. అయితే సీమంతముకన్న ముందుగా పుంసువనము చేయవలయునని చెప్పబడినది. అందుకు.

శ్లో॥ సీమంతోన్నయనం కర్మయస్మిన్నేకదినేభవేత్
తత్రపుంసువనంచేత్తు పూర్వాపుంసువనక్రియా॥

గర్భవతియగు భార్యాకుత్తరముగా కూర్చుండి పుంసువనము చేయవలెను. పుంసువన కార్యమందు పరిధులు వేయవలయునని చెప్పబడినది.

శ్లో॥ యామ్యేత్ర పత్న్యుత్తర తస్స్వయం
స్యాన్నాత్రైవశమ్యా ఆధమానుపాణి।

ప్రాత రౌపాసనము పూర్తిచేసి ముందుగా గణపతి పూజ పుణ్యాహవాచనము జర్గించవలెను. "మద్ధర్మపత్నీం పుంసువనేన కర్మణాసగ్ స్కరిష్యే", అనిసంకల్పము చెప్పి భార్య కుత్తరముగా కూర్చుండవలెను. రక్షాబంధనము ధరించవలెను.

శ్లో॥ ఫలద్వయేన సంయుతం వటాంకురం దృషత్సుతౌ
సుపాయనాయ వస్త్రకంక్ష పేత్సనహైవపుంసువే॥

రెండుపండ్లతో కూడిన మర్రిచిగురు, కల్వము, పాత్రము, పలుచని వస్త్రము, దేవపాత్రలగు సుక్కున్రువములతో కలిపి ఏకకాలముగా నుంచవలెను. "దాతాదదాతు" మొదలు ఎనిమిది హోమములు చేయవలెను. "దాతాదదాతున ఇత్యష్టాభిర్హుత్వా" ఆజ్యస్విష్టకృత్తువరగూ జయాదులచే హోమము చేయవలయును.

ఆపిదప రజస్వలగాని కన్యకచేత జంటపండ్లతో కూడియున్న మర్రిచిగురును నూరించి వస్త్రములలో వైచినడపోయవలెను. అగ్నికి పశ్చిమముగా భార్యను కూర్చుండబెట్టి తూర్పుశిరస్సుగా ముఖముపై కుండుసట్లు యుంచి "పుంగుంసు

వనమసి.......... వి్రైతు పృశ్ని కేవలగుంశుంనేజరాయ్యా త్త్వే," అనువరకు మంత్రము చెప్పుచూ తనబొటన వ్రేలితో ఆమెయొక్క కుడినాసికా రంధ్రమునందు ఆవడపోసిన రసమును పోయవలెను. 'పినయతి" అనుటచేత పిండవలెనని తాత్పర్యము.

శ్లో॥ అపరేణాగ్నిం ప్రాచీముత్తానాం నిపాత్యోత్తరేణ
యజుషాంగుష్ఠేన దక్షిణేనా సికాచ్ఛిద్రేపినయతి॥

పుంసువనము చేయుటకు గర్భవతియని తెలిసినవెంటనే పుష్యమీ నక్షత్రమునందు చేయుట ముఖ్యము. అయి తేజ్యోతిశ్శాస్త్రవిధుల ననుసరించి తారాబలచంద్రబల యుక్తమయిన ముహూర్తమునందు చేయవలెను.

శ్లో॥ పుగుంసువనంవ్యక్తే గర్భేతిష్యేణన్యగ్రోధస్య
యాప్రాచ్యుదీచీవా శాఖాతతస్సవృషణాగుం శుంగామాహరేత్।

అనగా పుంసువన కార్యనిమిత్తమై చెప్పబడిన రెండు పండ్లతో కూడియున్న మర్రిచిగురు, తూర్పు, లేదా ఉత్తర దిక్కుగా ప్రసరించినదై యుండవలెను. ఇది ముఖ్యము.

ఆ తరువాత శీఘ్రముగా ప్రసవమగుట కొరకు, నీళ్ళచే కడగనట్టి (కొత్తది) మూకుడుచే ప్రవాహమున కభిముఖుడై ఉదకమును గ్రహించి పత్నికి మార్జనచేయవలెను. అనంతరము బ్రాహ్మణులకు భోజనముపెట్టి వారి ఆశీర్వాదము పొందవలెను. సీమంతముకూడా ఔపాసనాగ్నియందే చేయవలెనని చెప్పబడినది.

## 3 సీమంతము

ప్రథమ గర్భము ధరించిన స్త్రీకి 4 వ మాసమునందు గర్భసంరక్షణార్థము విష్ణుదేవతాబలిని భర్త యగువాడు వేద మంత్ర పూర్వకముగా చేయవలెను. గర్భస్థునయిన శిశువు నకు శుద్ధమయిన తేజస్సు గలుగుటకు అన్నమయ ప్రాణమయ కోశములకు అన్యోన్యసారస్యము గలిగి పరిశుద్ధ చలనములు గలుగు టకు విష్ణుదేవుని ఆరాధించవలెను.

సూ॥ సీమంతోన్నయనం ప్రథమేగర్భే చతుర్థేమాసి॥

శ్లో॥ స్త్రీయదాఽకృతే సీమంతా ప్రసూయేత కథంచన
గృహీతపుత్రా విధివత్ పునస్సంస్కార మర్హతి॥

నాలుగవ మాసమునందు సీమంతము జరిగించక పోవు టయు తరువాత ఆ సీమంతము స్త్రీజరుగకుండగనే ప్రసవించి నచో శిశువును వడిలోనుంచుకొనియైనా సీమంతము చేయవల యునేగాని మానరాదు.

శ్లో॥ షష్ఠేష్టమేవా నవమేపిమాసే
సర్వేషు తిథ్యృక్ష దినాది షుస్యాత్
తన్నిత్యకర్మా కరణేహిదోషో
హ్యనుక్తకాలేపిచకర్మ కుర్యాత్॥

ఏకారణము చేతనైనా నాలుగవ మాసమునందు సీమం తము జరిపించలేకపోయినచో 6, 8, 9 మాసము లందైననూ పంచాంగ శుద్ధిగలిగిన ముహూర్తమునందు సీమంతము జర్గించ వచ్చును. ఇది నిత్యకర్మ యగుటవలన విధిగా చేయవలయునే

గాని, మానరాదు. కనుక అనుక్తకాల మందైనా చేయవల సినదిగా చెప్పబడినది.

ఈవిషయమై, "చతుర్థేపంచమే షష్ఠేచేతి," అని వశిష్ఠులు చెప్పిరి. కనుక ఐదవమాసమందైనా చేయవచ్చును. అటులనే "చతుర్థే సప్తమేమాసి షష్ఠేవాప్యథవాష్టమే", అని శంఖునిచే చెప్పబడినది. కనుక, నాలుగవ మాసంలోగాని, ఏడవ మాసమందుగాని చేయవచ్చునని చెప్పబడినది. మరియు

శ్లో॥ గర్భలంబన మారభ్యయావన్న ప్రసవస్తథా
సీమంతోన్నయనం కుర్యాచ్ఛంఖస్య వచనంయదా॥

అనుటచేత గర్భము స్థిరపడినది మొదలు ప్రసవమగు లోపున ఏమాసమునందైననూ సీమంతము యథోక్తకాల ములో విధిగా జర్గించవలెను.

శ్లో॥ సీమంతకర్మైవ చతుర్థమాసేతి
ధ్వ్రుక్ష వారాది విశోధ్యకుర్యాత్
పుంనామదిష్ణేషుచ శుక్లపక్షేస్యా
చ్చంద్రతారాబల సంయుతేహ్ని॥

సీమంతము గర్భవతియగు స్త్రీకి నాలుగవ మాసమందు చేయవలయును. తిథి, వార, నక్షత్ర, యోగ, కరణాది పంచాంగ శుద్ధిగలిగిన లగ్నమందు, పురుషనక్షత్రములందు, శుక్లపక్షమందు తారాబల చంద్రబల యుక్తమయిన శుభ లగ్నమందు చేయవలయును.

శ్లో॥ నాందీముఖ బ్రాహ్మణభోజనం
చకృత్వా శిషోవాచసమాచరేయః॥

యథావిధిగా నాందీశ్రాద్ధమునందు బ్రాహ్మణులకు భోజనముపెట్టి వారివలన ఆశీర్వాదము పొందవలెను.

శ్లో॥ యామ్యేత్ర పత్న్యుత్తరతస్స్వయం
చాసీ నోగ్ని మిధ్మాదికమత్రిశమ్యాః!
పాత్రప్రయోగాత్పరమేకయత్నా
దాసాదయేనం కురితాన్య వాంశ్చ।
మాలేన సూత్రగ్రథితాన్విగూఢాం
త్సగ్లప్సుపుంజీల శలల్యపతాన్ ॥

తరువాత భార్య ఉత్తరభాగమున భర్త ఆసీనుడై "అగ్నీంధనాది" పాత్రప్రియోగము వరకుచేసి సాంకురయవ మాలికను, దర్భపుంజీలము, మేడిపళ్ళగుత్తిని, ఏడుపంది ముళ్లను, అనుమాప పాత్రలను ఆసాదించి ఆజ్యభాగాన్త మందు "దాతాదదాతు నోరయం", అనునాలుగు హోమములు, యస్త్వాహృదా," యను నాలుగు హోమములు చేసి జయాద్యుత్తర పరిషేచనము వరకు చేయవలెను.

శ్లో॥ ప్రాప్తేముహూర్తే సతిమంగళాష్టకాన్
తచ్చూర్ణికా దీంచపఠత్సు సత్స్వధః
సీమంతమున్నీ యనిరస్యపశ్చిమం
హ్యుపస్పృశే దంబ్వధగాన మ్మత్రహి॥

శుభముహూర్తమునకు ముందుగా మంగళాష్టకములు, చూర్ణికపఠించుచూ మానుష పాత్రలను తీసుకొని, భార్య యొక్క సీమంతప్రదేశమును దువ్విపశ్చిమముగా పారవేయ వలెను. ఆతరువాత ఉదకము ముట్టుకొనవలెను. పిదప వేదగానము చేయవలెను.

తెల్లమచ్చలుగలిగిన ఏదుపంది ముళ్లుమూడు, మూడు బర్హిస్సు కట్టలు, బ్రహ్మమేడిపండ్లగుత్తి కలిపి ఒక కట్టగాకట్టి ఆకట్టచే భార్యయొక్క నాభిప్రదేశము లగాయితు క్రమముగా తలపై పాపిడినుండి పొడుగునాదువ్వి కేశాంతము వరకు రానిచ్చి పడమరగా ఆకట్టను పారవేయవలెను. పిదప ఉదకము ముట్టుకొనవలెను. ఇందుకు

శ్లో॥ త్రైశేవ నాభి ప్రదేశమారభ్యోర్ధ్వ
శిరః కేశమధ్యస్థ సీమంత రేఖాంత
మున్నీయ లత్పింజం ప్రతీచీనం
నిరస్యాప ఉపస్పృశేత్॥

తరువాత వేదమంత్రములు గానముచేయునపుడు "సోమ ఏవనోరాజా" అను మంత్రమునందు 'అసౌ' అనుచోట తమ దగ్గర నదీనామముచేర్చి చెప్పవలెను. అనగా గోదావరి తీర వాసులు గోదావరినామము, కావేరి తీరవాసులు కావేరినామ మును చేర్చిచెప్పవలెను. ఇందుకు-

శ్లో॥ అసౌ వితిహ్యౌతి సమీపనద్యా
స్సంబుద్ధినామ్నైన ముదాహరేత
కావేరి గోదావరి తుంగభద్రే
తుల్యేతి భాగీరథి నర్మదేస్మ॥

ఆతరువాత మొక్క మొలచిన యవధాన్యముతో కూర్చిన దండను భార్య కొప్పునలంకరించవలెను. అయితే సౌందరీమాలికను కంఠమునందు వైచుట జరుగుచున్నది. ఇందుకు-

శ్లో॥ ధమిల్ల ఆబద్యయవాన్వి రూఢాన్
కంఠే ప్రిబద్యేతి వదంతి కేచిత్ ॥

పిదప బ్రాహ్మణాశీర్వాదము పొంది నక్షత్ర దర్శనము వరకు దంపతులు మౌనముగానుండి, నక్షత్రోదయమయిన పిదప, తూర్పుగాగాని, ఉత్తరముగాగాని ఉభయులూ నడచి వెళ్ళి ఆవుదూడను స్పృశించి, "ఓం భూః। భువః। సువః।" అని చెప్పుచూ మౌనము వర్జించవలయునని చెప్పబడినది. ఇది వేద విహితమయిన సంస్కారము.

## 4. జాతకర్మ

శ్లో॥ జాతామాత్రం కుమారస్య జాతకర్మవిధీయతే
స్తనప్రాశనతః పూర్వం నాభికర్తనతోపివా॥

అనగా శిశువు జనియించిన వెంటనే జాతకర్మ చేయవలెను. పాలుపట్టకముందు, బొడ్డుకోయకముందే చేయనలెనని చెప్పబడినది.

శ్లో॥ పుత్రేజాతే పితుస్స్నానం సచేలంతు విధీయతే
యావన్నచ్ఛిద్యతేనాళం తావన్నాప్నోతిసూతకం
చిన్ననాళేతతః పశ్చాత్సూతకంతు విధీయతే॥

పుత్రుడు జనియించిన వెంటనే తండ్రికట్టు బట్టలతో స్నానముచేసి జాతకర్మచేయవలెను. నాభిచ్ఛేధము కాక జాతాశౌచమేర్పడదు. బొడ్డుకోసినది లగాయితు జాతాశౌచ మేర్పడుచున్నది. అందువలన నాభిచ్ఛేదము నకుపూర్వమే జాతకర్మ చేయవలయునని చెప్పబడుచున్నది. అయితేయిది వెంటనే చేయుటకు వీలుగాయుండదు కనుక ఈ జాతకర్మ పదకొండవ దినమునచేయుట జరుగుచున్నది. యీ విషయమై

శ్లో॥ జాతేకుమారేసతిజాతకర్మకాలేద్విజైః కర్తుమిదంనశక్యతే
అనిర్దశాయా మశుచిత్వమస్తితత్ర్వాధకార్యే ఇహజాత
నామనీ॥

శిశు జననమాయిన వెంటనే పురిటింటిలోనికి వెళ్ళి పురుషుడు జాతకర్మ చేయుటకు వీలుగాయుండదు. గాన పది రాత్రులలోపున జాతా శౌచముండును కనుక 11వ దినము శుద్ధి స్నానమయిన పిదపజాతకర్మ నామకరణములు చేయుట జరుగుచున్నది.

శ్లో॥ యావత్కాలం సూతకం మాతురుక్తం
స్నానంగేహాన్నిర్గమో నాస్తిశుద్ధిః
నిష్క్రాంతాయాం సూత్యగారాద్దశమ్యాం
నత్యాం స్నాతాయాంచ శుద్ధాహినాస్యాత్॥

జాతాశౌచమున్నంతవరకూ తల్లికి శుద్ధిగాదు. సూతికా గృహమునుండి బయటకు వెళ్లుటకు వీలుగాదు. కనుక పది రోజులు వెళ్లినతరువాత పదనొకండవ రోజున శుద్ధియగును.

శ్లో॥ స్నానం ప్రోక్తంసంగవే సూతకాంతే
దైవం పిత్ర్యం కర్మకర్తవ్యమత్ర
తస్మాజ్జాతం కర్మజా తేష్ఠినామా
పృక్తం కార్యాణీతి చైకాదశేహ్ని॥

పదిరాత్రులు పూర్తయినపిదప పదనొకండవ దినమున సంగవ కాలమునందు పురిటిస్నానము చేయించవలెను. ఈ స్నానముతో శుద్ధియగును. ఈరోజున దైవ, పితృకార్యములు చేయవలెను. కనుక యీదినముననే జాతకర్మ నామకరణములు చేయనలయునని చెప్పబడినది.

శ్లో॥ దశమ్యామితి శబ్దోత్ర సూతకాంతోప లక్షణం
అతీతేదశరాత్రేషు కర్తవ్యేజాతనామనీ॥

అనియున్నది. యిచట, ఆపస్తంబగృహ్య సూత్రమునందు "దశ్యమ్యాముత్థితాయాం", అనుటవలన పదిరాత్రులు గడచినపిదప అనుభావముద్యోతక మగుచున్నది. కనుక పది రాత్రులు గడచినపిదప పదనొకండవ దినమున జాతకర్మనామ కరణములు చేయవలయునని చెప్పబడినది.

అయితే స్మార్తక్రియయందు జాతకర్మ జననమయిన వెంటనే చేయవలయునని చెప్పబడినది. అయిననూ పెద్దలు 11వ దినముననే చేయుటకు అంగీకరించి యుండుటచేత పద నొకండవరోజున చేయుట సాంప్రదాయముగా యున్నది.

జాతకర్మ చేయునపుడు ముందుగా తండ్రి "దివస్పరి" యను మంత్రము చెప్పుచు, శిశువును ముట్టుకొనవలెను. తర్వాత "అస్మిన్నహగ్ం, యను మంత్రము చెప్పి ఆశిశువును తనవడి లోనికి తీసుకొనవలయును. పిదప శిశువుయొక్క కుడిచెవిలో "అంగాదంగాది", మంత్రము చెప్పుచు శిరస్సు ముట్టుకొనవలెను. తేనె, నెయ్యికలపి "మేధాం తే", అమంత్రము చెప్పుచు బంగారముతో శిశువునకు ప్రాశనము చేయించవలెను. తర్వాత "క్షేత్రియైత్వా", మంత్రము చెప్పుచూ శిశువును స్నానము చేయించవలెను. తర్వాత "అయంకుమారో", అనుమంత్రము చెప్పుచూ శిశువునకు తల్లియొక్క కుడిస్తన్యము పానము చేయించవలయును. తర్వాత తవుడుతో కూడిన ఆవాలను దోసిటబట్టుకొని "అయంకలిం" అనుమంత్రము చెప్పుచు హోమము చేయవలెను. ఎనిమిది హోమములు చెప్పబడినవి.

"అయంకలిం, శండేరథ, అయశ్నండః, కేశినీ
మిశ్రవాసన, ఏతాన్ఘ్నత్తైతాన్, నక్తంచారిణో
నిశీథచారిణీత్యష్టౌ" ఇవి ఎనిమిది మంత్రములు వీనిచే హోమము చేయవలెను.

ఇచట జాతకర్మ సద్యస్కాలమునందే చేయవలయునని వేదములందు నిర్దేశింపబడినది. ఈకార్యక్రమ మంతయు బొడ్డుకోయకుండా చేయుట సాధ్యపడదు. గాన దీనిని పది రాత్రులుగడచి జాతాశౌచము తీరినపిదప పదనొకండవ దినమున శుద్ధిఅయిన తర్వాత జాతకర్మ చేయవలయునని

ఆపస్తంబగృహ్య సూత్రము నందుచెప్పబడినది. కనుక ఆచారముకూడా ఆపస్తంబసూత్ర ప్రకారము పదనొకండవ దినము నందే జాతకర్మనామ కరణములు జరుపవలయునని చెప్పబడు చున్నది. ముందుగా జాతకర్మచేసి పిదప నామకరణము చేయ వలయును. జాతకర్మచేయుట వలన జనించిన శిశువునకు సర్వారిష్టములు తొలగును. అనారోగ్యములు లేకుండును. అశుభములు, దోషములు, పరిహారమై యాశిశువు దీర్ఘాయుర్భాగ్య సంపత్సమృద్ధుడగుట కొరకు జాతకర్మ చెప్పబడినది. యీవిషయమై బార్హస్పత్యసంహితలో

శ్లో॥ అథాతస్సం(ప్రవక్ష్యామి జాతకర్మ క్రియాంశుభం
జాతస్యారిష్టనాశాయ నీరోగత్వాయ సర్వదా
దీర్ఘాయుష్యాయ చాన్యైన సర్వసంపత్సమృద్ధయే
జన్మన్యశుభయోగానాం వినాశాయ విశేషతః॥

అనియుండుటచేత యీ జాతకర్మచేయుట చాలాముఖ్యమనియు సర్వదోషములు పరిహారమగుటకు చేయవలసిన వేదసంస్కార మనియు చెప్పబడినది.

## 5. నామకరణము

శిశువునకు లోకవ్యవహారార్థమై నామకరణము చేయ వలయును. పేరుపెట్టునపుడు ముఖ్యముగా అక్షరములయొక్క పొందికను, అక్షరసముదాయము వలన నేర్పడు శుభా, శుభత్వమును బాగుగా పరిశీలనచేసి వ్యావహారిక నామము నిర్ణ

యుంచవలయును. పేరునందుగల అక్షరసముదాయముయొక్క గుణ విశేషములనుబట్టి యాతని గుణ, శీలములు, యోగా రోగములు, వృద్ధిక్షయములు కలుగుచుండునని పెద్దలచే చెప్పబడుచున్నది. ముందు అకారాది క్షకారాంతమువరకు గల అక్షరములను మూడుభాగములుగా విభజింపబడినవి. ఇందు 1. అఘోషములు 2. ఘోషములు 3 అంతస్థములని చెప్పబడినది. ఇందులో క, ఖ, గ, ఘ; ఙ,–కవర్గము. చ, ఛ, జ, ఝ, ఞ,–చవర్గము; ట, ఠ, డ, ఢ, ణ–టవర్గము। త, థ, ధ, ధ, ,న–తవర్గము; ప, ఫ, బ, భ, మ–పవర్గమనియు వ్యవహరింపబడును.

ఇందు క,ఖ, చ,ఛ,ట, ఠ, త, థ, ప ఫ లును, శ, ష, స లును అఘోషము లనబడును.

గ,ఘ,జ,జ,ఝ,ఞ,డ,ఢ,ణ,ద,ధ,న,బ,భ,మ, అనునవి "హ" కారమును ఘోషములనబడును.

రై, రు, య,ర, ల, వ లను అంతస్థములని పిలవబడును. నామకరణమునందు మొదట ఘోషద్వర్ణములును, మధ్యాక్షరము అంతస్థవర్ణము, అత్యమందు అఘోషములు, లేదా దీర్ఘ విసర్జనీయములు యుంచవలయునని ఆపస్తంబులచే చెప్పబడినది. ఇందుకు

శ్లో॥ వర్గేచవర్గే ప్రథమ ద్వితీయా
వఘోషవంతా శషసాఅఘోషాః।
అఘోషశిష్టం త్వహాఘోషవచ్చాన్త
స్థాశ్చయాద్యా అథనామదద్యాత్ ।

నామద్వయే ఘోషవదాదిమధ్యే న్త
స్థంతతో దీర్ఘవిసర్జనీయా।
ఆచార్యఏతాదృశ నామాచాహ
తద్వైదికంచాధన లౌకికార్హం॥

ఉదాహరణము : హైమవతి హైమ అనునవి ఘోష ద్వర్ణములోనివి, "వ" అంతస్స్వవర్ణము "తి" అఘోషము దీనికి దీర్ఘ విసర్జనము "తీ" అనబడును. అనగా "హైమవతీ" గాయత్రి అను నామమందు "గా" ఘోషద్వర్ణము, "య" అంతస్థము, "త్రి" అఘోషము దీర్ఘవిసర్జనముతో "గాయత్రీ" అనబడును. నారాయణశాస్త్రి ఇందు "ఘోషద్వర్ణము 'నారా య" అనునవి అంతస్థములు "ణ" ఘోషద్వర్ణము 'శాస్త్రి,' అఘోషములు అనగా చివరకు వచ్చునవి అఘోషములనియు, దీర్ఘవిసర్జనీయములనియు, చెప్పబడును. యీవిధముగా అక్షరసంజ్ఞనుగుర్తించి నామకరణము చేయుటచాలా శ్రేయోదాయకమయినదిగా చెప్పబడినది.

నామకరణమునందు ముందుగా మాసనామము తరువాత నక్షత్రనామము వ్రాసిన పిదప వ్యవహారనామ ముంచవలయునని చెప్పబడినది. శిశు వేమాసమునందు జన్మించెనో ఆ మాసము పేరే మాసనామమనియు, ఏ నక్షత్రమునందు జన్మించెనో ఆ నక్షత్రనామము-పిదప వ్యవహార నామము పైన వివరింపబడిన వర్గవిశేషములను పరిశీలించి తల్లిదండ్రులు శిశువునకు నామకరణము చేయవలెను. "మాతాపితారా

సంకల్ప్య," అనుటచేత శిశువుయొక్క పేరు తల్లిదండ్రులు పరస్పరము సంకల్పించి పెట్టవలయునని తాత్పర్యము-

మాసనామములు—

శ్లో॥ కృష్ణోనంతో చ్యుతశ్చక్రీ వైకుంఠోథ జనార్ధనః
ఉపేంద్రో యజ్ఞపురుషో వాసుదేవస్తథా హరిః
యోగీశః పుండరీకాక్షో మాసనా మాన్యను క్రమాత్
చైత్రాది ఫాల్గుణాంతం క్రమేణ విజ్ఞేయం॥

అని పురుషులకు చెప్పబడినది. స్త్రీ నామములుగూర్చి

శ్లో॥ మార్గశీర్షే చ వాగ్దేవీ పుష్యే పద్మావతీ తథా
శ్రీదేవి చాపి సావిత్రీ భూమిః కళ్యాణి కీతథా
సత్యభామా పుణ్యవతీరూపవతీందుమత్యపి
చంద్రావతీ చ లక్ష్మీశ్చ స్త్రీనామకరణేషుచ॥

సులభముగా తెలియుటకై యీక్రింద వివరముగా చెప్పబడినది-

| మాసము పేరు- | పురుషుడు- | స్త్రీ |
|---|---|---|
| చైత్రము- | కృష్ణుడు- | భూదేవి |
| వైశాఖము- | అనంతుడు- | కళ్యాణి |
| జ్యేష్ఠము- | అచ్యుత- | సత్యభామ |
| ఆషాడము- | చక్రి- | పుణ్యవతి |
| శ్రావణము- | వైకుంఠ- | రూపవతి |
| భాద్రపదము- | జనార్ధన- | ఇందుమతి |
| ఆశ్వీయుజము- | ఉపేంద్ర- | చంద్రావతి |

| | | |
|---|---|---|
| కార్తీకము- | యజ్ఞపురుష- | లక్ష్మి |
| మార్గశిరము- | వాసుదేవ- | వాగ్దేవి |
| పుష్యము- | హరి- | పద్మావతి |
| మాఘము- | యోగీశ- | శ్రీదేవి |
| ఫాల్గుణము- | పుండరీకాక్ష- | సావిత్రి |

ఆయా మాసములందు జన్మించిన స్త్రీ; పురుషులకు ఆయానామములు మాసనామములని చెప్పబడినవి.

నక్షత్రనామములు:-

శ్లో॥ రో, రే, మమ్ర జ్యేచిషువృద్ధిరా దాషా త్పేచ వాం త్యా
శ్చ్రివ శాశ్వయక్షు! శేశేషు నామోర్యాః కపర్స్వరోం
త్యస్వాహ్వార దీర్ఘుర్స విసర్గ ఇష్టః॥

శిశువే నక్షత్రమునందు జననమగునో ఆనక్షత్రమునకు చెప్పబడు గుప్తనామము నక్షత్రనామముగా చెప్పబడినది.

అశ్విని- ఆశ్వయుక్, ఆశ్వయుజః, భరణి- అపభరణః, కృత్తిక- కృత్తికః, రోహిణి- రౌహిణః, మృగశిర- మృగశీర్షః అరుద్ర- ఆర్ద్రకః, పునర్వసు- పునర్వసుః, పుష్యమి- తిష్యః, పుష్యమిః; ఆశ్లేష- ఆశ్లేషః, మఘ- మాఘః, పుబ్బ- పూర్వ ఫల్గుణః, ఉత్తర- ఉత్తరఫల్గుణః, హస్త- హస్తః, చిత్త-చైత్రః స్వాతి- స్వాతిః, విశాఖ- విశాఖః, అనూరాధ- అనూరాధః, జ్యేష్ఠ- జ్యేష్ఠః, మూల- మూలః, పూర్వాషాఢ- పూర్వాషాఢః, ఉత్తరాషాఢ- ఉత్తరాషాఢః, శ్రవణం- శ్రవణః,,

శ్రావణః; ధనిష్ఠ- శ్రవిష్ఠ, ధనిష్ఠః; శతభిషం- శతభిషమ్, శాతభిషజః; పూర్వాభాద్ర- పూర్వప్రోష్ఠపాదః, ఉత్తరాభాద్ర- ఉత్తరప్రోష్ఠ పాదః, రేవతి- రైవతః

ఈవిధముగా 27 నక్షత్రములకు గుప్త నామములు చెప్పబడినవి.

శ్లో॥ శర్మేతి బ్రాహ్మణస్యోక్తం వర్మేతి క్షత్రియస్యచ
గుప్తదాసాత్మకం నామ ప్రశస్తం వైశ్య శూద్రయోః॥

బ్రాహ్మణులకు నామాంతమందు "శర్మ" యనియు క్షత్రియులకు "వర్మ"యనియు, వైశ్యులకు "గుప్త"యనియు, శూద్రులకు "దాస" యనియు చేర్చుట శ్రేష్ఠమనియు చెప్పబడినది.

శ్లో॥ లిఖేత పాత్రార్పిత తండులేషు
సువర్ణ పుష్పాక్షత సంయుతేషు •
తజ్జన్మ మాసాధిప నామచక్షున్
నామాత ఊర్ధ్వం వ్యవహారనామా॥

పళ్ళెమందు బియ్యము పోసి. అందు బంగారము, పుష్పములు అక్షతలుయుంచి వరుసగా మాసనామము, నక్షత్ర నామము, వ్యవహారనామము వ్రాయవలెను.

నామమునకు "సు శ్రీ" యను మంగళశబ్దముచేర్చి వ్రాయవలెను. వ్యవహారనామము వ్రాయుటకు ముందుగా ఆ పేరు శిశువుయొక్క చెవిలో చెప్పి ఆతరువాత బియ్యమందు వ్రాయవలెను. మాస, నక్షత్ర వ్యవహార నామములు వ్రాసి

తేజోసిద్ధికై వానికి పూజచేసి ఆపూజాక్షతలు తల్లిదండ్రులు తీసికొని శిశువుయొక్క శిరస్సునందుంచుచు మాసనామ్నా ..........ధృత్వా దీర్ఘాయుష్మాన్ భవ! శతాయుష్మాన్ భవ! నక్షత్రనామ్నా......నామధృత్వా దీర్ఘాయుష్మాన్ భవ వ్యవహారనామ్నా ......నామధృత్వా దీర్ఘాయుష్మాన్ భవ! శతాయుష్మాన్ భవ! అనిచెప్పుచూ అక్షతలుంచవలెను. పురోహితులు, బ్రాహ్మణులు "వర్ధస్వ," అని ఆశీర్వాదము చెప్పవలెను. ఆతెరువాత "అంగాదంగా," "అశ్మాభవ" అనుమంత్రములుచెప్పుచూ శిశువు శిరస్సు స్పృశించవలెను. తరువాత శిశువు కుడిచెవిలో "అగ్నిరాయుష్మాన్" అనుమంత్రము చెప్పవలెను. "ఘృతంనిష్పిబత్వా" అనుమంత్రము చెప్పుచూ పాలను శిశువునకు సువర్ణముద్రికతో పానము చేయించవలెను.

ఆడపిల్లలకు బేసియక్షరములు, మగపిల్లలకు సరి అక్షరములతో కూర్చిన పేరులుంచవచ్చునని చెప్పబడినది. "యథావైషాం పూర్వపురుషాణాం నామానిన్యు:" అనగా తమదండ్రులు, తాతలాదిగాగల పూర్వుల నామములుంచుట ప్రశస్తమని బోధాయనుడు చెప్పియుండెను.

శ్లో॥ అన్నప్రాశన చౌలోపనయన స్నాతకర్మసు
కంకణంతు వటో శేకం కర్మాంతే తద్విసర్జయేత్॥

అన్నప్రాశన' చౌలము, ఉపనయనము, స్నాతకము వీనియందు వటువునకుమాత్రమే కంకణముకట్టి కర్మాంతమందు కంకణము విసర్జింపవలెను.

శ్లో॥ గర్భాదానేషు పుంసువనె సీమంతే చవివాహకే
శతాభిషేకే దంపత్యోర్విధీయే తేతుకంకణే॥

గర్భాదానము, పుంసువనము, సీమంతము, వివాహము, శతాభిషేకాదులయందు దంపతులుభయులకు కంకణము కట్టవలయునని చెప్పబడినది.

## 6. అన్న ప్రాశనమ్

శ్లో॥ షష్ఠేమాసే బ్రాహ్మణాన్భోజయిత్వా
విప్రైస్త్రిస్త్రై రాశిషో వాచయిత్వా
పాత్రేమధ్వాజ్యాన్నదద్యాతి యుక్తం
చాంతే మంత్రాణాం సకృత్ప్రాశయేత్తు॥

శిశువునకు 6వమాసమునందు అన్నప్రాశన చేయవలెను. అభ్యుదయిక శ్రాద్ధము, కర్మణః పుణ్యాహవాచనముచేసిన పిమ్మట వెండిగిన్నెయందు తేనె, నెయ్యి, అన్నము, పెరుగు కలిపి "భూరపాంత్వోష ధీనాం" అనునాలుగు మంత్రములు చెప్పి చివర శిశువ్యవహార నామముకూడా చెప్పి ప్రాశన చేయించవలెను.

మంత్రములు:– (1) భూరపాంత్వోషధీనాం (2) భువోపాం త్వోషధీనాం (3) సువరపాంత్వోషధీనాం (4) భూర్భువస్సువర పాంత్వోషధీనాం అనునవి. నాలుగు మంత్రములు చెప్పి ఒక్కమారే ప్రాశనము చేయించవలెను.

శ్లో॥ దేవతాపుర తస్తస్యదాతుకుత్సంగ గస్యచ
అలంకృతస్య భూషాభిరన్న పాత్రేచ వాంచితే
మధ్వాజ్య కనకోపేతే ప్రాశయేత్పాయసం శుభమ్॥

గృహదేవతా సాన్నిధ్యమునందు అలంకరింపబడిన శిశువును తండ్రి కుడితొడపై కూర్చుండబెట్టుకొని బంగారుపాత్రి యందుంచిన పాయసమును శిశువుకు భక్షింపచేయవలెను.

శ్లో॥ బ్రాహ్మణా న్భోజయేదంతే వాచయే దాశిషస్తదా
బ్రాహ్మణాన్భోజ యిత్వేతి యత్రయత్ర విశిష్యతే
తత్రతత్రా భ్యుదశ్రాద్ధ మిత్యేవ మవగమ్యతే
ఆశిషో వాచయిత్వేతి పుణ్యాహ కర్మణస్మృతం॥

ముందు అభ్యుదయకము, తర్వాత కర్మణః పుణ్యాహ వాచనము చెప్పుచుండవలెను. ఇచట "బ్రాహ్మణాన్భోజయిత్వా" అని చెప్పుటచేత నాభ్యుదయకమనియు, "ఆశిషో వాచయిత్వా" అని చెప్పినప్పుడు కర్మణః పుణ్యాహవాచనమనియు, ఇవి సంకేతములనియు తెలసికొనవలెను.

శ్లో॥ సీమంతోన్నయనే కర్మణ్యా న్నప్రాశన చౌలయోః
ఉపాయనే చగోదానేచా దావేవవిశేషతః॥

సీమంతము, అన్నప్రాశనము, చౌలము, ఉపనయనము, గోదానము; వీనియందు ముందుగా అభ్యుదయకము, కర్మణి పుణ్యాహవాచనము చేయవలెను.

మగపిల్లలకు 6, 8, 10 మాసములందు, ఆడపిల్లలకు 5, 7, 9 మాసములందు అన్నప్రాశనము చేయుట శ్రేయస్కరమనియు, ఇది వేదవిహిత సంస్కారమనియు చెప్పబడినది.

## 7. చౌలము

శ్లో॥ వర్షే తృతీయేసతి చౌలకర్మ
కుర్వీతవిప్రానిహ భోజయిత్వా।
తైర్వాచయిత్వాశిషమూర్ధమగ్ని
మిద్ధ్వాది పాత్రాసర ప్రయోగే॥
శీతోష్ణ మంభశ్శలలీః కుశాంశ్చ
గ్లప్సాంత్సపుంజీలశ కృద్యవాంశ్చ।
ఆసాదయేచ్చాథ యదర్షిసంఖ్యా
శిఖాశ్చ కార్యాః కులధర్మతో వా।
ఏతాశ్శిఖావాపి శిఖే శిరోరుహాః
న్నివాపయేత్కర్మణి చోపనయనే॥

మూడవ సంవత్సరమునందు చౌలము చేయవలెను. నాందీశ్రాద్ధమైన పిమ్మట ఆశీర్వాదముపొంది అగ్నీంధనాది పాత్ర ప్రయోగసమయమున, శీతోదకము, ఉష్ణోదకము-ఏది పందిముళ్ళు; కుశలు గ్లప్సము, దర్భపుంజీలను, శకృత్తును, యవలను ఆసాదింపవలెను. ప్రవరయందెందరుఋషులున్నారో అన్ని శిఖలుంచవలెను. వేదా వంశాచారము ననుసరించి శిఖలుంచవలెను. ఉపనయనమందీ శిఖలనే వపనము చేయవలయును. చౌలకర్మ యందు అంకురారోపణ చేయవలెను. "చౌల కర్మాంగత్వేనాంకురారోపణాఖ్యం కర్మ విధీయతే,"- అనియున్నది.

బాలురకు మూడవ సంవత్సరమందుగాని, ఐదవ సంవత్సరమునగాని చౌలసంస్కారము చేయవలెను. బాలుని తల్లి

గర్భవతిగాయుండగా చౌలసంస్కారము చేయరాదు. ఉత్తరాయణమందు చేయవలెను. ఇది ఉపనయనమునకు ముందుగా చేయు ఆయుష్కర్మ. ఇది వేదవిహితమయిన సంస్కారము.

## 8 ఉపనయనము

శ్లో॥ గర్భాష్టమేష్వితి ప్రోక్తమాచార్యైర్వత్సరేతు
జన్మతః పంచమే షష్ఠే సప్తమే వోపనయనం
కర్తవ్యం బ్రాహ్మణస్యేతి సూత్రార్థస్సముదాహృతః
రాజ్ఞాస్తు నవమాదూర్ధ్వందశమాబ్దాత్పరం విశః ॥

జననము లగాయితు 5, 6, 7 సంవత్సరములలో బ్రాహ్మణ బాలురకుపనయనము చేయవలయునని చెప్పబడినది. అయితే "గర్భాష్టమేషు బ్రాహ్మణముపనయీత" అని ఆపస్తంభ గృహ్యసూత్రమందు చెప్పబడినది. గర్భమునందున్న మాసములనుకూడా కలుపుకొని ఎనిమిదవ సంవత్సరమునందు ఉపనయనము జేయవలయునని అభిప్రాయము. క్షత్రియులకు తొమ్మిది సంవత్సరములు దాటినతర్వాతను, వైశ్యులకు పదియవ సంవత్సరము దాటినతర్వాతను ఉపనయనమునకు ముఖ్యకాలమని చెప్పబడినది. ఇది ఆపస్తంబుల అభిప్రాయము.

శ్లో॥ ఆచార్యస్య మతం శ్రేష్ఠం తతో మనుమతం స్మృతం
బ్రహ్మవర్చసకామస్యకార్యం విప్రస్యపంచమే
రాజ్ఞోబలార్థి నష్షష్ఠే వైశ్యస్యేహార్థినోష్టమే
వటుః పటుతరప్రజ్ఞాశాలీచేద్బ్రహ్మవర్చసం॥

అవేక్ష్య పంచమే వర్షే షష్ఠేవా సప్తమేపివా
ఇతి గృహ్యాంతరం బ్రహ్మవర్చసం నవమేస్మృతం॥

అయితే ఆచార్య ఆపస్తంబులు చెప్పిన విధానమునకు కొంత భేదముతో మనుస్మృతియందు చెప్పబడినది. అదెట్లనగా వేదాధ్యయనము, వేదార్థవిజ్ఞానము, తేజస్సుకోరు బ్రాహ్మణునకు ఐదవ సంవత్సరమునందును, చతురంగబల సమన్వితుడై వర్ధిలగోరు క్షత్రియుడు ఆరవసంవత్సరమునందును, వాణిజ్యాభివృద్ధిగోరు వైశ్యునకు ఎనిమిదవ సంవత్సరమునందును ఉపనయనము చేయవలయునని చెప్పబడినది. మేధావంతుడగు బ్రాహ్మణుడు బ్రహ్మజ్ఞాన సంపన్నతను కోరకొని, ఐదవ సంవత్సరమునందుగాని, ఆరవ సంవత్సరమునందుగాని, ఏడవ సంవత్సరమునందుగాని, బ్రహ్మవర్చస్సుకోరువాడు తొమ్మిదవసంవత్సరమునందుగాని ఉపనయనము చేయవలయునని చెప్పబడినది.

శ్లో॥ కశ్యపేనాథ దశమాదూర్ధ్వం కామ్యంచ మధ్యమం
నీచంత్రయోదశాదూర్ధ్వం పతితూర్ధ్వంతుషోడశా
న ప్రాయశ్చిత్తమేతానత్పర్యతం తూర్ధ్వమేవహి
ఉద్దాలకోదిత ప్రాయశ్చిత్తం కృత్వోపనాయయేత్
ప్రాయశ్చిత్తమకృత్వైవ నకుర్యాదుపనాయనం॥

పదిసంవత్సరములు దాటినపిదప చేయబడుపనయనము కామ్యోపనయన మనబడును. ఇది మధ్యమము. పదమూడవ సంవత్సరము తరువాత ఉపనయనముచేయుట అధమాధమమనియు, పతితమనియు కశ్యపులు చెప్పినారు. పదునారుసంవత్స

రములలోపల ఉపనయనము చేసినయెడల అనుపనీత ప్రాయశ్చిత్తమక్కరలేదు. 16సంవత్సరములు దాటినపిదప ఉపనయనము చేయవలసివచ్చినచో అనుపనీత ప్రాయశ్చిత్తముచేసి ఉపనయనము చేయవలెను. అనుపనీత ప్రాయశ్చిత్తము ఉద్దాలకునిచే చెప్పబడినది. అనుపనీత ప్రాయశ్చిత్తము చేయకుండా 16 సంవత్సరములతర్వాత ఉపనయనము చేయరాదు.

శ్లో॥ ఉపనయనం వాఖ్యాస్యామో గర్భాష్టమేషు
బ్రాహ్మణ ముపనయీత గర్భైకాదశేషు
రాజన్యం గర్భద్వాదశేషు వైశ్యం॥

గర్భమందున్న మాసములతో కలుపుకొని 8వ సంవత్సరమునందు బ్రాహ్మణులకు, గర్భమాసములతో కలుపుకొని 11వ సంవత్సరమునందు క్షత్రియులకు, గర్భమాసములతో కలుపుకొని 12వ సంవత్సరమునందు వైశ్యులును ఉపనయనము చేయుట యుక్తమనియు చెప్పబడినది.

—:ఉపనయనయుక్త మాసములు:—

శ్లో॥ వసంతాద్యృతవోవర్ణన్ త్రయాణాం క్రమశ స్మృతాః
ముఖ్యా మాఘాదిమాః పంచచానంతా ఇతి కేచన॥

వసంతఋతువు బ్రాహ్మణులకు, గ్రీష్మఋతువు క్షత్రియులకు, శరదృతువు వైశ్యులకు ఉపనయనము చేయుటకు ప్రశస్తమయినకాలముగా చెప్పబడినది. అయితే మాఘాది పంచకము అనగా మాఘ, ఫాల్గుణ, చైత్ర, వైశాఖ, జ్యేష్ఠ మాసములు ప్రశస్తమని వాడుకగాయున్నది.

## -: ఉపనయన కర్తలు :-

శ్లో॥ పితా పితామహో భ్రాతా పితృవ్యాగోత్రిణోగురుః
మాతామహో మాతులోవా నన్యధాభాంధవాః క్రమాత్॥

ఉపనయనముచేయుటకు తండ్రి ముఖ్యుడు. తండ్రి లేనప్పుడు వరుసగా పితామహుడు (తండ్రితండ్రి), పెదతండ్రి, పినతండ్రి, అన్నలు, పినతాత, పెదతాతలు, సపిండులు, సగోత్రిలు, గురువు, మాతామహుడు, మేనమామ వీరుపనయన కర్తలని చెప్పబడినది.

## —: అనుపనీత ప్రాయశ్చిత్తము :—

శ్లో॥ పూర్వేద్యు రాచార్య ఉపాత్త శిష్యస్నాతస్సభార్య
స్సమలంకరిష్ణుః పుణ్యాహ నాందీముఖ కృత్స్వయం
హికృఛ్రిచ్ఛేత్రిభిశ్చాజ్య సువర్ణధాన్యైః॥

ఉపనయనము చేయుటకు చెప్పబడిన యుక్తవయస్సునందు ఉపనయనము చేయుట జరుగనిపక్షములో ముందుగా అనుపనీత ప్రాయశ్చిత్తముజరిపి ఆపిదప ఉపనయనము చేయవలసియున్నది. అదెట్లనిన ఉపనయనపూర్వదినమున ఉపనయనకర్త దంపతీయుతుడై వటువుతో కూడా అభ్యంగనస్నానమాచరించి, అలంకృతుడై పుణ్యాహవాచనము, నాందీశ్రార్థము చేసి స్వర్ణాజ్యధాన్య కృచ్ఛ్రత్రయముజర్గించి, పవిత్రుడై వటువుచేకూడా కృచ్ఛ్రత్రయము చేయించి, ఆపిదపగాయత్ర్యుపదేశము చేయవలయునని చెప్పబడినది.

పరిషత్ప్రాయశ్చిత్తము; స్వర్ణాజ్యధాన్య కృచ్ఛ్రత్రయముచేసి, ప్రాయశ్చిత్తము జరుపవలెను. ఆతరువాత "పాహిత్రియోదశ" హోమము చేయవలెను. వటుని సంస్కరించు నిమిత్తమును, తనకాచార్యత్వసిద్ధి కలుగుటకున్నూ ఈ "పాహి త్రయోదశ" హోమము చేయవలసియున్నది. ఇందుకు-

సూ॥ తైః కర్మభిర్మ్మను కుమారస్య పురస్తా
త్సంస్కారంకర్త్తు మస్మాకమాచార్యత్వ
యోగ్యతా సిద్యర్థంచ
పాహిత్రయోదశ హోమంకరిష్యే॥

అని చెప్పబడినది. స్థండిలోల్లేఖనము, చతుప్పాత్రప్రయోగముచేసి పిదప హోమము చేయవలెను.

పునరూర్జా, సహరయ్యా, భూరగ్నయె, భువోవాయవే, సువరాదిత్యాయ, భూర్భువస్సువః, పాహినోఅగ్నె, పాహినో విశ్వవేధసే, యజ్ఞంపాహి, సర్వంపాహి పాహినో, అగ్నిఏకయా, పునరూర్జా, సహరయ్యా," అను నవి పదమూడు మంత్రములు. ఈమంత్రములు పూర్తిగాచెప్పి హోమములు చేయవలయును.

శ్లో॥ అచ్ఛిన్నకౌపీన ధృతస్య తద్వటోః
కర్తవ్యముక్తం నవతంతుధారణం
పరంపరాప్రాప్త కులాధిదేవతా
సంస్థాపనం కార్యమథా పరేహ్న్యపి॥

నూతనకౌపీనము వటునిచే ధరింపజేసి పిదప నవతంతువును వేసి వంశాచారముగా వచ్చుచున్న కులదేవతలను స్థాపన చేసి పూజాదులుజరిగించి ఆమరుచటిదినమున ఉపనయనము చేయవలయును.

శ్లో॥ చౌలంకృతంనోయది తూక్తకాలం
చౌలంచ కృత్వోపనయేతనోచేత్
జాతాద్యనితాన్య ఖిలానియాని
క్రమేణ కార్యాణ్య ఖిలానితాని॥

యుక్తకాలమందు చౌలము చేయబడనిచో ముందుగా చౌలసంస్కారముచేసి ఉపనయనము చేయవలెను. అటులనే జాతకర్మాదులుకూడా యుక్తకాలమందు జరుగనిపక్షములో జాతకర్మాది సంస్కారములు ముందుగా జర్గించిన పిదప ఉపనయనము చేయవలయును.

జాతకర్మలగాయితు చౌలాంతమునరకూ జరుపవలసియున్న కర్మలు యుక్తకాలములో జరుపబడని కారణమువలన ఆకర్మలు ముందుగాజరిపి ఉపనయనము చేయవలసియున్నందున వానినాచరించుటకు పాహిత్రయోదశ హోమముచేసి జాతకర్మాదులు జరిగించినపిదప ఉపనయనము చేయవలయును. ఇందుకు —

శ్లో॥ పూర్వోక్త కర్మకరణే హ్యధికారసిద్ధ్యై
పాహిత్రియోదశ ఘృతాహుతి హోమమత్ర
కృత్వాప్యతీత జననాద్యఖిల క్రియాశ్చ
కృత్వోప నయనమిశంతి విధింవిధిజ్ఞాః।

## —: ఉపనయనము :—

శ్లో॥ పరేద్యురాచార్య వటూసుమంగళ
స్నాతౌచ భూత్వాసమలంకృతా తతః
కశే కుమారం హ్యుపవేశ్య దక్షిణే
హ్యాసీన ఇత్యుత్తరతస్స్వయం తతః॥

ఉపనయనమురోజున ఆచార్యుడు, వటువు: మంగళ స్నానముచేసి, పట్టువస్త్రాదులను, సువర్ణాద్యాభరణములను అలంకరించుకొనవలెను. ఆచార్యుడు తనకు దక్షిణభాగమున (కుడివైపు) వటువును కూర్చుండబెట్టుకొని సంకల్పము చేయవలెను.

శ్లో॥ ఇమంవటుం కాశ్యపమానిగోత్రిం
యజ్ఞేశ శర్మాణమిహోపనేష్యే
సంకల్ప్య చాలంకృత వేదికాయాం
మగ్ని ప్రతిష్ఠాపన మత్రికుర్యాత్॥

గోత్రిము, పేరు మొదలగునవిచెప్పి, సంకల్పముచేసి, అలంకరింపబడియున్న వేదికయందు అగ్నిప్రతిష్ఠాపన చేయవలెను.

శ్లో॥ బధ్వా కుమారస్యచ కంకణం
తత్కర్మాంగ తద్బ్రాహ్మణ భోజనంస్యాత్
త్రైర్భక్తవద్భిశ్శుచి మంత్రవద్భి
శ్చైవాశిషాం వాచసమాచరంతి॥

వటువునకు కంకణముకట్టి, కర్మాంగము అనగా యీకార్యక్రమములో యొకభాగమగు అభ్యుదయశ్రాద్ధము నందు భుజించియున్న పవిత్రులు, వేదవిదులునగు బ్రాహ్మణులచే ఆశీర్వాదము పొందవలయును.

శ్లో॥ యజ్ఞోపవీతం త్రివిధాచ యేద్వటుం
యజ్ఞోపవీతం ఖలుధారయే దధ
కేచిచ్ఛివస్వామి మతానుసారిణః
కుర్యుః పురస్తాచ్చ సమిన్నిధానతః॥

"యజ్ఞోపవీతం పరమం పవిత్రం" అనుమంత్రము వటువుచేచెప్పించి యజ్ఞోపవీతమును ధరింపచేయవలెను. సమిధాధానమునకుముందుగా యజ్ఞోపవీతధారణము శివస్వామి మతమునందు చెప్పబడినది.

శ్లో॥ భోజనాచమనే స్వాధ్యాయేచ యజ్ఞోపవీత్వభూత్
ఇత్యాచార్యః ప్రాహతస్మా ద్యజ్ఞోపవీతధారణం॥

"భోజన ఆచమనే స్వాధ్యాయేచ యజ్ఞోపవీతిస్యాత్" అని ఆపస్తంబ గృహ్యసూత్రమునందు చెప్పబడినది. అనగా భోజనమునకు ముందుగా యజ్ఞోపవీతము ధరించుట ప్రశస్తమని అభిప్రాయము.

శ్లో॥ అన్నాద్యశేషోచిత భోజ్యపూరితం
పాత్రంచ గాయత్ర్యభిమంత్రితాశనం
ఆపోశనేనాహుతి పంచకైర్యుతం

తంభోజయేచ్చోదర పూరణం యథా॥
తత్రాశిషో వాచయిత్వా కుమారం భోజయేదితి
మదాచార్యేణ చోక్తత్వాన్నమాత్రా సహభోజనం।

వంటచేయబడిన పదార్థములన్నియు, భోజనపాత్రి యందు నడ్డించినపిదప గాయత్రీమంత్రముచే నభిమంత్రించి ఆపోశనము చేసి పంచప్రాణాహుతులు పుచ్చుకొనినపిదప కడుపునిండ వటుడు భోజనము చేయవలెను. "ఆశిషో వాచయిత్వా కుమారం భోజయిత్వా" అని ఆపస్తంబులు చెప్పియున్నారు. కనుక ఇచట కుమారునితో తల్లి భుజించవలయునని చెప్పబడలేదు. అదియునుగాక ఆశ్వలాయనులుకూడా యీవిషయములో అనగా కుమారునితో తల్లి భుజింపవలయునని చెప్పలేదు "మాత్రాసహ కుమారం భోజయేత్," అని సూత్రమున్నది. యీసూత్రము నాధారముగా కొందరు వటువుతో తల్లి భుజింపవలయునని చెప్పట, చేయించుట జరుగుచున్నది. ఇవి ఆపస్తంబాశ్వలాయనమతమునకు విరుద్ధమైనది. అదియునుగాక "మాత్రాసహ కుమారం భోజయేత్," అను చోట 'మాత్రా' యనగా 'గాయత్రీమాత్రాసహ' అని భావమని అనగా వటువు పరిషేచనముచేసి భోజనము చేయవలయునని చెప్పటయే 'మాత్రాసహ కుమారం భోజయేత్' అనుదానికి తాత్పర్యమని శిష్టులగు పెద్దలు చెప్పుచున్నారు.

శ్లో॥ కుశాంబు కూర్చాజిన వస్త్రమేఖలా
దండాశ్మలచ్ఛేతి సకృత్ప్రిమోజయేత్॥

కుశలు, ఉదకము, కూర్చ, అజినము, వస్త్రము, మేఖల, దండము, అశ్మాది పాత్రలు ఒక్కమారే ప్రయోగించవలయునని తాత్పర్యము.

"ఆయుర్దాదేవ; ఇమమగ్న; ఆయుషే; అగ్నిష్టఆయుః అను మంత్రములను ఆచార్యుడు అనగా ఉపనయనకర్త చెప్పవలెను. యోగాది పదనోకండు మంత్రములందు ద్వితీయ, చతుర్థమంత్రములుగాక మిగిలినతొమ్మిది మంత్రములు చెప్పుచు 'హోమములు చేయించవలెనని ఆపస్తంబులు చెప్పినారు. 'ఇయందురుక్తాత్, మిత్రస్యచక్షుః, ఆగంత్రాసమగన్మహి, ఉదాయుషా," అనుమంత్రములు ఆచార్యుడు చెప్పుచూ వటునిచే చెప్పించుచూ, మేఖలాదులను ధరింపచేయవలయునని చెప్పబడినది. ఇందుకు

శ్లో॥ స్యాత్సామిధేనీమిమమగ్న ఆయుషే
హ్యగ్నిష్ట ఆయుస్త్వ్రచముచ్చరేద్గురుః॥
పారిహావయేన్మాణవకంతువాచయన్
యోగాదిమంత్రాన్నినహావయేదితి
ఇయందురుక్తాదజినస్య మంత్రి
మాగంత్రా సమగన్నితి చాప్యుదాయుషా॥
సమంత్ర మేతాన్యపి మేఖలాదీ
న్యథోపునర్మాణవకంతు వాచయేత్॥

## —: సుముహూర్తము :—

అగ్నికి దగ్గరగాకూర్చుండి మంగళాష్టకములు, చూర్ణిక చదువుచుండగా సుముహూర్తమాసన్నముకాగానే వటుని

తోడయందు కూర్చుండబెట్టుకొని. నూతన వస్త్రమాచ్ఛాదన చేసుకొని, "సుప్రజాః ప్రజాయా" యను మంత్రము వటుని కుడిచెవిలో జపించవలెను-అనగా చెప్పవలెను. "సుప్రజా ఇతిదక్షిణే కర్ణేజపతి," అనునది సూత్రము. పిదప "బ్రహ్మచర్యమాగామితికుమారఆహ,' మరియు 'బ్రహ్మచర్యమాగాముపమానయస్వదేవేన సవిత్రా ప్రసూతః," అనుమంత్రము వటునిచే చెప్పించవలెను. ఆపిద' కోనామాసి," "కస్యబ్రహ్మచార్యసి,"అను ప్రశ్నపూర్వకమంత్రములు ఆచార్యుడుచెప్పి "నామాస్మి" "ప్రాణస్యబ్రహ్మచార్యస్మి," అను ప్రత్యుత్తర మంత్రములు వటువుచే చెప్పించవలెను. ఆతరువాత ఋగ్యజుస్సామాది వేదమంత్రములతో బ్రాహ్మణాశీర్వాదమును వటుడు పొందవలెను-ఇందుకు

శ్లో॥ అగ్నేస్సమీపే సతిమంగళాష్టకా
స్పఠంతి తచ్చూర్ణిక వాచనాత్పరం
పాత్రేముహూర్తేసతితూపవేశ్యచోప
స్థేవటుం కర్ణజపేచ్చ సుప్రజాః
తత్రాశిషో వాచన మాచరంతి
విప్రామహాంతో బహుమంత్రవంతః॥
ఋగ్భిర్యజుర్భిర్బహుభిః పవిత్రై
స్తైస్సామభిశ్చోత్తమ వేదవాక్యైః॥

అని చెప్పబడినది.

## -: గాయత్ర్యుపదేము :-

సూ॥ పురస్తాత్ప్రత్య జ్ఞాసీనః కుమారో
దక్షిణేనపాణినా గురోర్దక్షిణంపాదమన్వారభ్యాహ
సావిత్రీంభో అనుబ్రూహీతి॥

ఆచార్యున కభిముఖముగా వటుడుకూర్చుండి, కుడి చేతితో ఆచార్యుని కుడిపాదము పట్టుకొని "నాకు సావిత్రి మంత్రముపదేశింపుడు," అనిఅర్థించవలెను.

శ్లో॥ ఓంభూ స్తత్స వితుర్వ రేణ్యం
భువస్తు భర్గశ్చ సువర్ధియేయః
తతస్తు భూస్తత్స వితుస్సభర్గో
భువర్ధియో యస్సువరిత్యృగుక్తా॥
గురోవరంతే ప్రదదామిచోక్త్వా.
వరం కుమారో గురవేప్రదద్యాత్॥
తతోగురుస్సప్త దశైవ చాసూ
నాయమ్యగృహ్ణాతి వరంహిమంత్రాత్
శ్రౌతేతుదేవస్యతు మంత్రితస్తు
గృహ్ణంతి తస్మాత్సవరోత్ర గాహ్యాత్॥

గాయత్రీ మంత్రమును ఆచార్యుడు శిష్యునకీ విధముగా యుపదేశింప వలయును. ఆచార్యుడనగా ఉపనయనకర్త. శిష్యుడనగా వటువని తాత్పర్యము-

(మంత్రము) ఓంభూఃతత్సవితుర్వరేణ్యం। ఓం భువః భర్గోదేవస్యధీమహి।ఓంసువఃధియోయోనఃప్రచోదయాత్॥

ఓంభూః తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్యధీమహి। ఓం భువః ధియోయోనః ప్రచోదయాత్। ఓగుంసువః తత్సవితుర్వరేణ్యంభర్గోదేవస్యధీమహి। ధీయోయోనః ప్రచోదయాత్॥ అని ఆచార్యుడు వటువునకు గాయత్ర్యుపదేశము చేయవలయును. తరువాత వటుడు గురువునకు నమస్కరించి "గురో వరం తేదదామి," అనిఅడుగవలెను. ఆచార్యుడు పదినేడుమార్లు ప్రాణాయామముచేసి "దేవస్యత్వా", అను మంత్రముచెప్పి వరమును గ్రహింపవలెను. శ్రౌతమునందు వరగ్రహణము మంత్రవతుగాజరుగుచున్నది. ఉపనయనముశ్రౌతసంస్కారము యగుటవలన యిచటకూడా మంత్రవతుగానే వరగ్రహణము విధింపబడుచున్నది. ఇచట వరమునకు గోవుసంకేతము.

## —: అగ్నికార్యము :—

"అగ్నయే సమిధం," అను 12మంత్రములచేతను, మంత్రమునకొక్కక్క సమిధచేతను 12హోమములుచేయవలెను. తరువాత ఆఅగ్నియందలి భస్మముతీసుకొని, శిరస్సు, ముఖము, వక్షము, భుజములమీదనుధారణ చేసుకొనవలెను. "భస్మనాశిరోలలాట వక్షస్కంధేషుతిలకానికుర్యాత్,"- ఆపిదప ఆచార్యుడు వటువునుద్దేశించి "బ్రహ్మచార్యసి," అను మంత్రముతో ఆజ్ఞచేయవలెను. అనగా ఓ। కుమారా। నీవు బ్రహ్మచర్యాశ్రమము నిర్వర్తింపుము, వేద విద్యాభ్యాసము, గురుసేవ, సత్కార్మాచరణము, కలగియుండుము. విద్యుక్తమైన ధర్మమును, నేను చెప్పకపోయిననూ నీవు ఆచరింపుము. మాధూకరముచేసికొని జీవింపుము. అని

ఇత్యాది హితవచనములు ఆచార్యుడు మంత్రపూర్వకముగా చెప్పుట అందుకు వటుడు "బాఢం," అనగా చిత్తము అని అంగీకరించుట యను మంత్రములు చెప్పించవలెను. వటునిచే ముందుగా తల్లికి ఆపిదప వృద్ధులు, పెద్దలునగు వారికి నమస్కారము చేయించవలెను. తరువాత ఆచార్యుడు వటువునకైదైనా బిక్షాపాత్రినిచ్చి ముందుగా నీతల్లి నే భిక్షయాచింపుమని చెప్పవలెను.

సూ॥ అథస్మాఅరిక్తం పాత్రింప్రయచ్ఛన్నాహ.
మాతరమేవాగ్రెభిక్షస్వేతిభోధాయన గుహ్యాత్॥

ముందుగా మాతృభిక్ష కోరవలయునని బోధాయన గుహ్య సూత్రమునందు చెప్పబడినది.

సూర్యోపస్థానము చేయించవలెను. మాధ్యాహ్నిక సంధ్యావందన మక్కరలేదు. సంధ్యావందనము, భిక్షాటనము, అగ్నికార్యము, సాయం ప్రాతఃకాలములందు ప్రతీదినము చేయించవలెను. నూతనవటువు ఉపాకర్మవరకూ గాయత్రితో ప్రతిదినమున బ్రహ్మయజ్ఞము చేయవలెననియున్నది. ఇందుకు.

శ్లో॥ సంధ్యాంచభిక్షాటన మగ్నికార్యం
కుర్వీతకాలద్వయ మన్వహంహి
కర్తవ్యమాపాకరణాదుపైతై
ర్గాయత్రి యాబ్రహ్మముఖంచనిత్యం॥

## —: పాలాశకర్మ :—

పాలాశపూజ నాలుగవ దినమున చేయబడునది. దీనినే మేధాంజనమనియు వ్యవహరింతురు. గ్రామమునకు, తూర్పు ఉత్తరము, లేదా ఈశాన్యదిక్కులలో యుండిన మోదుగ చెట్టు వద్దకువెళ్ళి ప్రాక్సమాప్తిగాగాని ఉత్తర సమాప్తిగా గాని మూడు మంటపముల నాచెట్టుక్రింద నేర్పరచి ఆమంటపము లందు ప్రణవ, శ్రద్ధా, మేధా, దేవతల నావాహనచేసి "యశ్చంధసామృషభః" మొదలగు తొమ్మిది మంత్రములచే ప్రణవదేవతలను, "శ్రద్ధ యాగ్నిస్సమిద్యదే," అను సూక్తముతో శ్రద్ధాదేవతను "మేధా దేవి," అను నాలుగు మంత్రములచే మేధా దేవతను పూజించి మోదుగచెట్టుమీద పాతవస్త్రములను అనగా అంతవరకూ వాడబడిన వస్త్రములుంచి నూతనవస్త్రములను వటువునకిచ్చి పదునేడు మారులు ఆచార్యుడు ప్రాణాయామముచేసి "యస్యతే ప్రథమవాస్యం," అనుమంత్రము చెప్పుచూ మోదుగచెట్టునున్న వస్త్రములను గ్రహించవలెను. అయితే సామాన్యముగా చాలామంది మోదుగ కొమ్మనుతెచ్చి గృహమునందే అగ్నికుత్తరముగా నుంచి దానిక్రింద యీపాలాశ పూజచేయుట జరుగుచున్నది.

## —: అభ్యుదయ శ్రాద్ధము :—

శ్లో॥ బ్రాహ్మణానోభజయిత్వేతి యత్రియత్రోపదిశ్యతే
తత్రతత్రాభ్యుదయిక శ్రాద్ధమిత్యవగమ్యతే॥

"బ్రాహ్మణాన్భోజయిత్వా," అని ఎచటెచట చెప్ప బడునో అచ్చటచ్చట అభ్యుదయక శ్రాద్ధము చేయవలెనని అభిప్రాయము. దీనినే నాందీశ్రాద్ధమనియు, నాందీముఖమనియు, వ్యవహరింతురు.

శ్లో॥ సర్వకర్మకర్మభ్యః పూర్వేద్యుస్సద్యఏవవా
బ్రాహ్మణాన్భోజయేదష్టౌహిరణ్యేనాదనేనవా॥

సమస్త శుభకార్యములందు పూర్వదినమునందుగాని, తత్కాలమందుగాని, ఎనమండుగురు బ్రాహ్మణులకు భోజనముతోగాని, ధనముతోగాని, అభ్యుదయ శ్రాద్ధము చేయవలయును.

శ్లో॥ అనిష్ట్వాతు పిత్రాంశ్చాద్ధేదైవికం కర్మనాచరేత్
ఇతిస్మృతేస్తు కర్తవ్యం శ్రౌతస్మార్తాది కర్మసు॥

పితృదేవతలను పూజించకుండా దైవకర్మలుఆరంభించ కూడదని స్మృతులందు చెప్పబడియున్నది. శ్రౌతస్మార్తకర్మలందు ముందుగా నాందీశ్రాద్ధము చేసినపిదప విహితకర్మనాచరింపవలయును.

శ్లో॥ సీమంతాన్నప్రాశనోపాయనాఖ్య
చౌలాఖ్యేషు బ్రాహ్మణాన్భోజయిత్వా
ఇత్యుక్తత్వాత్తేషుకర్తవ్యమేవచ
వృద్ధిశ్రాద్ధంచాఖిలేష్వాహురేకే॥

అని చెప్పబడుటవలన సీమంతము, అన్నప్రాశనము, చౌలము, ఉపనయనము మొదలగుకార్యములందు "బ్రాహ్మ

ణాన్భోజయిత్వా” అనియుండుటవలన పైకర్మలయందు విధిగా నాందీశ్రాద్ధము చేయవలయునని చెప్పబడుచున్నది. సర్వశుభ కర్మములందు నాందీశ్రాద్ధము చేయవలయుననియు, కొందరి మతమైయున్నది. యీ విషయమై ఇంకనూ వివరముగా యిట్లున్నది.

శ్లో॥ సీమంతోన్నయనే కర్మణ్యన్నప్రాశనచౌలయోః
ఉపాయనేచ గోదానే చాదావేవవిశేషతః
బ్రాహ్మణాన్భోజయిత్వాథహః శిషోవాచయేదితి
వివాహేకన్యకాయాశ్చ వరస్యైవగృహేపిచ
నాందీశ్రాద్ధం హిపూర్వేద్యుః కర్తవ్యంస్మృతిశాసనాత్॥

సీమంతము, అన్నప్రాశన, చౌలము, ఉపనయనము, గోదానము, వీనియందు నాందీశ్రాద్ధముచేసి కర్మణః పుణ్యాహవాచనము చేయవలసియున్నది. వివాహమునకు పూర్వదినమునందు వధువు, వరుడు, తమతమ గృహములందు నాందీశ్రాద్ధము చేయవలయునని స్మృతులందు శాసింపబడియున్నది. నాందీ శ్రాద్ధమునందు ముందుగా మాతృశ్రాద్ధము, పితృశ్రాద్ధము, తర్వాత మాతామహ శ్రాద్ధము చేయవలయును ఇందుకు:-

శ్లో॥ మాతుశ్రాద్ధంతు పూర్వం స్యాత్పితౄణాంతదనంతరం
తతో మాతామహానాంతు వృద్ధౌశ్రాద్ధత్రయంస్మృతం॥

నాందీశ్రాద్ధమునందును. వివాహమునందును, ప్రపితామహపూర్వకముగా చెప్పవలెను. అన్యత్ర పితృపూర్వకము

గానే చెప్పవలెననియున్నది. ఉపచారములు, ప్రదక్షిణము నాందీముఖమునందుగలవు. నువ్వులకుబదులు అక్షతలు వాడవలెను. యిచట, నాందీశ్రాద్ధము శుభకర్మయందు చేయుచుండుటవలన అస్మచ్ఛబ్దము, నువ్వులు, రూపము, ధర్భలు, అపసవ్యము, స్వధా మొదలగునవి నాందీశ్రాద్ధమునందు వర్జింపవలయును. ఇందు మాతృపూర్వకముగానే చెప్పవలెను. ఇందుకు:-

శ్లో॥ ప్రదక్షిణంచోపచారా స్తిలార్థేతు యవాస్మృతాః
అస్మద్రూపంతిలాన్దర్భానపసవ్యం స్వధాపిచ
నాందీశ్రాద్ధే త్యజేద్విద్వాన్మాతృ పూర్వంతు సర్వదా॥

## —: జీవత్పితుర్నాందీ శ్రాద్ధేవిశేషః :—

శ్లో॥ అపిజీవత్పితా నాందీ శ్రాద్ధంకుర్యాచ్ఛుభాగమే
పితుశ్చప్రపితామహాద్యాదీ నుద్దిశ్యయధావిధి
యేభ్యఏవ పితాదద్యాత్తేభ్యోదద్యాత్స్వయంసుతః॥

అనిచెప్పబడుచున్నందున తండ్రి జీవించియుండినప్పుడు శుభకర్మలయందు తండ్రియొక్క ప్రపితామహాదుల నుద్దేసించి నాందీ శ్రాద్ధము జరుపవలెను. అనగా తండ్రి ఎవరినుద్దేశించిచేయునో తానుకూడా వారలనే యుద్దేశించి చేయవలశినది. అయితే తల్లిజీవించియుండిన యెడల మాతామహశ్రాద్ధమును మామూలుగా పితృశ్రాద్ధమును చేయవలయును గాని మాతృశ్రాద్ధము చేయకూడదు. ఒకవేళ తల్లి, మాతా

మహుడుకూడ జీవించియుండినచో పితృశ్రాద్ధము మాత్రమే చేసి, మాతృ, మాతామహ శ్రాద్ధమును మానివేయవలెను. ఉపనయనకర్త యగువాడు నాందీశ్రాద్ధము చేయునపుడు తాను సగోత్రుడైనా అన్యగోత్రుడైనా వటునియొక్క పిత్రాదుల నుద్దేశించి నాందీశ్రాద్ధము చేయవలయును. యీ విషయమై.

శ్లో॥ అసగోత్రోఽస్యగోత్రో వాయ ఆచార్యఉపాయ నే
సతూపనేయ పిత్రాదినుద్ధి శ్యాభ్యుదయంచరేత్ ॥

ఇచట వివాహవిషయమై వధువు విషయములోకూడా ఈ విధముగానే ఆచరింప వలయునని గృహ్యసూత్రకారులు, పురోహితులు, ప్రాచీనులగు పెద్దలు చెప్పుచున్నారు.

## నాందీశ్రాదమునందు బ్రాహ్మణసంఖ్య

శ్లో॥ ద్వౌద్వౌవైకైకస్య విప్రౌచవృద్ధి
శ్రాద్ధేమాతృశ్రాద్ధ ఏవంనియుంజ్యాత్
షణ్మాతౄణాం షట్పితౄణాంచమాతుః
మాత్రాదీనాంషట్చ విశ్వేచదేవాః॥

మాతృవర్గమునందొక్కొక్కరికి ఇద్దరుచొప్పున ఆరుగురున్ను పితృవర్గమునందొక్కొక్కరికి ఇద్దరుచొప్పున ఆరుగురున్నూ, మాతామహాది వర్గమునందారుగురు విశ్వేదేవులకు నల్గురును, మొత్తం ఇరువది ఇద్దరు (22) బ్రాహ్మణులను నాందీ శ్రాద్ధమునందు పూజింపవలెను. బ్రాహ్మణాభావమువల్లగాని, శక్తిలోపమువలనగాని, ఇబ్బంది ఏర్పడినయెడల మాతృ

వర్గమునందు ఇద్దరు, పితృవర్గమునందు ఇద్దరు, మాతామహ మునందుఇద్దరు, విశ్వేదేవాదులకు ఇద్దరుచొప్పున మొత్తము ఎనమండుగురు (8) బ్రాహ్మణులను తప్పనిసరిగా అర్చించవలయును. దీనిని గౌణపక్షమని వ్యవహరింతురు. ఇందుకు-

శ్లో॥ ద్వౌద్వౌవేకైకస్య వర్గస్యవిప్రా
వష్టౌసంఖ్యా గౌణపక్షోద్విజానాం॥

## —: నాందీశ్రాద్ధము :—

శ్లో॥ నాందీశ్రాద్ధ స్యోదితో ముఖ్యకాలః
ప్రాతస్సద్భిస్సంగవో గౌణకాలః
తస్మాదూర్ధ్వం నోపచారాదికుర్యా
త్తూష్ణీం విప్రాన్భోజయేద్వృద్ధికామః॥

అనియుండుటచేత నాందీశ్రాద్దము ప్రాతఃకాలమునందు చేయుట ముఖ్యపక్షమనియు, సంగవకాలమునందు చేయుట గౌణపక్షమనియు, చెప్పబడుచున్నది. సంగవకాలముకూడా దాటిన తరువాత నాందీశ్రాద్దము చేయవలసివచ్చిన యెడల ఉపచారాదులు వర్జించిమంత్ర రహితముగా బ్రాహ్మణ భోజనాదులు జర్గించవలయునని చెప్పబడినది. ఇచ్చట "తూష్ణీం" అనుశబ్దము వలన మంత్రరహితమని అన్వయించికొనవలయును. పిత్రాదుల నుద్దేశించి నాందీ శ్రాద్దముచేయగోరువాడు ప్రాతఃకాలముననే లేచి స్నానసంధ్యావందనాదులు పూర్తిచేసి గంధ, పుష్ప, భూషణాదుల నలంకరించుకొని

వైశ్వదేవము, పంచయజ్ఞములు, జరిగించి దేవపూజాదులు నిర్వర్తించిన పిదప ఇరువది ఇద్దరుగాని, ఎనమండుగురుగాని బ్రాహ్మణుల నేర్పాటుచేసికొని ఆబ్రాహ్మణులను తూర్పు ముఖముగా కూర్చుండబెట్టి, మాతృపూర్వకముగా గంధము, అక్షతలు, ధూపము, స్వచ్ఛోదకము, రేగుపండ్లను ఆసాదన చేసి ప్రదక్షిణముగా ప్రాక్సమాప్తిగాగాని, ఉత్తరసమాప్తిగా గాని, చేయవలయును. కర్త ఉత్తరాభిముఖుడై ఆవాహనా ద్యుపచారములతో బ్రాహ్మణపూజ పదార్థానుసారము గాను లేదా కాండానుసారముగా నైననూ చేయవలయును.

నేతితో కలపిన అన్నము, ఔపాసనాగ్నియందు "యస్మేమాతా", మొదలగు పదమూడు మంత్రములతో అగ్నౌకరణమును చేయవలయును. ఆతరువాత బ్రాహ్మణులకు భోజనము పెట్టవలెను. "ఉపాస్మైగాయత," మొదలుగా గల ఐదుమంత్రములను "అక్షన్నమీమదంత", అను ఋక్కును జపించి పెరుగు, రేగుపండ్లు, అక్షతలు, కలపిన అన్నముతో ముందుగా ప్రపితామహి తర్వాత పితామహి, ఆతర్వాతమాతకు, ఒక్కొక్కరికి రెండేసి చొప్పున అక్షతలు, ఉదకముతో; పిండప్రదానము చేయవలెను. ఈవిధముగానే పితృ, మాతామహ వర్గములందును, చేయవలయునని చెప్ప బడినది. ఈ నాందీ శ్రాద్ధమునందు షోడశోపచారములు (16) తో అర్చనచేయవలసి యున్నది.

## —: ఉపాకర్మ :—

శ్లో॥ అధ్యాయోపాకర్మకర్తవ్యయోగ్యౌ
ప్రావృణ్మాసౌ తౌ చదోషేణయుక్తౌ
చేచ్ఛ్రావణే మాసికుర్వంతిసంత
స్స్వాధ్యాయస్యాభావ భీత్యావటూనాం॥

అధ్యాయోపాకర్మ శ్రావణభాద్రపద మాసములందు ఆచరించవలసి యున్నది. కాని ఈ శ్రావణ, భాద్రపదమాసములు మూఢాదిదోషములు కలిగినయెడల వేదాధ్యయనము, అభావమగునని ఈ ఉపాకర్మ ఆషాఢమాసము నందు చేయబడుచున్నది.

శ్లో॥ సింహస్థేర్కే శ్రావణేమాసిముఖ్య
స్సర్వేషాంస్యాద్విష్ణుభే బహ్వృచానాం
అధ్వర్యూణాం పక్షతిస్స్యాత్పర్వణ్యే
వోక్తంస్యాద్ధస్తభే సామగానాం॥

సింహరాశియందు సూర్యుడు సంచరించుకాలము సింహసంక్రమణ మనబడును. అట్టిసింహసంక్రమణముతో గూడిన శ్రావణమాసము ఉపాకర్మకు యుక్తకాలమని చెప్పబడినది. అన్ని శాఖలవారును, సింహసంక్రమణయుక్త శ్రావణమాసమందు ఉపాకర్మచేసు కొనవచ్చును. ఆశ్రావణమాసమందు శ్రవణానక్షత్రమందు బహ్వృచులు, పాడ్యమితో కూడిన పూర్ణిమయందు యాజుష్కులు, హస్తానక్షత్రమునందు సామవేదులు, ఉపాకర్మచేసు కొనవచ్చునని చెప్పబడినది.

శ్లో॥ గౌణో భాద్రో నీచ ఆషాఢమాసః
పూర్వాభావే తూర్ధ్వమేవ ప్రశస్తం
నో చేత్తస్యోత్సర్జనాత్పూర్వకాలే
కర్తవ్యం వాగామి వర్షేపి వాస్యాత్॥

ఉపాకర్మ విషయములో భాద్రపద మాసము గౌణకాలము ఆషాఢమాసము అధమమయినది శ్రావణము శ్రేష్ఠమయినది. అయితే శ్రావణమాసము మూఢదోషముండిన భాద్రపదమాసమునందు చేయవచ్చును. శ్రావణ, భాద్రపదములు రెండును, మూఢదోష యుక్తములైన; ఆషాఢ మాసమునందైనా చేయవలసినది, ఆషాఢ, శ్రావణ, భాద్రపద మాసములు మూడును దోషయుక్తములయినయిచో ఉత్సర్జన పూర్వకాలమందుగాని• పైసంవత్సరమునందుగాని ఉపాకర్మ చేయవలెను. అనగా ఉపాకర్మచేసి వేదాధ్యయన మారంభించవలయును. అందుచేత వేదాధ్యయనమునకు భంగము కలుగకుండుటకు ఆషాఢమాసము దోషమే అయినా చేయవలసినదిగా పెద్దలు చెప్పియున్నారు. మరియు అనావృష్టిచే, దుర్భిక్ష మేర్పడినప్పుడు, అశౌచము, అనారోగ్యము, చంద్రగ్రహణము, కర్కాటక సంక్రమణము, అధిక మాసము, గురు, శుక్రమూఢములు, వచ్చినప్పుడు, దేశపాలకులు మరణించినప్పుడు, దేశారిష్టములగు ఆపదలతో రాష్ట్రము యున్నప్పుడు, ఉపాకర్మ, ఉత్సర్జనములు చేయకూడదు. ఉపాకర్మ నాలుగు విధములుగా ఉన్నది.

శ్లో॥ అధ్యాయ పారాయణ కాండకానాం
వ్రతస్యచోపాకరణానియాని॥

1 అధ్యాయోపాకర్మ 2 పారాయణోపాకర్మ 3 కాండోపాకర్మ 4 వ్రతోపాకర్మ అనునవి.

1. అధ్యాయోపాకర్మ:- వేదము శిష్యులకు చెప్పదలచినట్టి గురువు శ్రావణపౌర్ణమి రోజున శిష్యులతోగూడి నది లేదా తటాకమునందు స్నానముచేసి నిత్యకర్మలునిర్వర్తించిన పిదప ధర్భలపైకూర్చుండి విఘ్నేశ్వరపూజ,పుణ్యాహవాచనాదులు జర్పించి కాండర్షుల పూజచేసి, నూతనయజ్ఞోపవీతమును, మేఖలను ధరించి పవిత్రములను ధరించినపిదప, యజుర్వేదమునందలి "ఇషేత్వోర్జేత్వా", మొదలు నాలుగధ్యాయములు, గురువుచెప్పుచుండగా శిష్యులధ్యయనము చేయవలెను. శుక్లపక్షమునందు వేదములు, బహుళపక్షమందు వేదాంగములను అధ్యయనము చేయవలెను. దీనినే అధ్యాయోపాకర్మయందురు.

2. పారాయణోపాకర్మ:- బ్రహ్మయజ్ఞమునుగాని, నిత్యము వేదపారాయణమునుగాని చేయసంకల్పించి హోమాదులు నిర్వర్తించి వేదపారాయణోపాకర్మ యందురు.

3. కాండోపాకర్మ;- 1 ప్రాజాపత్యకాండము 2 సౌమ్యకాండము 3 ఆగ్నేయకాండము 4 వైశ్వదేవకాండమని యజుర్వేదమునందు నాలుగు కాండములు గలవు. ప్రతీకాండమునకు హోమముచేసి ఎచ్చటెచ్చట కాండశబ్దము తరచుగా

పారాయణచేయబడు చుండునో నదియే కాండోపాకర్మ యన బడును. కాండపరిమాణములు ఇప్పుడు తెలియుటలేదు.

4 వ్రతోపాకర్మ:- వ్రతదేవత, ఉపనిషత్త్రయము, బ్రహ్మ, స్వయంభువు, సదసస్పతి, అను ఈ దేవతాపంచకము; వ్రితోత్సర్జనములందును, హోమములందును, పూజింపదగినవి. ఈ దేవతలను ప్రిధానముగా సదసస్పతిని, స్విష్టకృత్థ్సానము, నందుపూజింపవలెను. దీనిని వ్రతోపాకర్మయందురు. యజుర్వేదమునందు నాలుగు కాండలుగలవు. కాండపతులగు నవఋషులకు షోడషోపచారములతో పూజించితర్పణములు చేయువలెను. ప్రజాపతిం కాండఋషింతర్పయామి! సోమంకాండఋషింతర్పయామి,అగ్నింకాండఋషింతర్పయామి విశ్వాన్ దేవాన్ కాండఋషింతర్పయామి। సాగ్హితీర్దేవతా ఉపనిషదస్తర్పయామి। యాజ్ఞికీర్దేవతా ఉపనిషదస్తర్పయామి। వారుణీర్దేవతా ఉపనిషదస్తర్పయామి। బ్రహ్మణగ్గ్స్వయంభువంతర్పయామి। ఈవిధముగా ఋషితర్పణములు చేయువలెను. ఉపాకర్మయందీ ఋషులు ముఖ్యులుగా చెప్పబడిరి.

నాలుగుపాకర్మలయందు చేయ బడు హోమాదులయందు ఈ ఋషులపేర్లుచెప్పి హోమములు చేయవలెను. "ప్రిజాపతయే కాండర్షయేస్వాహా"; ఇటులనే మిగిలినవికూడాచెప్పి చేయవలెను. ఉత్సర్జనములందుకూడా ఈ ఋషులే ముఖ్యులు ఉపాకర్మయందు వలెనే ఉత్సర్జనములందుకూడా చేయువలెను.

## 9. గోదానము.

శ్లో॥ గోదానశబ్దాదధునావగమ్యతే
తచ్మ్మశ్రుకర్మేతిహి చౌలవద్ధి
ఉదగ్గతే ర్కేఽసతి షోడశేబ్దే
సగ్లప్సపుంజీః శలల్యాడుక్తాః
హోమాత్పరం శ్మశ్రుచవాపయేచ్చ
కుర్యాన్మఖోత్కృంతన ముత్తమాంగం॥

గోదానమనుటవలన యిదిశ్మశ్రుకర్మ అని తోచును. గోదానమనగా యిచట, (మీసము, గెడ్డము) వపనము చేయించుటకుద్దేశించిన కర్మయని అభిప్రాయము. పురుషులకు యౌవ్వనారంభమునందు (గెడ్డము, మీసము) కలుగును. చౌలకర్మవలెనే యిప్పుడును వేదయుక్తమయిన కర్మనాచరించి వపనసంస్కారము చేయవలయునని తాత్పర్యమై యున్నది. సామాన్యముగా 16 వ సంవత్సరమునందు. ఈ గెడ్డము, మీసముఏర్పడునుగాన యీసంస్కారము 16వ సంవత్సరమునందు చేయవలయునని చెప్పబడినది.

### -: వేదవ్రతచతుష్టయము :-

వేదవ్రతములు నాలుగు చెప్పబడినవి. 1 ప్రాజాపత్య వ్రతము 2 సౌమ్యవ్రతము 3 ఆగ్నేయవ్రతము 4 వైశ్వదేవ వ్రతము అనునవి. యివినాలుగు వేదవిహితకర్మలుగా చెప్ప బడినవి.

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R. NARLA
D.P.L.
Acc. No.

## 10. ప్రాజాపత్యవ్రతము.

ఈ వ్రతమునందు తొమ్మండుగురు ఋషులకు పూజా తర్పణములు చేయవలెను "ప్రజాపతయే కాండర్షయే స్వాహా" అని ముందుగా హోమము చేయవలెను. పిదప "ప్రజాపతే నత్వదేతాన్", అను సూక్తము చెప్పి ఆరు ప్రధాన హోమములుచేసి" సాగ్ హితీభ్యో దేవతాభ్య ఉపనిష ద్భ్యస్స్వాహా, యాజ్ఞికీ దేవతాభ్య ఉపనిషద్భ్యస్స్వాహా, వారుణీభ్యో దేవతాభ్య ఉపనిషద్భ్యస్స్వాహా, "బ్రహ్మణేస్వయం భువేస్స్వాహా," అను ఉపహోమములును, సదసస్పతిమంత్రము చెప్పి సదసస్పతి హోమము చేయవలెను.

## 11. ఆగ్నేయవ్రతము

ఈ వ్రతమునందు అగ్నిముఖాహుత్యమందు "అగ్నయే కాండర్షయేస్వాహా,' అనిహోమముచేసి తరువాత జయాదులు చెప్పి స్విష్టకృద్ధోమానంతరము," అగ్నేవ్రతపతేకాండర్షిభ్యః ప్రాజాపత్యం వ్రతంచరిష్యామి. తచ్ఛకేయం తన్మే రాధ్యతాం। వాయోవ్రతపతే ఆదిత్యవ్రతపతే వ్రతానాంవ్రతపతే" అను మంత్రములుచెప్పి అగ్న్యాది దేవతాచతుష్ట యోపస్థానము చేయవలెను. ఆగ్నేయ వ్రతమునందు అగ్నిముఖాహుత్యంత మునందు" ఆగ్నేనయా" సూక్తముచెప్పి ఆరు ప్రధానహోమములు చేయవలెను.

## 12. వైశ్వదేవవ్రతము.

ఈ వ్రతమునందు "ఆనోవిశ్వేఆస్రాగమంతు," సూక్తము చెప్పి ప్రధానాహుతులు మాత్రము చేయవలెను. మిగిలినది ప్రాజాపత్య వ్రతమువలెనేచేసి ఉపస్థానమునందు" ఆగ్నేవ్రతపతే ఆగ్నేయవ్రతం చరిష్యామి, "అని ఆగ్నేయ వ్రతమునందును" అగ్నేవ్రతపతే వైశ్వదేవవ్రతం చరిష్యామి" అని వైశ్వదేవ వ్రతమందు చెప్పవలెను.

## 13. సౌమ్యవ్రతము.

ఈ వ్రతమునందు తొమ్మండుగురు ఋషులకు పూజ, తర్పణములుచేసి అగ్నింధనా, ద్యగ్నిముఖాహుత్యంత మందు "సోమాయకాండర్షయేస్వాహా, యని హోమము చేసి "సాంహితీర్హో" ద్యుపహోమములను సదసస్పతిహోమ ముచేసి ఉష్ణోదకమును, ఉపస్పర్శనముచేసి, "నమోవాచే" యను శాంతినిజపించి నేతితో తడిపిన నాలుగు మేడిసమిధ లను "పృధివీసమిత్, అంతరిక్షగ్‌సమిత్, ద్యౌస్సమిత్, ప్రాజాపత్యామేసమిదసి, అనునాలుగు మంత్రములు చెప్పుచు వటుడు లేచినిలబడి అగ్నియందుంచవలెను. యుంజతేకృష్ణః" అను పది మంత్రములుగాని, లేదా, "యుంజతే సవితా," యను రెండుమంత్రములనైనా వటునిచే చెప్పించి "ఆగ్నేయ వ్రతపతే కాండర్షిభ్యః సౌమ్యవ్రతంచరిష్యామి అని దేవతోప స్థానముచేసి "శంనోవాత", యను శాంత్యను వాకముచెప్పి సంమీలనముచేసి నూతన వస్త్రమును శిరస్సునకుచుట్టి సూర్యా

స్తమయమయినపిదప ఇంటికి రావలెను. బ్రాహ్మణులకు అన్నదానముచేయవలయునని భావము.

## —: వేదవ్రతోత్సర్జనము :—

వేదవ్రతములుచేసి ఆతరువాత ఉత్సర్జనములనుకూడా చేయవలెను. ఈ ఉత్సర్జనములందు "దూర్వాది," మంత్రము లచే సమిధలను అగ్నియందుంచవలెను. ఉత్సర్జనములందు వటునకు వపనసంస్కారము చేయించవలెను. వేదవ్రతము లందును కేశవపనముచెప్పబడినది. అయితే సౌమ్యవ్రతము నందు మాత్రమే కేశవపనము చేయవలయుననియు, ఇతర ములగు ప్రాజాపత్యాది వ్రతములందు కేశవపనము అవసరము లేదనియు కొన్ని మతములు చెప్పబడుచున్నవి ఇందుకు.

శ్లో॥ వటోశ్చ కేశవపనం వ్రతేషూర్జనేషు చ
వదంతి కేచిత్సౌమ్యాఖ్య వ్రతఏవేతరేషున॥

## 14. స్నాతకము

శ్లో॥ అధీతవేదస్తు గురోరనుజ్ఞయా
య ఆశ్రమం స్వీకురు తేతముద్దిశన్
జ్యోతిర్విరుక్తేహని శోభనేపివా
కార్యం సమావర్తనముత్తరాయణే॥

బ్రహ్మచర్యాశ్రమమునందు గురుకులము నందుండి వేదములు, వేదాంగముల నభ్యసించినపిదప గురువుయొక్క అనుజ్ఞనుపొంది గృహస్థాశ్రమమును స్వీకరింప కోరికగలగిన

వాడైన బ్రహ్మచారి స్నాతకవ్రతము నాచరింపవలెను. ఈ స్నాతకవ్రతము ఉత్తరాయణకాలమందు ఆచరింపవలసినది. పంచాంగశుద్ధిగలగిన శుభముహూర్తమునందు స్నాతకవ్రత మాచరింపవలెను.

శ్లో॥ బ్రహ్మచర్య వ్రతస్యానుష్ఠాన ధర్మాది సంశయే
కృచ్ఛ్రాదిభిఃకృతప్రాయశ్చిత్తో నాందీయముఖశ్చస్మ॥

బ్రహ్మచర్యము సక్రమముగా ఆచరించలేదను సంశయము ఏర్పడినప్పుడు ముందుగా ప్రాయశ్చిత్తముచేసుకొని కృచ్ఛ్రత్రయములతో ప్రాయశ్చిత్తము చేసికొని పిదప నాందీముఖము చేయవలెను. ప్రాయశ్చిత్తమునందు "మమ ఉపనయనాది సమావర్తన పర్యంతం మధ్యేశౌచస్నాన, సంధ్యావందన జపభిక్షాగ్నికార్య స్వాధ్యాయవ్రత మేఖలా దండాజినాదివాస్యాపసఛత్ర పాదుకమాల్యోద్వర్తనానులేపన శూద్రస్పర్శ ద్యూత, పతితసంభాషణ, గురుశుశ్రూషాదివ్రత లోపేనే తేషామపనోదక ప్రాయశ్చిత్తం పరిషదుపస్థాన పురస్సరం శక్యప్రత్యామ్నాయరూపేణాచరిష్యే॥ అని సంకల్పము చెప్పి పరిషత్తు, స్వర్ణాజ్యధాన్యాది కృచ్ఛ్రత్రయముచేసి ప్రాహిత్రియోదశ హోమముచేయవలెను. ప్రాహిత్రియోదశ హోమవివరములు గురించి

శ్లో॥ పునరూర్జాసహాద్యంతే మధ్యేపాహీతి పంచకం
వ్యాహృతీభిశ్చతుర్హుత్వా త్రయోదశ ఉదాహృతి॥

తాత్పర్యము, అనుపనీత ప్రాయశ్చిత్తమునందున్నదు[illegible] తిరిగివ్రాయలేదు.

V.R. NARLA MEMORIAL LIBRARY
D.P.R.J.
Acc. No.

సూ॥ ప్రాగుదయా ద్వ్రజంప్రవిశ్యాంత
ర్లోమ్నాచర్మణాద్వారమపిధాయాస్తే॥

స్నాతకవ్రత దినమునందు సూర్యోదయాత్పూర్వము గోశాలయందు ప్రవేశించి, సూర్యరశ్మి తనకు తగల కుండునటుల కృష్ణాజినము ద్వారమునందు లోమములు లోపలకుండునటుల యుంచవలెను.

సూ॥ మద్యందినేఽగ్నేరుపసమాధానాది
పాత్రప్రయోగకాలేతు।
సూత్రీవస్త్రిమణియుగ సమిత్స్రక్స్న
గంధాన్ప్రవక్తా శీతోష్ణాంబుక్షుర
కటయవచ్ఛత్రదండాంజనాని॥
ఆదర్శోపానహౌకుశ. శకృత్స్నాన
చూర్ణోదపాత్రే స్నానంయుంజ్యా
త్సకృదిహానరః కాషమౌదుంబరంచ॥

కటిసూత్రం (మొలకట్టుత్రాడు) నూతనవస్త్రము, పగడములదండ, మోదుగసమిధ, పూలదండ, మంచిగంధము కుండలములు, (ధర్భలతో చుట్టినవి), శీతోదకము, ఉష్ణోదకము, మంగలకత్తి, తుంగచాప, యవధాన్యము, గొడుగు, దండము, (కఱ్ఱ) కాటుక, అద్దము, చెప్పులజోడు, దర్భలు, ఎద్దుపేడ, నలుగుపిండి, మేడిపుల్ల, వీనిని ఆసాదించవలెను. వీనినన్నిటిని ఒక్కమారుగా ఆసాదించవలెను.

శ్లో॥ గోశాలాయాః పశ్చిమేభాగఏవ
హ్యాసీనో విప్రస్య తాం మేఖలాంచ
దద్యాత్తస్యై మాణవాయాంతకాలే
దండత్యాగః కార్యఏవాజినస్య॥

గోశాలయందు పశ్చిమభాగమున ఆసీనుడై మేఖలను బ్రహ్మచారికి ఇవ్వవలెను. పాలాశదండము, అజినమును కూడా విడువవలయును స్నాతకవతియునందు షట్పాత్ర ప్రయోగముచేసి హోమాంతమందు అగ్ని కుత్తరముగా చాప పరచుకొని కూర్చొనవలెను. "అథ ఉత్తరేణాగ్నింకట ఉపవిశ్య" తనుపరి "త్ర్యాయుషంజమదగ్నే" అను మంత్రము చేత మంగలికత్తిని అభిమంత్రించవలెను. "శివోనామాసేతి యజుషావ ప్తేప్రదాయ", శివోనామాసేతియను మంత్ర ముచ్చరించుచు మంగలి కత్తిని తండ్రికీయవలెను.

సూ॥ అపాగ్ంసగ్ం సర్జనాద్వాశ్లే కేశనిధానాత్సమానం॥

అనగా ఉపనయన సంస్కారమందువలెనే జుట్టు తీయవలెనని భావము.

సూ॥ ఉష్ణేనవాయ వితియజుషా ఉష్ణాశ్శీతాస్స్వపఆసీయ ఆప ఉంధంత్వితికుమారస్య శిరఉనత్తి॥

ఉష్ణేనవాయవితి మంత్రముచెప్పుచు వేడినీళ్లలో చన్నీళ్ళుకలపి "ఆపఉందంతు", అనుమంత్రముచెప్పుచు దర్భలతో ఆనీళ్ళుముంచి శిరస్సు తడుపవలెను.

"యేనావపత్సవితా', అను మంత్రముచెప్పుచు తూర్పుగా వపనము చేయవలెను. అనగా దర్భలు జుత్తుకలిపి కత్తిరించ వలెను.

సూ॥ తాన్ కేశాంచ్ఛ కృత్పిండే నిధాయ అప ఉపస్పృశ్య॥

ఈ విధముగా కత్తిరించిన కేశములు, ధర్భచిగురులు ఎద్దుపేడతో చేసియుంచిన జ్యోతి (పిమీద) యందుంచ వలెను. ఈ జ్యోతియందు ముందుధాన్యముఉంచి ఆపిదప కత్తిరించిన కేశములుంచవలెను. ఇందుకు

సూ॥ దక్షిణతో మాతా బ్రహ్మచారీ వాఅనడుహేశకృ త్పిండేయవన్నిధాయ।త స్మిన్ కేశాన్ను పయమ్య"

మొదట వపనము అయిన తరువాత తల్లి "యత్షు రేణ, అనుమంత్రము చెప్పవలెను. ఇందుకు సూ॥ యత్షురేణే తిప్రథమ వసంతంమాతా ఽను మంత్రయతే,"

తరువాత దక్షిణమువైపు కేశములను "యేనపూషా బృహస్పతే," అనుమంత్రము చేతను, పశ్చిమమువైపు కేశము లను, యేనభూయశ్చరా," అను మంత్రముచేతను, ఉత్తరము వైపు కేశములను "యేనపూషాబృహస్పతే", అను మంత్ర ముచేతను కత్తిరించి ఎప్పటికప్పుడు దల్లిదోసిటయందుండిన జ్యోతియందుంచుచుండవలెను.

"ఉప్త్వాయ కేశాన్ వరుణస్య", అను మంత్రముచేత కత్తికడుగవలెను.

సూ॥ జఘనార్థే వ్రజస్యోపవిశ్య విస్రస్య మేఖలాం బ్రహ్మచారిణే
 ప్రయచ్ఛతి,"

అనగా మొలకు కట్టుకొనిన మేఖలనువిప్పి సదక్షిణతో బ్రహ్మచారికి ఈయవలెను. ఇది సర్వత్రవాడుకగా జరుగుచున్నది. కొందరు, గోశాలలో ప్రవేశమైనవెంటనే, మేఖల పాలాశము, అజినములను త్యజించుచున్నారు.

సూ॥ ఏవం విహితాభిరేవాద్భి రాపోహిష్ఠేతి షడ్భిస్సకృత్
 స్నాపయిత్వా,"

"ఆపోహిష్ఠామయోభువః", అను మంత్రము మూడు మార్లుచెప్పి సకృతుగాస్నానము చేయించవలెను. తర్వాత హిరణ్య వర్ణా", యను మంత్రముతో మూడుమార్లు మొత్తం ఆరుసార్లు సకృతుస్నానము చేయించవలెను. ఇందుకు ఆపోహిష్ఠామయోభువ ఇతిత్రిసుభిః। హిరణ్యవర్ణా ఇతిత్రిసుభిః" అన్నాద్యాయవ్యూహధ్వం" అను మంత్రముచెప్పుచు మేడిపుల్ల చేత దంతధావనము చేయించవలెను.

సూ॥ సోమస్యతనూరసీతి యజుషాఅహతముత్తరువాసఃపరి
 ధాప్య"

"సోమస్యతనూరసీతి" అను మంత్రము చెప్పుచు నూతన వస్త్రమును నడుమునకు చుట్టవలయును.

"సార్వసురభిచందనం నమోగ్రహాయచేతి ప్రతిమంత్రం దేవతాభ్యోరక్షణాయదత్త్వా" మంచివాసనలతో కూడిన

మంచిగంధమును దేవతలకర్పించిన పిదప స్వయముగా తన శరీరమునలంకరించుకోవలెను. ఇందుకు

"అప్సరస్సుయోగంధోతి స్వయమనులిప్య"

సూ॥ మణిగ్ంసౌవర్ణగ్ంసో పధానగ్ంసూత్రప్రోతమి

యమోషధ ఇత్యుదకపాత్రేత్రిః ప్రదక్షిణంపరిప్లావ్య॥

అనగా పగడముల దండను ఉదకపాత్రయందుంచి "ఇయమోషధే", అను మంత్రము చెప్పుచు మూడుమార్లు ప్రదక్షిణముగా త్రిప్పవలెను. "అపాశోసేతికంఠే, బద్వా" అనగా "అపాశోఽస్యురో," అను మంత్రము చెప్పుచు కంఠమందు అలంకరించుకోవలెను. "సవ్యేపాణౌతూష్ణీం బద్నాతి" పూలదండను ఎడమచేతికి కట్టుకోవలెను.

సూ॥ అహతముత్తరం వాసో రేవతీస్త్వేతిసమానం, 'రేవతీస్త్వా'

అను మంత్రములచేత నూతవస్త్రము నడుముకు కట్టవలెను.

సూ॥ తస్యదశాయాం ప్రవర్త్యప్రబద్య దర్భ్యామాదాయా
జ్యేనాభ్యానయన్నాయుష్య మిత్యష్టాభిఃప్రతిమంభ
మష్టావాజ్యాహుతీర్హుత్వా",

దర్భలతో చుట్టిన కర్ణకుండమలను మొలకుచుట్టబడిన వస్త్రముయొక్క యంచుయందువైచి దర్భ్యయందుంచి నేతితో "ఆయుష్యం వర్చస్యనుం" అను 8 మంత్రములు చెప్పి హోమములు చేయవలెను. జయాదిబ్రహ్మవిసర్జనాంతమువరకు చెప్పి కర్ణకుండలములు తీసుకొని కుడిచెవునకు పెట్టవలెను.

సూ॥ అథశుభకేసర ఇతిస్రజశ్శిరసినిధాయ॥

పిదప "శుభకేసర", యను మంత్రముచెప్పుచు పూల దండను తలకు చుట్టవలెను.

సూ॥ యామాహార ఇతిభాషికంబద్వా॥

"యామాహార", యను మంత్రముచెప్పుచు నుదుట బాషికము కట్టవలెను. బాషికముకట్టుకొనుట కొన్ని ప్రాంతములందు బ్రాహ్మణులకు ఆచారములేదు. మిగిలిన వర్ణములకు బాషికము విధిగాకట్టుట జరుగుచున్నది.

సూ॥ యదాంజనమిత్యంజనేనేన చక్షుషీ ఆంక్తే॥

"యధాంజనత్రైకకుదంజాతగ్," అను మంత్రము చెప్పుచు కళ్లకు కాటుకపెట్టవలెను.

"ప్రతిష్ఠేస్థ ఇతియజుషోపానహేగృహ్ణాతి," ఈ మంత్రము చెప్పుచు కాళ్లకు చెప్పుల జోడుధరించవలెను.

సూ॥ ప్రజాపతేశ్శరణమసేతిఛత్రం".

"ప్రజాపతేశ్శరణమగుం," అను మంత్రముచెప్పుచు గొడుగు ధరించవలెను.

సూ॥ దేవస్యత్వేతి వైణవందండమాదాయ॥

"దేవస్యత్వా", అను మంత్రము చెప్పుచు వెదురు కర్రనుచేత ధరించవలెను.

సూ॥ దేవీష్షడుర్వీతి దిశముపస్థాయ॥

"దేవీష్షడుర్వీతి", అను మంత్రము చెప్పుచు తూర్పుగా గాని లేదా ఉత్తరముగాగాని ప్రయాణమై వెళ్లవలెను.

శ్లో॥ చంద్రందిద్వితీయేనచ భానిరాతినా
సంభాష్యగచ్ఛేత్సు మనోరథా(శ్రమం॥

'మహాస్మహి', అను మంత్రముచెప్పి చంద్రుని, నక్షత్రములను సేవించి స్నేహితునితో సంభాషించి తనకు యిష్టమయిన అశ్రమమును స్వీకరించ వలయునని తాత్పర్యము. అనగా యిచట ఉపనయము లగాయితు బ్రహ్మచర్యాశ్రమములోనుండి సకల విద్యలు నేర్చి గురుకులమునందుండి వేద, వేదాంగములను నభ్యసించి, వేదవ్రత చతుష్టయములు, తత్త్వతోత్సర్జములను పూర్తి చేసి, గురువనుజ్ఞతో గురుకులమునుండి నిజగృహమునకేతెంచి తల్లిదండ్రుల యానతితో బ్రహ్మచర్యాశ్రమమును త్యజించినపిదప గృహస్థాశ్రమముగాని, లేదా ఏదైనా ఇతర ఆశ్రమముగాని తనయిష్టానుసారముగా స్వీకరింపవచ్చును. అయితే సహజముగా గృహస్థాశ్రమము స్వీకరించుట జరుగుచుండును. ఈ విధముగా స్నాతక వ్రతమాచరించి తల్లిదండ్రులను, గురువులను, ఆత్మీయులను, బంధుమిత్రులనుద్దేశించి, వటువు ఇట్లు పలుకును, "నేను బ్రహ్మచర్యాశ్రమమును స్వీకరించి వేదవ్రతచతుష్టయముల నాచరించితిని, యిపుడు బ్రహ్మచర్యాశ్రమమును మీసమక్షమున పరిత్యజించితిని కనుక నేను కాశీయాత్రచేయ గోరుచున్నాను. కనుక నాకు అనుజ్ఞ యిప్పించవలసినదని;" కోరవలయును.

శ్లో॥ చరితం బ్రహ్మచర్యోఽహంకృతవ్రత చతుష్టయ
కాశీయాత్రాంగమిష్యామి అనుజ్ఞాం దేహి మే శుభాః॥

అని చెప్పి కాశీయాత్రార్థియై వెడలువరుని కన్యాదాత మార్గమధ్యమున నిలపి చందనము, నూతన వస్త్రము, తాంబూలాదులనొసగి, "ఓకుమారా! రూపయౌవన గుణశీల యగు నాకుమార్తెను నీకొసగి కన్యాదానము చేయవచ్చితిని. నాకోరిక మన్నించి కన్యాదానము గ్రహించి నా కుమార్తెను పాణిగ్రహణ మొనరించ నా గృహమునకు దయచేయుమని కోరవలయును. ఇందుకు—

శ్లో॥ సాలంకారాం మమసుతాం కన్యాందాస్యామి తే ద్విజ
పాణింగృహీత్వా సాగ్నిస్త్వంగచ్ఛ స్వాగచ్ఛమద్గృహం॥

గృహస్థాశ్రమము స్వీకరింపదలచిన వరుడు కన్యాదాత యొక్క కోరికను మన్నించి బంధుమిత్ర పరివారములతో కన్యాదాన పరిగ్రహణకొరకు కన్యాదాత గృహమునకు వెడల వలయునని చెప్పబడినది. అయితే స్నాతక వ్రతమునందు చంద్ర దర్శనము ప్రధానమని చెప్పబడుచున్నది. "సోమరాజన్," అనుమంత్రములనుబట్టి యిచట చంద్రదర్శనము ముఖ్యమ నియు, అందుచేత స్నాతక వ్రతము శుక్లపక్షమందే చేయుట ముఖ్యమనియు చెప్పబడుచున్నది. ఈ విషయమై.

శ్లో॥ స్నానక్రియాయామిహ చంద్రదర్శనం
ప్రధానమేవేత్య వగమ్యతేధునా

స్యాత్సోమరాజన్నితి మంత్రలింగత
స్నానంన కర్తవ్యము శుక్లపక్షకే॥

స్నాతక వ్రతమునందు అలంకార వస్తువుల నాసాదించుట, మంత్రయుక్తముగావానిని అలంకరించుకొనుట యను నది ముఖ్యముగా చెప్పబడినది. కొందరు వీనిని మంత్రవతుగా చేయుటేమి పూలహారము ధరించుట, కాటుక, పెట్టుకొనుట, చెప్పులజోడు తొడుగుకొనుట, ఇత్యాది విషయములకు మంత్రములేమిటి? ఇది మూర్ఖ సాంప్రదాయముకదా! అని హేళన చేయుచున్నారు. ఈ పై వివరింపబడిన అలంకార వస్తువులన్నియు భోగసంబంధములైనవి. ఇవి గృహస్థాశ్రమము నందు మాత్రమే పొందదగినవి. బ్రహ్మచర్యాశ్రమమునందు గురుకులమునందు భోగములననుభవింపరాదు. కేవలము, విద్యార్జనయే ఏకైకలక్ష్యముగా సుఖభోగములను దరికి రానీయకుండావర్తింప వలసియున్నది. కనుక ఆఆశ్రమము పరిత్యజించినపిదప రాగ, భోగమయమగు గృహస్థాశ్రమము నందు సర్వాలంకార శోభనము విధింపబడినది. కనుక ఆఅలంకారాదులను ధరించునపుడు ప్రథమతః వేదసంస్కారముతో సకల శుభములు నొనగూరవలయునని ఆయా దేవతలను స్తుతించి ఆయా అలంకారములను ధరించుట వేదసమ్మత మయినది. ఇదే హిందూమతమునందున్న ముఖ్యవిశేషము, ప్రాధాన్యము అగుచున్నది.

## 15. పాణిగ్రహణము

వధువుయొక్క పాణి (చేయి)ని వరుడు గ్రహించుట ఇది వివాహము, పాణిగ్రహణము అని వ్యవహరింపబడును. గృహస్థాశ్రమము ఈ సంస్కారముతో ఆరంభమగును.

సూ॥ గణపతిపూజాంకృత్వా। పుణ్యాహంవాచయిత్వా।
అనుహావమితిశాకునాది మంత్రాన్వాచయన్॥

గణపతిపూజ, పుణ్యాహవాచనముచేసి, "అనుహావం పరిహావం," అను మంత్రము చెప్పవలెను. శుభశకునములు కలగవలయునని ఈ మంత్రముయొక్క అభిప్రాయము.

సూ॥ వివాహాగారమేత్య పాదాప్రక్షాళ్య। ఆచమ్య। ఆచంద్రా
ర్కమనేక వైశేషిక సుఖానుభవ సిద్ధ్యర్థం పాణిగ్రహ
ణాఖ్యం కర్మకరిష్యే॥

వివాహమందిరమున ప్రవేశించి పాద ప్రక్షాళనము చేసుకొని ఆచమనము చేయవలెను, ఆచంద్రార్కముగా అనేకములగు వైశేషిక సుఖముల బొందుటకు వివాహమును చేసుకొనుచున్నానని వరుడు సంకల్పము చేయవలెను.

శ్లో॥ ఉష్ణీషకంచుక నవాంబరకజ్జలస్రగ
త్నాంగుళీయ మణికుండల భూషితస్సన్
ఆచార్యమిత్ర సహిత శ్శుభగేహమే
త్యసప్రాఙ్ముఖస్స ముపవిష్ట ఉదారపీఠే॥

నూతనవస్త్రములు, తలపాగ, కాటుక, పుష్పమాలిక, బంగారుటుంగరము, చెవులకు కర్ణాభరణములు, మొదలగు అలంకారములను ధరించి వరుడు, వేదవిదులగు బ్రాహ్మణుల తోడను, ఆప్తులగు బంధుమిత్రులతోడను వివాహమందిరమున ప్రవేశించి తూర్పుముఖముగా కూర్చుండవలెను. అప్పుడు పైన వివరించిన ప్రకారము సంకల్పము చేయవలయునని చెప్ప బడినది.

సూ॥ పాణిగ్రహణాం గత్వేన వరాన్ ప్రేషయిష్యే।
మదర్థంకన్యాం వృణీధ్వమితి చతురోబ్రాహ్మణా
నీచ్ఛ్రుతశీల విత్తసంపన్నాత్సమవేతా
న్కార్యకుశలా స్వరాన్ప్రహిణుయాత్॥
మదర్థం కన్యాం వృణీధ్వంచతురోవరాన్
ప్రేషయితి॥

వేదవిధులు, కార్య కుశలురునగు నల్గురు బ్రాహ్మణు లను పిలచి వారికి దక్షిణతాంబూలములనిచ్చి 'నా కొరకు వివాహయోగ్యమగు కన్యను చూచిరావలయునని' వరుడు కోరవలయునని అభిప్రాయము. యోగ్యమగు కన్యయనగా యోగ్యమగు బంధుమిత్రులుగలది, బుద్ధిసూక్ష్మముగలది గుణవంతురాలు, యోగ్యురాలు, శీలవతి, ఆరోగ్యవంతు రాలు, సాముద్రిక లక్షణములతో కూడియున్నది యగు కన్య యోగ్యమయినదియని చెప్పబడినది. అందుకు.

శ్లో॥ బంధుశీలకుల బుద్ధిలక్షణారోగ్య సంపదుపపన్న కన్యకా॥

వరునిచేకోరబడిన బ్రాహ్మణులు కన్యనిమిత్తమై కన్యాదాతవద్దకు వెళ్లుచు॥ తాన్స్రసుగ్మంతేతి," అను మంత్రములు చెప్పుచు కన్యాదాతతో వరునిగూర్చి చెప్పవలెను. ఇందుకు

సూ॥ తాన్స్రసుగ్మంతేతి ద్వాభ్యామభి మంత్రయేతి
తేకన్యాదాతారంగత్వా బ్రునతే॥

కన్యాదాత తనగృహదేవతా సాన్నిధ్యమందు ఇష్టదేవతా పూజ చేసికొని, సర్వశుభములుచేకూరి తనకుమార్తెకు దీర్ఘ మాంగల్యసిద్ధి చేకూరుటకు, మంగళగౌరీపూజ చేసికొని యుండును. అచటకు వరునిచే నియోగింపబడిన బ్రాహ్మణులు వరునియొక్క శ్రేష్టత్వము, కులసాంప్రదాయములు, ప్రపితామహాదివగ పర్యంతము వంశపరంపరలు చెప్పి అట్టియోగ్యుడగు వరునకు మీ కన్యను ఈయవలసినదని అడుగవలెను.

సూ॥ కన్యాప్రదః ప్రతిబ్రూయాత్॥

వరునిచే పంపబడిన బ్రాహ్మణులయొక్క విజాపనము నగా వరునియొక్క వంశపరంపరాగుణ విశేషములను విని తన కుమార్తెనావరునకిచ్చుటకు నిచ్ఛగించి తన పూర్వుల యొక్క, తనయొక్క, తనకుమార్తెయొక్కయు వంశపరంపర లనుచెప్పి, ఆబ్రాహ్మణులకు దక్షిణలనొసగి కన్యాదానము చేయునిమిత్తము వరుని చెంతకు రావలయును.

శ్లో॥ వేదశాస్త్ర సహితోక్త లక్షణోపేత విప్రవర ఉచ్యతే వర॥

వేదశాస్త్రములు నేర్చినవాడును, సమస్తవిద్యాధికుడును, పురుషలక్షణములుగలిగి యుండినవాడును, ఆరోగ్యవంతుడునైనభక్తుడునగు వరుడు యోగ్యుడని అభిప్రాయము.

సూ॥ కృతార్థావయమితి వరమావేదయేయుః॥

కన్యాదాతవద్దనుండి తిరిగివచ్చిన బ్రాహ్మణులు వరుని చెంతకువచ్చి, మేము వెళ్ళినకార్యము సఫలమయినది. యోగ్యమయినది, గుణశీలసంపన్నురాలు, శ్రేష్టమైన వంశపరంపర గలది,......పేరుగల కన్యను నీకొరకు సిద్ధపరచితిమని అభిప్రాయముగా చెప్పవలెను.

సూ॥ ధర్మప్రజా సంపత్యర్థగ్గ్ స్త్రియముద్వహే॥

శ్లో॥ ధర్మప్రజా సంపత్యర్థం స్త్రియముద్వహ ఇత్యపి సంకల్ప్య
చాసమానార్ష గోత్రిజాం శ్రోత్రియాత్కులాత్
దశపూరుష విఖ్యాతజాతాం కన్యాం మనోహరాం
అరోగిణీం భ్రాతృమతీం పిత్రాదత్తాం ప్రతిగ్రహేత్॥

అప్పుడు ధర్మార్థకామమోక్షాది చతుర్విధ పురుషార్థ సిద్ధికొరకు ప్రజలను వృద్ధిపరచుటకు (సంతానవృద్ధి) ఈ కన్యను వివాహము చేసుకొనుచున్నానని వరుడుసంకల్పము చేయవలెను ఉన్నతగోత్రమునందు జనియించినదియు, ఆరోగ్యవంతురాలు, సదాచారసంపన్నత కలదియు, విఖ్యాతమగు యశస్సుగలిగిన పితామహ ప్రపితామహాది పూర్వపురుషులు గలదియు అనగా పదితరములనుండియు ఏవిధమయిన అపకీర్తి, అనాచారము లేకుండిన ఉత్తమవంశ సంజాతయు, అన్నదమ్ములు కలిగియుం

డినదియు, తండ్రిచే నివ్వబడినదియునగు కన్యను వరుడు ప్రతి గ్రహించవలెను.

సూ॥ వివాహాంగత్వేన శ్రౌతస్మార్త నిత్యకర్మానుష్ఠానయోగ్యతాసిద్ధ్యర్థం। ద్వితీయయజ్ఞోపవీత ధారణంకరిష్యే॥

వరుడు నిత్యకర్మలాచరించుటకు, శ్రౌతస్మార్తకర్మల నాచరించుటకు రెండవ యజ్ఞోపవీతమును ధరించుచున్నాను, అని సంకల్పించవలెను. మొదటయజ్ఞోపవీతము ఉపనయనమందు ధరించుట జరుగును. వివాహమందు ద్వితీయ యజ్ఞోపవీతము ధరించుట జరుగును.

సూ॥ దాతాఆచమ్య। సాలంకృత కన్యాదానమహం కరిష్యే। మహాసంకల్పముచ్చార్య। వరమభ్యర్చ్య॥ మయా సహ దశపూర్వేషాం। దశాపరేషాం మద్వంశ్యానాం పితౄణాం నరకాదుత్తీర్యశాశ్వత బ్రహ్మలోక నివాస సిద్ధ్యర్థం। సాలంకృత కన్యాదాన మహంకరిష్యే॥ అనిసంకల్పము చెప్పవలెను.

కన్యాదాత ఆచమనంచేసి, మహాసంకల్పముచెప్పి తన వంశమునందు తనతోకలసి తనపూర్వులు అనగా తండ్రి, తాత ముత్తాత మొదలుగాగల పూర్వులు పదితరములవారును, తన నుండి తర్వాత పదితరములవారు అనగా తనకుమారులు, మనుమలు, మునిమనుమలు మొదలుగాగల తర్వాత తరముల వారును, నరకలోకాది బాధలులేనివారలై ఎల్లప్పుడు బ్రహ్మలోకమనబడు సత్యలోకమందు నివాసముపొందుటకొరకు ఈ

కన్యాదానము చేయుచున్నాను అని చెప్పవలెను. కన్యాదానముయొక్క మహాఫలము వేదధర్మములందీ విధముగా చెప్పబడినది. ఇచట వేదమతమునందు స్త్రీ ఎంత అపూర్వమయిన పూజనీయురాలుగా గౌరవింపబడినదో! హిందూసమాజమునందు స్త్రీకి ఎంత అత్యున్నతస్థానమున్నదో దీనిబట్టి ఊహించుట కష్టతరముకాదు.

శ్లో॥ కన్యాం కనకసంపన్నాం కనకాభరణైర్యుతాం
దాస్యామి విష్ణవేతుభ్యం బ్రహ్మలోకే జిగీషయా॥

శ్లో॥ కన్యేమమాగ్రతో భూయాః కన్యేమే దేవి పార్శ్వయోః
కన్యేమేసర్వతో భూయాస్త్వద్దానాన్మోక్షమాప్నుయాం॥
విశ్వంభర స్సర్వభూతా స్సాక్షిణ్య స్సర్వదేవతాః
ఇమాం కన్యాం ప్రదాస్యామి పితౄణాం తారణాయవై॥

శ్లో॥ కన్యాం సాలంకృతాం సాధ్వీం సుశీలాయ సుధీమతే
ప్రయతోఽహం ప్రయచ్ఛామి ధర్మకామార్థసిద్ధయే॥

నాపితృదేవతలు తరించునిమిత్తము, నాకుమార్తె(కన్య) శోభనాలంకారములతో కూడినది, మంచిశీలము గలది, బుద్ధిమంతురాలు, ధర్మగుణములతో కూడినదియగు ఈకన్యను సమస్తదేవతలు, సూర్యచంద్రాదులు, పంచభూతములు సాక్షిగా నీకు దానముచేయుచున్నాను -అని కన్యాదాతచెప్పినూ॥ పునః కన్యావరగోత్ర నామాన్యుక్త్వా॥
మరల వరునియొక్కయు, వధువుయొక్కయు గోత్రప్రవరలు చెప్పవలెను.

సూ॥ తుభ్యం ప్రజాసహత్వ కర్మభ్యః ప్రతిపాదయా మీతి సహిరణ్యాం కన్యాదాన ముదకపూర్వాం వరహస్తే దద్యాత్॥

సాలంకృత సహిరణ్యోదక కన్యామహాదానంతుభ్యమ హాంసం ప్రదదేన మమ॥

శ్లో॥ ప్రజా సహత్వ కర్మభ్యః ప్రతిపాదయా మీతి
సనువర్ణాక్షతిఫల పరిపూర్ణ కరాన్వితాం
కన్యా ముదకపూర్వాం తాందద్యాద్విష్ణు స్వరూపిణే॥

బంగారము, అక్షతలు, ఫలములు, వధువుదోసిటయుంచి వానితో సహితముగా కన్యదోసిట జలముపోయుచు, వరునిదోసిటయుంచవలెను. లక్ష్మీనారాయణ స్వరూపుడవగు నీకు ఈ కన్యనిచ్చుచున్నాను. ధర్మార్థకామమోక్షములను సాధించుకొనుచు ప్రజావృద్ధి(సంతానవృద్ధి)ని చేయునిమిత్తముగా ఈ కన్యను నీకు ఇచ్చుచున్నాను అని కన్యాదాతచెప్పి ఈ కన్యను వరునకు జలపూర్వకముగా దానమీయవలెను.

సూ॥ వరః దేవస్యత్వేతి కన్యాం ప్రతిగృహ్ణీయాత్॥

అప్పుడు వరుడు "దేవసత్వా సవితుః ప్రసవే!" అను మంత్రము చెప్పుచు కన్యను గ్రహించవలెను.

సూ॥ ధర్మార్థ కామేషుత్వయైషానాతి చరితవ్యా-

కన్యాదాత వరునుద్దేశించి "ధర్మార్థకామమోక్షములందు ఈమెను విడువరాదు" అని చెప్పవలెను.

సూ॥ నాతిచరామితి వరఃప్రత్యుక్త్వా॥

మీ ఆజ్ఞను అతిక్రమించను అనగా ధర్మార్థకామమోక్షములయందు ఈమెను విడువను అనిభావము. ఈవాక్యము వరుడు కన్యాదాతనుద్దేశించి చెప్పవలెను.

సూ॥ నాతిచరామి తతో వివాహ వేదికాయాం శ్రౌతస్మార్త నిత్యకర్మానుష్ఠానయోగ్యతా సిద్యర్థం గృహ్యాగ్ని ప్రతిష్ఠాపనం కరిష్యే। అగ్నిప్రతిష్ఠాప్య। ధ్యాత్వా అలంకృత్య।

వరుడు "నాతిచరామి." అనిచెప్పినపిదప వివాహము, నిత్యోపాసనము, పాకయజ్ఞములు, హవిర్యజ్ఞములు మొదలగు శ్రౌత, స్మార్త కర్మలనాచరించుటకు ఆధారభూతమగు గృహ్యాగ్నిని ప్రతిష్ఠాపనముచేసి, అగ్నిని ధ్యానముచేసి అలంకరించవలెను. అచటనుండి తిరిగి కళ్యాణవేదికవద్దకువచ్చి కన్యాదాతకు అభిముఖుడై కూర్చుండవలెను,

సూ॥ మయాక్రియమాణ కన్యాంగత్వేనవరం మధుపర్కేణ పూజయిష్యే॥

నాచేత చేయబడిన కన్యాదానము ఫలసిద్ధినొందుట కొరకు మధుపర్కముతో వరుని పూజచేయుచున్నాను. అని కన్యాదాత సంకల్పించవలెను.

సూ॥ రాష్ట్రభృదసీతి కూర్చ ఉపవిశతి ఆపః పాద్యాయితి దాతాప్రాహ॥

"రాష్ట్రభృదస్యా" అను మంత్రముచెప్పుచు దర్భపై వరుడు కూర్చొనవలెను, ఆపః పాద్యాం మంత్రము చెప్పుచు దాత వరునిపాదము కడుగవలెను. ముందుగా కుడిపాదమును ఆతరువాత ఎడమపాదమును కడగవలెను.

సూ॥ పూర్వం దక్షిణపాదం ప్రక్షాళ్య। తతో వామపాదం ప్రక్షాళయేత్॥

## —* మధుపర్కం *—

శ్లో॥ ప్రత్యేత స్రాఙ్ముఖ ఆసనాహాన్ పీఠోపవిష్టోవరోతిహృష్టః
విప్రైస్సు హృత్సుత కళత్ర సమన్వితేన స్రగ్వస్త్ర
గంధ మణిభూషణ భూషితేన।
భద్రాసనే సముపవిష్ట కుబేర దిగ్ద్రిగ్దాతాద్రి సమ
ర్పిత మహామధుపర్క పూజాం॥

మధుపర్కపూజయందు వరుడు తూర్పుముఖముగా కూర్చొనవలెను. బంధు, మిత్ర, పుత్ర, కళత్రాదులతో గూడి అలంకారశోభితుడైన కన్యాదాత ఉత్తరాభిముఖుడై వరునకు మధుపర్కమునీయవలెను. మధుపర్కము నిచ్చునప్పుడు వరుని అర్ఘ్యపాద్యాదులచే పూజించుట గలదు.

శ్లో॥ మధుపర్కో దధిమధు సర్పిర్వామధ్వసంభవే
వాసోభూషణగంధాది పారిబర్హం సమర్పయేత్॥

పెరుగు, తేనె కలపిన మధుపర్కమందురు. మధుపర్క పూజయందువస్త్రము, అలంకారము, గంధము, ఛత్రము మొదలగునవి వరునకీయవలెను.

సూ॥ తత్రైవయస్యాం శాలాయాం కన్యాఽఉపస్థితా గత్వా
మధుపర్కం ప్రతిగృహ్ణాతి॥

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARE...
DPRI
Acc No

## —* సుముహూర్తము *—

శ్లో॥ యావజ్జ్యోతిర్విదస్తల్లగ్నంవదేయు
స్తావత్కల్యాణాష్టకం చూర్ణికాంచ
లగ్నే ప్రాప్తేన్యోన్య మాలోకనీయం
వాస్యేశీర్షోశ్చర్కరాజీరకేస్తః

వేదవిదులు, మంగళాష్టకములు, చూర్ణిక చదువు చుండగా సుముహూర్తము సమీపించగానే వధూవరులుఒకరి నొకరుచూచుకొనుచు, జీలకర్ర బెల్లముకలపిన మంగళపదార్థ మును వధూవరులుఒకరి శిరస్సుపై నొకరు ఉంచుకొనవలెను.

సూ॥ వరఃస్వయం కన్యాందృష్ట్వా 'అభ్రాతృఘ్నీం,' ఇతితృతీ
యాంబుచంజపేత్॥

పిదపవరుడు వధువునుచూచి "అభ్రాతృఘ్నీం", అను మంత్రము జపించవలెను." అఘోరచక్షుః", అను మంత్రము చెప్పుచు వధూవరులు పరస్పరము ఒకరినొకరు చూచుకొన వలెను. పిదప వేదాశీర్వాదము పొందవలెను.

సూ॥ "అఘోరచక్షుః" ఇత్యనయాసమీక్షేత। వధ్వాదృష్ట్వా
స్వదృష్టిం నిపాతయతి"– అఘోరచక్షురపతిఘ్న్యేధీతి
మంత్రలింగాత్॥

సూ॥ అతవరోవధూశ్చధర్భేష్వాసీనౌ ధర్భాన్ ధారయ
మాణౌకృతప్రాణాయామౌ సంకల్పయేతే, "అవాభ్యాం
కర్మాణి, కర్తవ్యాని ప్రజాశ్శోచ్యోత్పాదయితవ్యా॥

ఆపిదప వధూవరులు ధర్భలయందాసీనులై ధర్భలను చేతనుంచుకొని ప్రాణాయామముచేసి మనము ప్రజలను పుట్టించవలెను. అనగా సంతానవంతులము కావలయును. వేదహితములగు కర్మలు చేయవలెను. అని సంకల్పముచేయవలెను.

సూ॥ అంగుష్టేనోప మధ్యమయాచాంగుళ్యాధర్భంసంగృహ్యోత్త రేణయజుషాతస్యాభృవోరంతరం సంమృజ్యప్రతీచీనం నిరస్యేత్॥

అంగుష్ఠానామికలు బొటనవ్రేలు, ఉంగరపువేలు) తో వరుడు ధర్భనుపట్టుకొని వధువుయొక్క కనుబొమ్మలుమధ్యను తుడిచి ఆదర్భను పశ్చిమముగా పడవేయవలెను. "ఉత్తరేణ" యజుషా" ఇదమహంయాత్వాయి" ఇత్యనేన॥

"ఇదమహంయాత్వాయి", అను మంత్రము చెప్పుచు ధర్భతో తుడవవలెను. "ధర్భంనిరస్యాప ఉపస్పృశేత్", అనుటవలన ధర్భనుపారవైచినపిదప ఉదకోపస్పర్శనము చేయవలెను.

సూ॥ ప్రాప్తేనిమిత్త ఉత్తరాంజపేత్॥

"జీవాగ్రుదంతీ", ఇతిమంత్రలింగానురూపె నిమిత్తే ప్రాప్తేమాత్రాభిః కన్యకయావా, అన్యోనవియోగచింతయా రోదనేకృతె ఇమామృచంజపేత్॥

వధువు, వధువుయొక్క తల్లిదండ్రులాది బంధుజనులు అన్యోన్యావియోగము కల్గుచున్నదని చింతింతురేని "జీవాగ్రుదంతీ", అను మంత్రము జపించవలెను.

సూ॥ యుగ్మాంత్సమవేతాన్మంత్రవత ఉత్తరయాద్భ్యః ప్రహి
ణుయాత్॥

వేదవిదులగు బ్రాహ్మణులను యుగచ్ఛిద్రాభిషేకము నిమిత్తము నియోగించవలెను

సూ॥ ఉత్తరేణయజుషాతస్యాశ్శిరసి దర్భేణ్వంనిధాయ। తస్మి
న్నుత్తరయాదక్షిణం యుగచ్ఛిద్రం ప్రతిష్ఠాప్యచ్ఛిద్రే
సువర్ణ. ముత్తరయాం తర్థాయోత్తరాభిః పంచభిస్నాప
యిత్వోత్తరయాఽహతేనవాససాఽఽచ్ఛాద్యోత్తర
యాయోక్త్రేణ సన్నహ్యతి॥

వధువుయొక్క శిరస్సునందు ధర్భేణ్వముంచి, నిగళాకృతి కలగిన అనగా గుండ్రముగా ధర్భలతో సిద్దపరచిన బహిర్యుగచ్ఛిద్రమును అర్యమ్ణోగ్నిం" అనుమంత్రము చెప్పుచు వధువు యొక్క శిరస్సునందుంచి అందు సువర్ణము. (బంగారము) నుంచి "హిరణ్యవర్ణాశ్శుచయః పావకాః," ప్రచక్రముర్హిత్వా ఇత్యాది ఐదుమంత్రములు చెప్పి స్నానము చేయుంచవలెను. కొందరు "పరిచక్రముర్హిత్వా" అనుమంత్రము చెప్పుటలేదు. ఆతరువాత "పరిత్వాగిర్వణోగిరః" అను మంత్రముచేత వధువుకు ఆహావస్త్ర (మధుపర్క) ములనుకట్టి ఆచమనము చేయించవలెను.

శ్లో॥ పూజాకార్యామంగళాయైచ ద్వైవ్వే
బద్వ్యాసూత్రం మంగళం భూషణాని
ఆశానానేతి హ్యృచాబధ్యయోక్త్రింతు
కుర్యాదత్రైవాక్షతారోపణంచ॥

తదుపరి మంగళగౌరిపూజచేయించి "మాంగల్యం తంతు నానేనామమజీవనహేతునా। కంఠేబధ్నామి మాంగల్యం జీవేమశరదశ్శతం", అని వరునిచే చెప్పించి వధువుయొక్క కంఠమునందు మంగళసూత్రములు కట్టించవలెను. తరువాత "ఆశాసాసౌమనసగ్," అను మంత్రముచెప్పుచు, యోక్త్ర మును కట్టవలెను. "ఆశాసాసౌమనసమ్", ఇత్యేతయాయో క్త్రేణసన్నహ్యతి" కొన్నిప్రాంతములందు యోక్త్రధారణా నంతరము మంగళసూత్రధారణ జరిపించుచున్నారు. ఇదిశిష్టా చారముగాదు.

ఆపిదప (తలంబ్రాలు) అక్షతారోపణము చేయించవ లెను. ఇందునిమిత్తమై వధూవరులకు వేరువేరు పళ్లెములలో బియ్యము, పాలు పోసియుంచవలెను. వరుడు తనవద్దనున్న క్షీర పాత్రనుండి రెండుమార్లు క్షీరములను వధుదోసిటజల్లి, రెండు మార్లు బియ్యముయుంచి అపిదప క్షీరములతో రెండుమార్లు అభికరించవలెను. తరువాత వరునియొక్క దోసిట ఆవిధముగానే ఇతరులెవరైనా బియ్యముంచి వధువు హస్తముపై వరునిహస్త ముంచి "కపిలాగ్ స్తారయంతి" అను మంత్రము చెప్పి ధారగా ఉదకముంచి పై వాక్యముపూర్తిగా చెప్పిన తరువాత ముందుగా వధువు వరునియొక్క శిరమునందు బియ్యముంచవలెను. పిదప వరుడు వధువుయొక్క శిరమునందుంచవలెను. ఈవిధ ముగా మూడు పర్యాయములు చేయవలెను.

సూ॥ హేమ్నాహరిద్రాక్షత పూగపుష్పయుగ్వస్త్రైర్గయో ర్బంధన మాచరంత్యథ॥

ఆతరువాత బ్రహ్మగ్రంధి కట్టవలెను. అనగా బంగారము, పసుపు అక్షతలు, పుష్పములు, వధూవరుల వస్త్రాగ్రములందు కట్టవలెను.

శ్లో॥ రక్షార్థం మంగళార్థంచకంకణందక్షిణేకరే
బధ్నీయాచ్చ వరస్యాదౌవధ్వావామకరేప్యథ॥

మంగళమగుటకొరకు, రక్షణముకొరకు హస్తమునకు కంకణధారణచేయవలెను. ముందుగా వరునకు ఆపిదప వధువునకు కంకణదారణ చేయింపవలెను.

సూ॥ అథైనాముత్తరయోదక్షిణే హస్తేగృహీఽత్వాగ్నిమభ్యానీయా పరేణాగ్నిముదగగ్రం కటమాస్తీర్యతస్మిన్నుపవిశత ఉత్తరోవరః॥

వరుడు వధువుయొక్క దక్షిణ (కుడి) హస్తమును తన కుడిహస్తముతో గ్రహించి "పూషాత్వేతోనయతు", అను మంత్రము చెప్పుచు అగ్నికి సమీపముగా కలసివెళ్లిఅగ్నికి పశ్చిమముగా కూర్చుండవలెను. "పూషాత్వేతోనయతు" ఇత్యైతయాఽగ్నిమభ్యా నీయాగ్న్యభిముఖమానయతి," అని సూత్రము వధూవరు లుభయులు ఆసనములపై ఇచట వరుడు తనకు దక్షిణముగా (కుడి) వధువును గూర్చుండబెట్టుకొనవలెను. పిదప వధువు నుస్పృశించుచు ప్రాణాయామముచేసి! అనవోఢయావధ్వాసహ వివాహప్రధానహోమం కరిష్యే అని సంకల్పముచేసి ఆజ్యభాగాంతమునందు 'సోమఃప్రథమః, సోమోదద ద్గంధర్వాయః, అను మంత్రములురెండుచెప్పి వధువును అభిమంత్రించవలెను. ఇందుకు

సూ॥ అగ్నేరుపసమాధానాజ్యభాగం తెైర్ధినామాదితాద్వా భ్యామభిమంత్రియేత॥

సూ॥ అథాస్యైదక్షిణేననీచా హస్తేనదక్షిణముత్తానంహస్తం గృహ్ణీయాత్॥

తరువాత వరుడు "గృహ్ణామితేసుప్రజాస్త్వాయ", మంత్రము చెప్పుచు, బోర్లింపబడియున్న వధువుయొక్క బొటనవ్రేలిని తనకుడిచేతితో గ్రహించవలెను. ఇచట పురుష సంతానముగోరు పురుషుడు బొటనవ్రేలిని గ్రహించవలెన నియు, స్త్రీసంతానముగోరు నాతడుమిగిలిన వ్రేళ్లలో నేదైనా ఉంగరపువ్రేలు గ్రహించవలెననియు(అంగుళీయకము)అందురు.

సూ॥ యదికామయెత స్త్రీ రేవ జనయెయమిత్యంగులీరెవ గృహ్ణీయాత్॥ యదికామయేత పుంసఏవ జనయేయ మిత్యంగుష్ఠమేవ".

తరువాత అగ్నికుత్తరభాగమందు ఉత్తరసమాప్తిగా గాని, తూర్పుసమాప్తిగాగాని, "ఏకమిషే" అను మంత్రములు చెప్పుచు వధువుకుడిపాదముతో సప్తపదములు త్రొక్కించ వలెను. ఇచట "సఖేద్వ్యాది మంత్రిములుకూడా చెప్పించవ లెను. ఈవిధముగానే వరునిచేకూడా చేయించవలెను.

సూ॥ అద్దైనాముత్తరేణాగ్నిం దక్షిణేన పదాప్రాచీముదీచీంవా దిశఃసుభి ప్రక్రిమయత్యే కమిషఇతి

సూ॥ ప్రాఘ్శోమాత్ర్వ దక్షిమగ్నింకృత్వా యథాస్థానముపవి శ్యాన్వారబ్ధాయాముత్తరా ఆహుతీర్జుహోతి, సోమా యజనివిదెస్వాహే త్యేతైః ప్రతిమంత్రిమ్॥

పిదప వధూవరులు అగ్నికి ప్రదక్షిణముచేసి కూర్చుండి "సోమయజనివిదేస్వాహా" అను పదునారు మంత్రములు చెప్పి హోమముచేసి అశ్మాదిపాత్రస్థాపనము చేయవలెను.

సూ॥ అథాస్యాఅంజలావుపస్తీర్య ద్విర్లాజానోప్యాభిఘార యతి॥ "తస్యాస్సోదర్యోలాజానావ పతీత్యేకే॥

వరుడు వధువుయొక్క దోసిటయందు ఉపస్తరణచేసి లాజలను రెండుమారులుంచి, అభిఘరించవలెను. పిదప వధువు ఎడమ ప్రక్కగా ఒక్కపర్యాయమే లాజలను అగ్నియందుంచవలయును. పంచార్షేయ ప్రవరగలిగినవారు మూడు పర్యాయములుంచవలెనని యందురు. వధువుయొక్క సోదరుడు లాజలనుంచవలెనని కొందరుచెప్పి చేయించుచున్నారు. ఇది ఆపస్తంబ సమ్మతముగాదని పెద్దలు చెప్పుచున్నారు. నాత్ర భ్రాతాలాజనావ పత్యత్రికే చిత్రాప్రహుస్తచ్ఛాఖాంతరాచారఏవః", అనియున్నది.

శ్లో॥ కర్తవ్యమాబ్రహ్మ విసర్జనాంతం
తిష్ఠేవధూర్దక్షిణతో వరస్య
అథోత్తరస్యాముపవేశ్య పత్నీం
యోక్త్రం విముంచేదథ నాత్రపయాణం॥

జయాదిబ్రహ్మ విసర్జనాంతమువరకూ దక్షిణవధువుగానేయుండి చేయవలెను. తదుపరి వధువు నుత్తరముగా కూర్చుండబెట్టుకొని యోక్త్రము విప్పవలెను. సేవకాదులచేత గృహ్యాగ్నితీసుకొని, పిదప వధూవరులు వాహనారూఢులై

వరగృహమునకు వెళ్లవలయును. అయితే ప్రస్తుతము కన్యా గృహమునందే వివాహప్రవేశ హోమములు జరిగించు చున్నారు. వివాహప్రవేశహోమమునందు దీక్షప్రారంభమ గును. కనుక వధూవరులు మౌనముగాయుండి అరుంధతీ దర్శన మయినపిదప మౌనము వర్జించవలెను. అరుంధతీ దర్శనమయిన పిదప ఆగ్నేయస్థాలీపాకము వధువువరునిచే చేయించవలెను

సూ॥ ఉదితేషునక్షత్రేషు ప్రాచీముదీచీంవాదిశముపనిష్క్రమ్య ఉత్తరాభ్యాం యాధాలింగంధ్రువ మరుంధతీంచ దర్శ యతి॥

ఈ విధముగా వివాహముగనుగూర్చి చెప్పబడినది. వేద ప్రతిపాదితమయిన పంచదశ సంస్కారములు స్థూలముగాఆచ రించు విధానము చెప్పబడినది.

మానవుడు ఋణత్రయములను తీర్చవలసినవాడై యుండెను. మహాతపస్సంపన్నులగు ఋషులు, తమతపఃశక్తిని లోకకళ్యాణముకొరకు వినియోగించు చుందురు. కనుక మానవులు, ఋషులకు ఋణపడియుందురు. "బ్రహ్మచర్య వ్రతానుష్ఠానద్వారా ఋషి, ఋణవిముక్తసిద్ధిరస్త్వితి" వేద ప్రతిపాదితమయిన ధర్మములాచరించుచు గురుకులమునందు బ్రహ్మచర్యదీక్షపాటించి వేదవేదాంగాది విద్యలనభ్యసించుట, నిత్యసంధ్యావందనము బ్రహ్మయజ్ఞము, దేవర్షితర్పణములు చేయుట, ద్వారాఋషి ఋణవిముక్తిచేయవలెనని చెప్పబడి నది. దేవతలు పంచభూతస్వరూపులై జీవులకవసరమగు జీవన పదార్థములను వృద్ధిపరచుచు జీవసంతతిని అవిచ్ఛిన్నముగా

వృద్ధిపొందించుచున్నారు. పంచభూతస్వరూపులయిన దేవతలకు జీవులు ఋణపడియున్నవి. "అగ్నిష్టోమాతిరాత్రిప్తోర్యామ వాజపేయపౌండరీ కాశ్వమేధాధి సర్వక్రత్వాచరణద్వారా దేవ ఋణవిముక్తసిద్ధిరస్త్వితి", అనుటవలనయఙ్ఞయాగాది క్రతువులు, బ్రహ్మయఙ్ఞాంగ, దేవర్షి పితృతర్పణములు, చేయుటద్వారా దేవతలయొక్క ఋణముతీర్చవలసియున్నది.

జీవునకుదేహమునొసగిపెంచి పెద్దచేసి విఙ్ఞానవంతునిగా దిద్దితీర్చిన, మాతాపితరులయొక్క ఋణముతీర్చవలసియున్నది "పుత్రిపౌత్రాద్యనవచ్ఛిన్న సత్సంతాన ప్రాప్తిద్వారా పితృ ఋణవిముక్తసిద్ధిరస్త్వితి'' అనుటవలన పుత్రులను పౌత్రులను వృద్ధిపరచుటద్వారా పితృఋణము తీర్చవలసియున్నది. (కాల పరివృత్తిద్వారా దేహమును కోలుపోయిన జీవునకుతిరిగి దేహము నొసగుట) ఈ ఋణత్రయమును విధిగాతీర్చుచు, పటిష్టము, పవిత్రము, క్రమానుసంధాన పూర్వకమయిన విఙ్ఞానానందదాయకములగు ఐహికసుఖములనుబొంది పరమందు మోక్షము నొందుటకు పంచదశ సంస్కారములు అతిముఖ్యమయినవి. "శరీరంఖలు ధర్మసాధనమ్", ధర్మమును సాధించుటకొరకు శరీరము ముఖ్యమని చెప్పుట సార్థకమగును. లేనిచో కర్మానుభవమునకే దేహధారణ ఉపయుక్తముగా గలదు.

వేదములే ప్రమాణముగాగలిగిన హిందూసమాజము పంచదశ సంస్కారములను ఈవిధముగా ఆచరించవలయునని. తద్వారా ఐహికాముష్మికములను సాధించుకొనవలెనని వేదములు శాసించుచున్నవి.

స్వస్తిసర్వేషామ్

BCÎ

AOUA1031340

BC

## రచయిత ఇతర గ్రంథములు :

| | |
|---|---|
| జాతక ప్రభాకరము (సంజ్ఞాప్రకరణము) వెల రు. | 1—50 |
| జాతక ప్రభాకరము (భావఫలాధ్యాయము) | 3—50 |
| ద్వాదశ లగ్న వివేచనము | 2—50 |
| ముహూర్త ప్రభాకరము | 1—00 |
| శ్రీ మార్కండేశ్వర శతకము | 0—50 |
| దేవాలయములు - విగ్రహారాధన | 1—50 |
| దైవస్తోత్ర కదంబము | 1-50 |

## త్వరలో ప్రచురింపబడు గ్రంథములు :

వేదములు – వేద ధర్మములు

జాతక ప్రభాకరము (దశాంతర్దశాధ్యాయము)

శివమహా పురాణము (వచనము)

రాజరాజేశ్వరీ శతకము

వివరములకు,

శివకోటి సత్యనారాయణమూర్తి,
మారుటేరు - 534122
తణుకు తాలూకా — ప॥ గో॥ జిల్లా.

యు. యస్. ప్రింటింగు వర్క్సు, మార్టేరు.

మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

| | |
|---|---|
| పుస్తకం సంఖ్య | AOUA103B140 |
| పుస్తకం పేరు | వేదములు - వేదవిహిత కర్మలు |
| తారీఖు | 31 December 2025 |
| ముందు అట్ట | no |
| వెనుక అట్ట | yes |
| మొత్తం పేజీలు | 112 |
| పెద్ద సైజు పేజీలు | no |
| ఖాళీ పేజీలు | P. Bci |
| లేని పేజీలు | no |
| తయారు చేసినది | Kethina |
| పేజీలు విడదీసినది | Kethina |
| స్కాన్ చేసినది | CL Nageswari |
| పరీక్ష చేసినది | SARANYA |
| పేజీలు పరిచూసినది | |
| బైండింగు చేసినది | |
| ప్యాకింగు చేసినది | |
| పరిస్థితి | good |